RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 22, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, ఆదివారం - 27 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## లక్షలాది మంది ప్రజల సమక్షంలో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు... హాజరైన ట్రంప్, మాక్రాన్



ఇటీవల పోప్ ఫ్రాన్సిస్ కన్నుమూత
వాటికన్ లో అంత్యక్రియలు
భారీగా తరలివచ్చిన ప్రపంచ ప్రముఖులు

న్యూఢిల్లీ : వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు అత్యంత భక్తిశ్రద్ధలతో, లక్షలాది మంది ప్రజల సమక్షంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఐక్యరాజ్యసమితి చీఫ్, యూరోపియన్ యూనియన్ నేతలు,

2లో

## ఎల్ఓసీ వద్ద ఉద్రిక్తత.. 'మోదీ బంకర్లు' సిద్ధం చేసుకుంటున్న సరిహద్దు గ్రామస్థులు




పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఎల్ఓసీ వద్ద పెరిగిన ఉద్రిక్తత
బంకర్లను సిద్ధం చేసుకుంటున్న పూంచ్ జిల్లా సలోత్రి గ్రామస్థులు
రెండు రోజులుగా కాల్పుల విరమణ ఉల్లంఘనలకు పాల్పడుతున్న పాక్ సైన్యం
దీటుగా బదులిస్తున్న భారత సైన్యం
ప్రధాని మోదీ అందించిన బంకర్లతో సురక్షితంగా ఉన్నామని గ్రామస్థుల భరోసా

న్యూఢిల్లీ : ఇటీవల పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలో సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) వెంబడి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ సైనిక పోస్టులకు అత్యంత సమీపంలో ఉన్న


2

### పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు..
## కేంద్రమంత్రి బండి సంజయ్

పహల్గామ్ ఘటన ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ఠ అన్న మంత్రి
ఈ ఘటనకు ప్రతీకారంగా పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలుంటాయని వ్యాఖ్య
ఈ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ తీసుకునే కఠిన నిర్ణయాలకు అంతా అండగా ఉండాలని పిలుపు

హైదరాబాద్ : పహల్గామ్ ఘటనకు ప్రతీకారంగా దాయాది పాకిస్థాన్ వెన్నులో వణుకు పుట్టేలా భారత్ చర్యలు

# ఆ విషయాల్లో మేం వారితో పోటీ పడలేకపోతున్నాం...
## తాము ఎక్కడ, ఎలా పని చేయాలనే అంశాలపై దృష్టి సారించాం

- : హైదరాబాద్‌లో రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు
- భారత్ సమ్మిట్‌లో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యలు
- ప్రతిపక్షాన్ని అణచివేసే దూకుడు రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపణ
- కొన్నేళ్ల క్రితం కాంగ్రెస్ పూర్తిగా ఒంటరిగా, చిక్కుకుపోయినట్లు భావించామని వెల్లడి
- భారత్ జోడో యాత్ర ద్వారా పాఠాలు నేర్చుకున్నానన్న రాహుల్ గాంధీ
- కోపం, భయం, ద్వేషంపై ప్రత్యర్థుల గుత్తాధిపత్యం ఉందని వ్యాఖ్య
- తమకు అందుబాటులో ఉన్న మార్గాలన్నీ మూసుకుపోయాయని, మీడియా సహా ఏదీ తమకు అనుకూలంగా లేదని అన్నారు.



హైదరాబాద్ : రాజకీయాల్లో తమ ప్రత్యర్థులు కోపం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారని, ఆ విషయాల్లో వారితో తమ పార్టీ పోటీ పడలేకపోతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తాను నిన్ననే రావాల్సి ఉన్నా, కశ్మీర్‌కు వెళ్లడం వల్ల రాలేకపోయానని, అందుకు క్షమించాలని కోరారు. దేశంలో ప్రస్తుతం ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా, అణచివేసే దూకుడు రాజకీయాలు కొనసాగుతున్నాయని లోక్‌సభ మిగతా.. 2లో

## హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న రాహుల్ గాంధీ... స్వాగతం పలికిన రేవంత్ రెడ్డి



- హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్
- విమానాశ్రయంలో రాహుల్ గాంధీకి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు
- అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ లక్ష్యమన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జరుగుతోన్న భారత్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయనకు రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో తెలంగాణ ముఖ్యమంత్రి మిగతా.. 2లో



## కేసీఆర్ సభపై ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకు ఇంట్రెస్ట్ పెరిగింది..

హైదరాబాద్ : వరంగల్ జిల్లా చేరుకున్న మాజీమంత్రి హరీష్ రావు కి బీఆర్ఎస్ నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభా ఏర్పాట్లను ఆయన దగ్గరుండి పరిశీలించారు. సభకు వచ్చే కార్యకర్తలకు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఇక, హరీష్ రావు మాట్లాడుతూ..



### తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానించాం..
## దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చాం..

- అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు..
- కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టుకున్నారు
- ఇక, రూ. 20 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం..

హైదరాబాద్ : హెచ్ఐసీసీలో భారత్ సమ్మిట్ ముగింపు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సమ్మిట్ లో మాట్లాడటం ఎంతో ఆనందంగా ఉంది.. తెలంగాణకు ఎంతో

### తెలంగాణ ప్రాజెక్టులకు
## కేంద్రం గ్రీన్ సిగ్నల్.. ఏడాదిన్నర కృషి ఫలించింది



హైదరాబాద్ : : తెలంగాణ రాష్ట్రానికి ఇరిగేషన్ రంగంలో భారీ ఊరట లభించింది. సీతారాం సాగర్ ప్రాజెక్టు , సీతమ్మ సాగర్ బ్యారేజీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మిగతా.. 2లో

## భారత్ నీళ్లు ఆపేస్తుందా?: సొంత ప్రభుత్వంపై పాకిస్థాన్ నెటిజన్ల వ్యంగ్యాస్త్రాలు




పహల్గామ్ దాడి తర్వాత భారత్ చర్యలపై పాక్ నేతల వ్యాఖ్యలు
ప్రభుత్వంపై సోషల్ మీడియాలో పాక్ నెటిజన్ల వ్యంగ్యాస్త్రాలు
నీళ్లు, గ్యాస్, ఆర్థిక దుస్థితిపై సెటైరికల్ మీమ్స్, జోకులు
తమ ప్రభుత్వాన్ని, దేశ పరిస్థితులను ఎత్తిచూపుతూ నెటిజన్ల పోస్టులు
పాక్ వైమానిక దళంపైనా ట్రోల్స్ వెల్లువ

న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం భారత్ తీసు కుంటున్న కఠిన చర్యలు, సింధూ జలాల ఒప్పందం అమలు నిలిపివేత వంటి నిర్ణయాల నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతుంటే,

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్: ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లు కాదు.. రూ.10 వేల కోట్లకు పైనే అన్న ఎమ్మెల్యే

అధికారిక సేల్ తగ్గించి అక్రమంగా అమ్మేసి వేల కోట్లు దోచేశారని ఆరోపణ

అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

అమరావతి : వైసీపీ పాలనలో ఇంటర్నేషనల్ స్థాయిలో లిక్కర్ స్కామ్ జరిగిందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అమరావతిలోని


వివరాలు 2లో..

### భారత ప్రజలు ఐక్యంగా నిలబడాల్సిన సమయం..
## ఆ దేశాలు మూల్యం చెల్లించక తప్పదు..!

అమరావతి : ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదు అని హెచ్చరించారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్.. విశాఖపట్నంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. పహల్గామ్ ఉగ్రదాడిపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేవారు.. పహల్గామ్‌లో జరిగిన దాడి దేశంలో మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్చగా పేర్కొన్నారు సత్యకుమార్.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఏ నిర్ణయం అయినా.. మా మద్దతు ఉంటుంది అని అగ్రదేశాలు ముందుకు రావడం శుభపరిణామం అన్నారు.. పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడంతో అక్కడ ప్రజల దృష్టి మరల్చడం కోసం ఈ దాడికి తెగబడ్డారని ఆరోపించారు.. ఆర్టికల్ 370 రద్దుతో కాశ్మీర్ లో ప్రశాంత పరిస్థితిని జీర్ణించుకోలేక దుష్ట శక్తులు దాడులుకు తెగబడుతున్నాయని ఫైర్ అయ్యారు..

### మత్స్యకారుల జీవితాల్లో
# వెలుగులు నింపుతాం

**దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఏపీ నుంచే ఉంటుందని సీఎం**

- మొత్తం రూ.259 కోట్లు మొత్తాన్ని లబ్దిదారుల ఖాతాల్లో జమ
- హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది.
- భృతి కింద ఒక్కో కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సాయం
- మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటా
- మత్స్యకారుల ఖాతాల్లో రూ.20 వేలు జమ, మరో పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకార
- “నేనూ బటన్ నొక్కవచ్చు. కానీ మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చాను.



మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపేందుకు ఎన్డీఏ ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మత్స్యకారుల సేవలో పేరుతో మత్స్యకార భరోసా పథకానికి శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరాట సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.10వేల నుంచి రూ.20వేల వరకు పెంచిన సంగతి తెలిసిందే. మొత్తం రూ.259 కోట్లు మొత్తాన్ని లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా ఎచ్చర్ల నియోకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో ఎక్కువ పని చేసిన వారు ఇక్కడి వారే. 26 జిల్లాలలో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే. ఈ జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలను చూశాను. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. ప్రజల ఆదాయం పెంచాలని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలి. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు.



అమరావతి : మత్స్యకారుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది ఏపీ ప్రభుత్వం. ఇవాళ శ్రీకాకుళం జిల్లా బుడగట్లపాలెంలో సీఎం చంద్రబాబు 'మత్స్యకార సేవలో' పథకానికి శ్రీకారం చుట్టారు. వేట విరామం సమయంలో మత్స్యకారులు అందించే ఆర్థిక సాయాన్ని సీఎం విడుదల చేశారు.

మత్స్యకారుల ఖాతాల్లో రూ.20 వేలు జమ, మరో పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం

దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29 శాతం ఏపీ నుంచే ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో మత్స్యకారుల సేవలో మిగతా.. 2లో

# అప్పటిలా కాదు...
## ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం: జగన్

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదు

- వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జగన్ వ్యాఖ్యలు
- గతంలో తనను 16 నెలుల జైల్లో ఉంచారని వెల్లడి
- ప్రజలే అండగా నిలిచారని స్పష్టీకరణ
- ఇప్పుడు కూడా ప్రజలే తీవ్రంగా స్పందిస్తారని ఆశాభావం



అమరావతి : తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు నమోదు చేసినా, ఇబ్బందులకు గురి చేసినా తాను కానీ, పార్టీ శ్రేణులు కానీ భయపడే ప్రసక్తి లేదని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మిగతా.. 2లో

## లక్షలాది మంది ప్రజల సమక్షంలో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలు... హాజరైన ట్రంప్, మాక్రాన్

మొదటి పేజి తరువాయి

బ్రిటన్ యువరాజు విలియం, స్పెయిన్ రాజకుటుంబ సభ్యులు సహా పలువురు ప్రపంచ నేతలు, ప్రముఖులు హాజరయ్యారు. దాదాపు 2 లక్షల మంది ప్రజలు తమ ప్రియతమ పోప్‌కు తుది వీడ్కోలు పలికేందుకు తరలివచ్చారు.పోప్ ఫ్రాన్సిస్‌ను 'ప్రజల పోప్' గా కార్డినల్ గియోవన్నీ బటిస్టా రే అభివర్ణించారు. సామాన్యులతో సైతం మమేకమయ్యే అద్భుతమైన శైలి ఆయన సొంతమని కొనియాడారు.తన 12 ఏళ్ల పదవీకాలంలో చర్చిలో సంస్కరణలకు, పేదల సేవకు పోప్ ఫ్రాన్సిస్ అధిక ప్రాధాన్యతనిచ్చారు. ఆయన కోరిక మేరకే అంత్యక్రియల కార్యక్రమాలను నిరాడంబరంగా నిర్వహించారు. వాటికన్ సంప్రదాయాలకు భిన్నంగా, రోమ్‌లోని సెయింట్ మేరీ మేజర్ బాసిలికాలో ఆయన భౌతికకాయాన్ని ఖననం చేయనున్నారు.భారత్ తరపున రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేతృత్వంలోని ప్రతినిధి బృందం పోప్ అంత్యక్రియలకు హాజరైంది. కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్ మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్ అన్ని మతాలు, జాతులను గౌరవించిన గొప్ప మానవతావాది అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోదీ కూడా పోప్ మృట్ల తి పసంతాపం తెలుపుతూ, సమాజానికి ఆయన చేసిన సేవలను ప్రపంచం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని ట్వీట్ చేశారు.గతంలో వలసలు, వాతావరణ మార్పులు వంటి అంశాలపై ట్రంప్ విధానాలతో పోప్ ఫ్రాన్సిస్ విభేదించినప్పటికీ, ఆయనపై గౌరవంతోనే అంత్యక్రియలకు హాజరైనట్లు ట్రంప్ విలేకరులకు తెలిపారు. కాగా, పోప్ అంత్యక్రియలకు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ రోమ్‌లో సమావేశమయ్యారు. ఇరువురు నేతలు కొద్దిసేపు ప్రైవేట్‌గా భేటీ అయ్యారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో జరిగిన సమావేశం తర్వాత వీరిద్దరూ ముఖాముఖిగా భేటీ కావడం ఇదే తొలిసారి.ద

## ఎల్ఓసీ వద్ద ఉద్రిక్తత.. 'మోదీ బంకర్లు' సిద్ధం చేసుకుంటున్న సరిహద్దు గ్రామస్థులు

మొదటి పేజి తరువాయి

సలోత్రి గ్రామంలో ప్రజలు అప్రమత్తమయ్యారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉందన్న ఆందోళనతో వారు తమ భూగర్భ బంకర్లను శుభ్రం చేసుకుని, నిల్వలు సిద్ధం చేసుకుంటున్నారు. రెండు రోజులుగా పాకిస్థాన్ బలగాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నాయి. చిన్న ఆయుధాలతో భారత స్థావరాలపై కాల్పులకు పాల్పడుతున్నాయని, దీనికి భారత సైన్యం దీటుగా బదులిస్తోందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. ఈ నేపథ్యంలో సలోత్రి గ్రామస్థులు తమ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం నిర్మించిన బంకర్లపై ఆధారపడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో నిర్మించిన ఈ బంకర్లు చాలా పటిష్టంగా ఉన్నాయని, తమకు రక్షణ కల్పిస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. "సుమారు 10 అడుగుల లోతులో, బుల్లెట్‌ప్రూఫ్‌గా నిర్మించిన ఈ బంకర్లలో మాకు ఎలాంటి ప్రమాదం లేదు. మా ఇళ్లలోనే ఉంటూ సురక్షితంగా ఉన్నామంటే అందుకు మోదీ ప్రభుత్వమే కారణం. వారికి మేం కృత జ్ఞులం" అని ఓ గ్రామస్థుడు పేర్కొన్నాడు. పహల్గామ్ లో ఉగ్రవాదులు అమాయకులను చంపడం పిరికి పంద చర్య అని, దీనికి ప్రతీకారం తీర్చుకోవాలని గ్రామస్థులు అంటున్నారు. ప్రతీకార చర్యలు మొదలైతే, తమ భద్రత తాము చూసుకోవాలని, అందుకే బంకర్లను సిద్ధం చేసుకుంటున్నామని వారు తెలిపారు. గతంలో కార్గిల్ యుద్ధ సమయంలో పొరుగున ఉన్న హుందర్‌మాన్ గ్రామస్థులు చిన్న బంకర్లలో తలదాచుకోగా, సలోత్రి వాసులకు ఆ సౌకర్యం లేక పూంఛ్ పట్టణానికి వలస వెళ్లాల్సి వచ్చేది. అయితే, ఇప్పుడు ప్రభుత్వ బంకర్ల వల్ల ఎంతటి ఘర్షణ వాతావరణంలోనైనా తమ గ్రామంలోనే సురక్షితంగా ఉండగలమన్న ధీమా వారిలో వ్యక్తమవుతోంది.

## హైదరాబాద్‌లో భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న రాహుల్ గాంధీ... స్వాగతం పలికిన రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గంలో రాహుల్ గాంధీ హెచ్ఐసీసీకి బయలుదేరారు.

అన్ని వర్గాల ఆకాంక్షలు నేరవేర్చడమే లక్ష్యం

సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్నో పథకాలను తీసుకువచ్చామని అన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ చేశామని తెలిపారు. ఇప్పటివరకు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసినట్లు చెప్పారు. రైతు భరోసా కింద రూ. 12 వేలు ఇస్తున్నామని, వరికి మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తున్నామని అన్నారు. నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చామని అన్నారు. ప్రజలకు ఏ సమయంలో ఏం కావాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బాగా తెలుసని అన్నారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్రం గ్రీన్ సిగ్నల్.. ఏడాదిన్నర కృషి ఫలించింది

మొదటి పేజి తరువాయి

ఏడాదిన్నర పాటు చేసిన కృషి ఫలించి, ఇప్పుడు గోదావరి జలాల వినియోగానికి భారీ స్థాయిలో అవకాశం లభించినట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులు గోదావరి నదీ జలాల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు సీతారాం సాగర్ ద్వారా 68 టీఎంసీల గోదావరి నీరు లభించనుంది. ఇది సుమారు 8 లక్షల ఎకరాల సాగు భూములకు ఉపయోగపడనుంది. ఈ అనుమతులు తెలంగాణ ఇరిగేషన్ చరిత్రలో మైలురాయిగా నిలుస్తాయని ఉత్తమ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మేడిగడ్డ కూలిపోయిన నేపథ్యంలో, సీతమ్మసాగర్ బ్యారేజి నమ్మకంగా నిలబడుతుందా అని కేంద్ర జలవనరుల శాఖ ప్రశ్నించింది. తగిన అన్ని సాంకేతిక వివరాలు పంపిన తర్వాతే అనుమతి ఇచ్చింది. అలాగే పోలవరం ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరగబోయే ముంపు నష్టాన్ని నివారించేందుకు ప్రొటెక్షన్ వాల్ కోసం కేంద్ర నిధులు కోరినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం దీనిపై సానుకూలంగా స్పందించిందని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల పంపకంలో తెలంగాణ రైతులకు అన్యాయం చేశారని, న్యాయం కోసం ట్రిబ్యునళ్ల వద్ద వాదిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ తెలిపారు. అంతరాష్ట్ర సమస్యలపై ప్రభుత్వం సీరియస్‌గా పని చేస్తోందని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో %దీ=ూ% ప్రభుత్వం చేసిన అవినీతిని, నాణ్యత లోపాలను ఎత్తిచూపుతూ.. వాళ్ళే కట్టారు.. వాళ్ళ హయాంలోనే కూలింది అంటూ విరుచుకుపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం లాంటి ప్రాంతాలు ప్రమాదంలో ఉన్నట్లు %చీణూూ% నివేదిక ద్వారా తేలిన విషయాలను ప్రజలు గుర్తించాలన్నారు. లక్ష కోట్ల రూపాయల దోపిడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో కూడా అన్యాయం జరిగిందని గుర్తు చేశారు. %చీణూూ% నివేదికలో వెల్లడైన అవినీతి ఆరోపణలు తెలంగాణ ప్రజలకు మేల్కొలుపు కావాలని పిలుపునిచ్చారు.

## భారత ప్రజలు ఐక్యంగా నిలబడాల్సిన సమయం.. ఆ దేశాలు మూల్యం చెల్లించక తప్పదు..!

మొదటి పేజి తరువాయి

ఇక, సోషల్ మీడియాలో మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టింగులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సత్యకుమార్ యాదవ్.. అంతేకాదు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తున్న దేశాలు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.. ఈ సమయంలో భారత్ ప్రజల ఐక్యతగా నిలబడాల్సిన సమయం ఇదే అంటూ పిలుపునిచ్చారు.. దేశ సమగ్రతకి కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు ఏపీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్..

## భారత్ నీళ్లు ఆపేస్తుందా?: సొంత ప్రభుత్వంపై పాకిస్థాన్ నెటిజన్ల వ్యంగ్యాస్త్రాలు

మొదటి పేజి తరువాయి




అక్కడి సామాన్య పౌరులు మాత్రం తమ ప్రభుత్వంపైనే సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. దేశంలోని ఆర్థిక దుస్థితి, కనీస వసతుల కొరతను ఎత్తిచూపుతూ తమ అసంతృప్తిని, నిరాశను హాస్యం, మీమ్స్ రూపంలో వెళ్లగక్కుతున్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. దీనికి ప్రతిగా భారత్ సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేస్తున్నట్లు సూచనప్రాయంగా తెలిపింది. దీనిపై పాక్ రక్షణ మంత్రితో పాటు పలువురు నేతలు తీవ్రంగా స్పందించారు. సింధూ నదిలో ప్రతీ నీటి చుక్కా తమదేనని, నీళ్లు ఆపితే నదుల్లో రక్తం పారుతుందని హెచ్చరించారు. అయితే, ఈ హెచ్చరికలపై పాక్ నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు. "భారత్ నీళ్లు ఆపేస్తుందా? అసలు మాకు నీటి సరఫరానే సరిగా లేదు", "మమ్మల్ని చంపేస్తారా? మా ప్రభుత్వం మమ్మల్ని రోజూ చంపుతూనే ఉందిగా!", "లాహోర్ తీసుకుంటారా? అరగంటలోనే అక్కడ ఏమీ లేదని మీరే తిరిగి ఇచ్చేస్తారు" అంటూ కొందరు తమ ఆవేదనను వ్యంగ్యంగా వెలిబుచ్చారు.మరో నెటిజన్, ఓ వ్యక్తి స్నానం చేస్తుండగా సబ్బు కళ్లల్లో పడి నీళ్లు ఆగిపోయిన ఫోటోను షేర్ చేస్తూ "భారత్ నీళ్లు వదులు" అని రాసుకొచ్చాడు. పెరుగుతున్న ధరలు, గ్యాస్ కోతలను ఉద్దేశిస్తూ, "యుద్ధం చేయాలనుకుంటే రాత్రి తొమ్మిది లోపే ముగించండి, ఆ తర్వాత గ్యాస్ సరఫరా ఉండదు" అని కొందరు, "మేం పేద దేశంతో పోరాడుతున్నామని వారికి తెలియాలి" అంటూ మరికొందరు వ్యాఖ్యానించారు. కాగితపు అట్టలతో ఫైటర్ జెట్‌లా తయారు చేసిన బైక్‌పై వెళ్తున్న వ్యక్తి ఫోటోను షేర్ చేస్తూ పాక్ వైమానిక దళాన్ని ట్రోల్ చేస్తున్నారు. ఈ మీమ్స్, జోకులు పాకిస్థాన్‌లో నెలకొన్న క్షేత్రస్థాయి పరిస్థితులకు, ప్రజల అసంతృప్తికి అద్దం పడుతున్నాయి.

# ఆ విషయాల్లో మేం వారితో పోటీ పడలేకపోతున్నాం...

మొదటి పేజి తరువాయి




ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. కొన్నేళ్ల క్రితం తమ పార్టీ పూర్తిగా ఒంటరిగా, రాజకీయంగా చిక్కుకుపోయినట్లు భావించామని ఆయన వెల్లడించారు. తమకు అందుబాటులో ఉన్న మా ర్గాలన్నీ మూసుకు పోయాయని, మీడియా సహా ఏదీ తమకు అనుకూలంగా లేదని అన్నారు.

ఈ ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలోనే తమ పార్టీ చరిత్రను గుర్తుచేసుకుని, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర (భారత్ జోడో యాత్ర) చేయాలని నిర్ణయించుకున్నట్లు రాహుల్ గాంధీ వివరించారు. తాను కశ్మీర్‌లో యాత్రను ముగించినట్లు గుర్తుచేశారు. ఈ పాదయాత్ర ద్వారా తాను ముఖ్యంగా రెండు విషయాలు నేర్చుకున్నానని ఆయన వెల్లడించారు. "ప్రపంచవ్యాప్తంగా మా ప్రత్యర్థులు కోపం, భయం, ద్వేషంపై గుత్తాధిపత్యం కలిగి ఉన్నారు. ఆ విషయంలో వారితో పోటీ పడటం మా వల్ల కాదు. కోపం, భయం, ద్వేషం విషయంలో వారు ప్రతిసారీ మమ్మల్ని అధిగమిస్తారు, ఓడిస్తారు" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో తాము ఎక్కడ, ఎలా పని చేయాలనే అంశాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. తమను తాము నిర్మించుకునే అవకాశం ఎక్కడ ఉందో ఆలోచించామని అన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం

మొదటి పేజి తరువాయి





పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మత్స్యకార కుటుంబాలతో సీఎం భేటీ అయ్యారు. సముద్రతీరంలో మత్స్యకార కుటుంబం అయిన మద్దు పోలేష్, రామలక్ష్మీతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

మత్స్యకారులతో చంద్రబాబు

మద్దు లక్ష్మమ్మ, కారి సీతమ్మ, వారధి పైడమ్మతో మాట్లాడి చేపలు ఎండబెట్టే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు సీఎం చంద్రబాబు. కమ్యూనిటీ హాల్‌కు చేరుకున్న సీఎం...చేపల బోట్లు మరమ్మతులు చేసే కార్మికులు మైలపల్లి పోతురాజు, కారి రాంబాబుతో కాసేపు సంభాషించారు. చేపలు నిల్వ చేసుకునే ఐస్ బాక్సులు, చేపలు పట్టే వలలను పరిశీలించారు.

రూ.20 వేల ఆర్థిక సాయం

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వం వెన్నంటేఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. మత్స్యకారుల సేవలో పేరుతో మత్స్యకార భరోసా పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏపీలో ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నారు. మొత్తం రూ.259 కోట్లు మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు.హైదరాబాద్, ఢిల్లీ ఎక్కడికి వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆర్మీలో ఎక్కువగా పనిచేసేవాళ్లు కూడా శ్రీకాకుళం వాసులే అన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే అన్నారు. ఇక్కడి వారికి తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానన్నారు.

బటన్ నొక్కవచ్చు

"నేనూ బటన్ నొక్కవచ్చు. కానీ మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చాను. ప్రజల ఆదాయం పెంచేందుకు, వారి ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరిచేందుకు వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. గత ప్రభుత్వంలో రూ.10 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ డబ్బులు ఏం చేశారో లెక్కలు లేవు. ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారు. ఎంపీ రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం విమానాశ్రయం పూర్తికాబోతుంది" – సీఎం చంద్రబాబు

స్థానిక ఉద్యోగాలు స్థానికులకే

మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మంది ఉపాధి పొందుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశామని, ఎచ్చర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. స్థానిక ఉద్యోగాలు ఇక్కడి వారికే వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు అన్నారు. "సమాజంలో వెనుకబడిపోయిన వర్గాల్లో మత్స్యకారులు కూడా ఉన్నారు. సముద్రాన్నే నమ్ముకుని బ్రతుకుతున్నారు. 61 రోజులు వేట విరామం సమయంలో మత్స్యకారులను ఆదుకోవాలని 2014-15లో మత్స్యకార భరోసాను ఇచ్చాం. 1,29,178 కుటుంబాలకు రూ.20 వేలు చొప్పున మత్స్యకార భరోసాను ఈ యేడాది ఇచ్చాం" -సీఎం చంద్రబాబు

## కేసీఆర్ సభపై ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకు ఇంట్రెస్ట్ పెరిగింది..

మొదటి పేజి తరువాయి

వరంగల్ జిల్లాలో అతి పెద్ద సభకు వేదిక నిలిచింది.. ఇప్పటికి సభ ఏర్పాట్లు పూర్తయ్యాయి.. ఇప్పటికే జనం సభకి తరలి వస్తున్నారు.. బీఆర్ఎస్ లేకపోతే తెలంగాణ లేదు.. తెలంగాణ లేకపోతే ఇంత అభివృద్ధి ఉండేది కాదు.. తెలంగాణ ప్రజల పక్షంలోనే బీఆర్ఎస్ ఉంటుంది అని హరీష్ రావు పేర్కొన్నారు. ఇక, మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ఒక్క పథకం ఇవ్వడం లేదని హరీష్ రావు ఆరోపించారు. వాళు ్ళ చెప్పిన పథకాలు ఇవ్వకపోయినా.. గతంలో ఉన్న పథకాలు అమలు చేయడం లేదన్నారు. శృతి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ఆదాయం తగ్గిపోయింది.. పాలన చేతకాక రేవంత్ మాట తప్పిండు.. రుణామాఫీ చేస్తానని మోసం చేసిండు.. అసెంబ్లీలో తప్పుడు ప్రకటన చేసి.. రైతులను మోసం చేశారు.. రైతుల కోసం పని చేసింది కేవలం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమే.. కాంగ్రెస్ మోసం చేసిన తీరుకు ఈ సభకు అన్ని వర్గాల వాళ్ళు వస్తున్నారు.. కాంగ్రెస్ కు పరిపాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది అని హరీష్ రావు మండిపడ్డారు. అయితే, నీళ్లు లేక కాదు పాలన చేతకాక పంటలను ఎండ బెట్టింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. నీళ్లు ఉన్న పంటలు ఎండిపోయాయంటే.. ఇది చేత కానీ ప్రభుత్వం.. దద్దమ్మ ప్రభుత్వం అంటూ తీవ్రంగా మండిపడ్డాడు. ఈ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మోటర్లు అన్ చేయకపోవడంతో రాష్ట్రంలో పంటలు ఎండిపోయాయి.. జనం స్వచ్ఛందంగా వచ్చే ప్రయత్నం చేస్తున్నారు.. ఇక, కేసీఆర్ సభ పైనా ప్రజల కంటే కాంగ్రెస్ నాయకులకే ఇంట్రెస్ట్ పెరిగింది అని సెటైర్ వేశారు. కేసీఆర్ ఏం మాట్లాడుతారు అని కాంగ్రెస్ నేతలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని హరీష్ రావు తెలిపారు.

## తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చాం..

మొదటి పేజి తరువాయి

ఘన చరిత్ర ఉందన్నారు.. అయితే, గత పదేళ్లలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు.. అందుకే కాంగ్రెస్ పాలన మీద ప్రజలు ఎక్కువ నమ్మకాన్ని పెట్టుకున్నారని తెలిపారు. ఇక, రూ. 20 వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేశాం.. దేశంలోనే ఇది పెద్ద నిర్ణయం.. రైతు భరోసా పేరుతో రూ. 12000 ఎకరాకు ఇస్తున్నాం.. ఉపాధి హామీ కార్డు దారులకు సాయం చేస్తున్నాం.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సమాజంలోని ప్రతి ఒక్కరి ఆకాంక్షలు నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. భారత దేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నాం.. రూ. 20,617 కోట్లతో రుణమాఫీ చేశాం.. 24/7 ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.. లక్షల మంది రైతులను రుణ విముక్తుల్ని చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అలాగే, రైతులు మద్దతు ధర కోసం గతంలో ఆందోళనలు చేసేవారు అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్దతు ధరతో పాటు ధాన్యానికి క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నాం.. ఇక, ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో విద్యార్థులది కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. కానీ, వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం.. 5 లక్షల యువతకు రాజీవ్ యువ వికాసం అమలు చేస్తున్నాం.. ప్రజల ఆకాంక్షలు అర్థం చేసుకుని దాని ప్రకారం ముందుకెళ్లడం కాంగ్రెస్ పార్టీ విధానం అని రేవంత్ రెడ్డి వెల్లడించారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులను ఆహ్వానించాం.. దావోస్ నుంచి లక్ష కోట్ల పెట్టుబడులు తెచ్చాం.. మహిళలను కోటీశ్వరులను చేయడమే మా అజెండాగా పెట్టుకున్నాం.. మహిళా పారిశ్రామిక వేత్తలను బడా పారిశ్రామిక వేత్తలుగా చేయాలని ఆలోచనతో ముందుకెళ్తున్నాం..ఆర్టీసీలో మహిళలు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నాం.. రాజీవ్ ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పరిధి పెంచాం.. ఏడాదిలో రూ. 1000 కోట్లు ఖర్చు చేశాం.. మూసి నదిని పునరుజ్జీవం చేసేందుకు కృషి చేస్తున్నాం.. మూసి పెద్ద ఎట్రాక్షన్ కాబోతుంది అని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.

## అప్పటిలా కాదు... ఇప్పుడు ప్రతి గ్రామంలో మనం ఉన్నాం: జగన్

మొదటి పేజి తరువాయి




గతంలో కాంగ్రెస్ హయా ంలో తనను అన్యాయంగా 16 నెలల పాటు జైలులో ఉంచారని, పార్టీని నడపలేని పరిస్థితులు కల్పించినా ప్రజలు తనను, పార్టీని ఆదరించారని ఆయన గుర్తు చేసు కున్నారు. పీఏసీ సమావేశంలో జగన్ మాట్లాడుతూ, "నాడు నన్ను 16 నెలలు జైలులో పెట్టారు. పార్టీని నడిపే పరిస్థితి లేకుండా చేశారు. అయినా ప్రజలు ఆశీర్వదించారు. ఇప్పుడు ప్రతి గ్రామంలో మన పార్టీ ఉంది. వాళ్లు ఎన్ని కేసులు పెడితే ప్రజలు అంత తీవ్రంగా స్పందిస్తారు. నన్ను మరోసారి జైలుకు పంపినంత మాత్రాన ప్రజా వ్యతిరేకతను అణచివేయలేరు" అని అన్నారు. గతంలో అక్రమాస్తుల కేసులో తనను అన్యాయంగా ఇరికించి జైలుకు పంపినా, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి అఖండ విజయాన్ని అందించారని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, ఇప్పుడు కూడా ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కేసులు బనాయించినా ప్రజల మద్దతు తమకే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి చర్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని జగన్ ఈ సమావేశం ద్వారా సంకేతాలు పంపారు. ప్రభుత్వ చర్యల వల్ల ప్రజల్లో వ్యతిరేకత పెరిగి, అది అంతిమంగా తమ పార్టీకే లాభిస్తుందని అభిప్రాయపడ్డారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ లోకల్ కాదు... ఇంటర్నేషనల్: ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

టీడీపీ కేంద్ర కార్యా లయంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. రూ.1.30 లక్షల కోట్ల విలువైన నగదు లావాదేవీలు జరగడం దేశంలో ఎక్కడైనా చూశామా అని ఆయన ప్రశ్నించారు. అక్రమంగా దోచేయడం కోసమే మద్యం వ్యాపారంలో డిజిటల్ పేమెంట్లను జగన్ సర్కార్ అనుమతించలేదని ఆరోపించారు.ఓ వైపు ప్రధానమంత్రి మోదీ డిజిటల్ ఇండియా అంటుంటే జగన్ రెడ్డి మాత్రం క్యాష్ ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని విమర్శించారు. ప్రస్తుతం ఈ కుంభకోణంపై విచారణ సాగిస్తున్న సిట్ మరింత లోతుగా వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ రూ. 3200 కోట్లకు పరిమితం కాలేదని, రూ.10 వేల కోట్లకు పైనే అని అన్నారు. వేల కోట్ల అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగితే ఈడీ, సీబీఐ ఎందుకు రంగంలో దిగడం లేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు. రూ.1.30 లక్షల కోట్ల క్యాష్ ట్రాన్సాక్షన్ జరుగుతుంటే గత ఐదేళ్లు ఈడీ, సీబీఐ ఈ కుంభకోణంపై ఎందుకు దృష్టి సారించలేదన్నారు. 1989లో రూ.60 కోట్ల విలువైన బోఫోర్స్ కుంభకోణం రాజీవ్ గాంధీ కొంపముంచిందని, 2014లో 2జీ స్కాం మన్మోహన్ సింగ్‌ను దెబ్బకొట్టిందని గుర్తు చేశారు. ఈ రెండు స్కాములు కాంగ్రెస్ పార్టీకి జాతీయ హోదా కోల్పోయే పరిస్థితి తెచ్చాయన్నారు. ఏపీలో జరిగిన లిక్కర్ స్కామ్ ఆషామాషీ కేసు కాదని తెలిపారు. కరోనా సమయంలో 2020 మార్చి 23న లాక్ డౌన్ విధించారు... మే 4న మద్యం దుకాణాలను రీ ఓపెనింగ్ చేశారు... ఆ 42 రోజులు మాత్రమే మద్యం విక్రయాలు ఆగాయని, కానీ లక్షల క్రేట్ల మద్యం విక్రయాలు తగ్గిపోయినట్లు లెక్క చూపించారని ఎమ్మెల్యే మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యవేక్షణలో నడిచిన కసిరెడ్డి అండ్ టీం ఎక్సైజ్ డిపార్టుమెంటులోని మద్యం డిపోలకు వెళ్లకుండా, స్కానింగ్ కాకుండా డిస్టిలరీల నుంచి నేరుగా దుకాణాలకు స్టాక్ తరలించి అక్రమంగా అమ్మేసుకున్నారని ఆరోపించారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి కుటుంబానికి చెందిన మెక్ డోవెల్ డిస్టిలరీ మూసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. అడిగినంత కమీషన్లు ఇవ్వలేదని నేషనల్, ఇంటర్నేషనల్ బ్రాండ్ల డిస్టిలరీలను అడ్డంగా మూసేశారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల నుంచి 3 బాటిల్స్ తీసుకునే వెసులుబాటును కూడా తొక్కేశారని, తామిచ్చిన మద్యమే తాగాలని నియంతలా వ్యవహరించారని... జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ కు డబ్బుపై ఉన్న వ్యామోహంతోనే ఇది జరిగిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. ఐఎస్ఐ గుర్తింపు పొందిన చెన్నైలోని ప్రముఖ ఎస్.జీ.ఎస్ లేబరేటరీ జగన్ ప్రభుత్వం విక్రయించిన సొంత మద్యం బ్రాండ్లపై సంచలన విషయాలను బయటపెట్టిందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. వైసీపీ ప్రత్యేకంగా ప్రోత్సహించిన ఆంధ్రా గోల్డ్, 9సీ హార్సెస్, సిల్వర్ స్ట్రైప్ విస్కీలలో ప్రమాదకరమైన పైరోగలాల్, ఐసోపులరిక్ యాసిడ్, డైఇథనాల్ టాలెట్ ఉన్నాయని తేల్చిందన్నారు. ఇవి తాగితే శరీరంలోని అవయవాలు దెబ్బతిని ప్రాణాలు కోల్పోతారని స్పష్టంగా నివేదికలు ఉన్నాయని తెలిపారు. ఏపీలో కల్తీ మద్యం తాగి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షల మంది మంచాన పడ్డారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో సీఎంగా ఎన్నికైన వ్యక్తి వారి జేబుల్లోని డబ్బును లాక్కోవడమే గాక వారి ప్రాణాలను తీసేయడం దుర్మార్గమన్నారు. కసిరెడ్డి అండ్ బ్యాచ్ మద్యం వ్యాపారాన్ని తమ చేతుల్లోకి తీసుకుందని, డిస్టలరీలను తమ గుప్పెట్లో పెట్టుకుని నాసిరకమైన మద్యం తయారు చేయించిందని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆరోపించారు. బ్రాండ్ ను బట్టి క్రేట్(48 బాటిల్స్) కు రూ.150 నుంచి రూ.600 చొప్పున కమీషన్ వసూలు చేశారని, అనఫిషియల్ సేల్ తో ఒక్కో క్రేట్ కు రూ.10 వేల వరకు ఆర్జించారని తెలిపారు. నడిబజారులో జరిగిన ఈ స్కామ్ ప్రత్యక్షంగా కనిపిస్తోంది.. కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈడీ, సీబీఐలను రంగంలోకి దించాలని ఆయన కోరారు. రూ.1000 లంచం తీసుకున్న ప్రభుత్వ ఉద్యోగిని ఏసీబీ అరెస్ట్ చేసి జైలుకు పంపుతుందని, వేల కోట్లు దోచేసి ప్రజల ప్రాణాలు తీసేసిన వారికి ఏ శిక్ష వేయాలని ప్రశ్నించారు. క్యాష్ ట్రాన్సాక్షన్ కరెక్ట్ అని, ఈ మందు తాగినందున ఎవరూ చనిపోలేదు అని వైసీపీలోని పెద్ద నాయకులు, జగన్ రెడ్డి రైట్లు, లెఫ్టులు ఎవరైనా చెప్పగలరా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి సవాల్ చేశారు. మధ్యలో లక్షల క్రేట్ల మద్యం సేల్ ఎందుకు తగ్గిపోయిందో సమాధానం చెబుతారా అని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం అమలు చేస్తానని చెప్పి కల్తీ మద్యం పోసి ప్రాణాలు తీయడం క్షమించరాని నేరం అన్నారు.

## జీవీఎంసీ డిప్యూటీ మేయర్‌పై నెగ్గిన అవిశ్వాసం

అమరావతి : విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ)లో రాజకీయ పరిణామాలు వేగంగా మారాయి. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌పై కూటమి (టీడీపీ-జనసేన-బీజేపీ) కార్పొరేటర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విజయవంతమైంది. ఈ పరిణామంతో కూటమి సభ్యులు సంబరాలు చేసుకున్నారు. డిప్యూటీ మేయర్ శ్రీధర్ అవినీతి, అరాచక పాలనకు చరమగీతం పాడామని వారు వ్యాఖ్యానించారు.దఅవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం కూటమి కార్పొరేటర్లు మీడియాతో మాట్లాడారు. గత నాలుగేళ్ల వైసీపీ పాలనలో విశాఖ నగరంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. కనీసం వీధి దీపాలు వెలిగించలేని, తాగునీటి సమస్యలు పరిష్కరించలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. తమ అవిశ్వాస తీర్మానానికి 74 మంది సభ్యులు మద్దతు తెలిపారని, ఇది విశాఖ ప్రజల విజయమని అన్నారు. కొందరు వైసీపీ కార్పొరేటర్లు కూడా తమకు న్యాయం జరగలేదనే భావనతో, అభివృద్ధి కాంక్షించి అవిశ్వాసానికి మద్దతు పలికారన్నారు. గత పాలనలో జరిగిన అవినీతికి, అభివృద్ధి రాహిత్యానికి ఈ అవిశ్వాస విజయంతో ముగింపు పలికామని కూటమి కార్పొరేటర్లు పేర్కొన్నారు. రాబోయే కొద్ది కాలంలోనే విశాఖ నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను కూటమి కైవసం చేసుకుంటుందని, ప్రజలకు మెరుగైన పాలన అందిస్తామని వారు తెలిపారు. ఈ విజయంతో విశాఖపట్నం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని మరోసారి నిరూపితమైందని పలువురు కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు.

## పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలు.. కేంద్రమంత్రి బండి సంజయ్

మొదటి పేజి తరువాయి

ఉంటాయని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఎంసీహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన పాల్గొన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వంద మందికి నియామక పత్రాలు అందజేశారు. ఆ తర్వాత మంత్రి మాట్లాడుతూ... పహల్గామ్ పాశవిక దాడి ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ఠ అని అన్నారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నట్లు పాక్ రక్షణమంత్రి అంగీకరించారని గుర్తుచేశారు. కానీ, తుపాకీ పట్టినోడు ఆ తుపాకీకే బలవుతాడని అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ తీసుకునే కఠిన నిర్ణయాలకు అందరూ అండగా నిలివాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

తెలంగాణ

ఆదివారం - 27 - ఏప్రిల్ - 2025

# 104 ద్వార ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగపరుచుకోవాలి

## -డాక్టర్ అయేషా(ప్రభుత్వ వైద్యురాలు వరికుంటపాడు)




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): 104 ద్వారా ప్రభుత్వం ఇంటి వద్దనే అందిస్తున్న వైద్య సౌకర్యాలను (ఫ్యామిలీ డాక్టర్) అవసరం ఉన్న రోగులు, మరియు ముందు జాగ్రత్తగా షుగర్, బిపి,రక్త పరీక్షలు చేయించుకోవాలి అనుకునేవారు సద్వినియోగపరుచుకోవాలని వరికుంటపాడు పీహెచ్సీ ప్రభుత్వ వైద్యురాలు అయోషా అన్నారు. శనివారం మండలంలోని వెంగమాంబ పురంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో ఆమె పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఔషధాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 52 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయేషా, యనమల శ్రీనివాసులు హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం సిహెచ్ కవిత, ఆశ పి తేజవతి, ఆర్ సుజాత, గ్రామస్తులు పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రి ఆనం కు ఆహ్వాన పత్రికను అందజేసిన వరికుంటపాడు టిడిపి నాయకులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు /ఉదయగిరి): రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామం లో ఈ నెల 30 నుంచి మే 4 వరకు జరుగు శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన వరికుంటపాడు మండల టిడిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి వెంకటనారాయణ, చంద్ర మధుసూదన్ రావు, అడుసు మల్లి రజి బాబు, ముజ్జే లక్ష్మీనారాయణ, నాదెండ్ల రాజా, ఆరికొండ వెంకటరత్నం మరియు పలువురు ఆలయ కమిటీ సభ్యులు

# ఉగ్రవాదుల కాల్పుల్లో మరణించిన భారతీయులకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నివాళులు




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యాల ఫలితమే తీవ్రవాదులు పెట్రేగి టూరిస్టులపై తీవ్ర వాదులు కాల్పులు జరిగాయని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ అన్నారు.గత మూడు సంవత్సరాలుగా ఆర్మీ రిక్రూమెంట్ లేని కారణంగా తీవ్రవాదులు దేశంలోకి ప్రవేశిస్తున్నారని అన్నారు. నిఘా సంస్థలు తీవ్రవాదుల ముప్పుపై హెచ్చరించిన ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంలో లోపం జరిగిందని దీనికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని 350 ఆర్టికల్ రద్దు పెద్ద నోట్లు రద్దు వల్ల దేశ లో తీవ్రవాదం నశిస్తుందని చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి, హోం శాఖ మంత్రి చెప్పిన కూడా ఆచరణలో జరగలేదని అన్నారు.తీవ్రవాద చర్యలకు పాల్పడ్డ వారిని కఠినంగా చర్యలు తీసుకొని తీవ్రవాదాన్ని అంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర భాష అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొమ్మాలపాటి మాల్యాద్రి, సిహెచ్ వెంకటేశ్వర్లు శ్రీ కళాపక్ష వై వి నారాయణ రబ్బాని షేక్ ఖాదర్ నిషా షేక్ మదారమ్మ రామయ్య షేక్ మహాపీర నాయభా తదితరులు పాల్గొన్నారు

# శ్రీనివాసుడికి ప్రత్యేక అలంకరణ



దమ్మపేట ప్రతి నిది దొడ్డా వినోద్ (నేటి శుభోదయ): దమ్మపేట మండల కేంద్రంలో మందలపల్లి దమ్మపేట మధ్యలో గల శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో వెంచ్చేసి యున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో శనివారం సందర్భంగా శ్రీనివాసుడికి చందనాపూజ అభిషేకలు అనంతరం ప్రత్యకంగా అలంకరించారు అర్చకులు అవినాష్ ఆలయ చైర్మన్ పసుమర్తి రాంభద్రం పాల్గొన్నారు

# సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కి ఆహ్వాన పత్రికను అందజేసిన వరికుంటపాడు టిడిపి నాయకులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు /ఉదయగిరి): రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామం లో ఈ నెల 30 నుంచి మే 4 వరకు జరుగు శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి రావాలని ఆహ్వాన పత్రికను అందజేసిన వరికుంటపాడు మండల టిడిపి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి వెంకటనారాయణ, చంద్ర మధుసూదన్ రావు, అడుసు మల్లి రజి బాబు, ముజ్జే లక్ష్మీనారాయణ, నాదెండ్ల రాజా, ఆరికొండ వెంకటరత్నం మరియు పలువురు ఆలయ కమిటీ సభ్యులు

# జీవ వైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశు వైద్యుల సేవలు చాలా గొప్పవి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### మూగ జీవాలతో పాటు ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటంలో పశువైద్యుల పాత్ర కీలకం

### ప్రపంచ పశువైద్య దినోత్సవంలో పాల్గొని, రక్త దానం చేసిన జిల్లా కలెక్టర్




ఖమ్మం,(నేటి శుభోదయ): పశు పాలకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణ దాతలుగా, జీవవైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశువైద్యుల సేవ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే నని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక డిపిఆర్సీ



భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పశువైద్య దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, అక్కడ ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో కలెక్టర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవాళికి ప్రత్యక్షంగా ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశు



వైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళ సేవలను మననం చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. మన దేశంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయమని, దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనదని అన్నారు. వ్యవసాయంతో పాటు, వ్యవసాయ ఆధారిత పనులు చేసే సాంప్రదాయం మన దేశంలో ఉండేదని, వ్యవసాయంలో వాతావరణం, ఇతర ప్రతికూల పరిస్థితుల్లో నష్టం వస్తే రైతులు, పశు పోషణ, అనుబంధ రంగాలతో నిలద్రొక్కుకునే వారని తెలిపారు. బ్రిటిష్ వారు వచ్చాక, వాణిజ్య వ్యవసాయం వైపు మొగ్గుజూపి, స్థానిక వ్యవసాయాన్ని నాశనం చేసి, సాంప్రదాయం మెల్ల మెల్లగా తగ్గుతూ వచ్చిందని అన్నారు. ఆహార భద్రతను నిర్ధారించడం, జూనోటిక్



వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడం, జంతువుల ఆరోగ్యం, శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో పశు వైద్య నిపుణుల గొప్ప బాధ్యతను గుర్తించడం కోసం ఈ రోజు వేదికగా ఉంటుందన్నారు. పశువైద్యులు చేసే పని ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమాజాన్ని పశుసంవర్ధక శాఖ కాపాడుతుందని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్న మూగజీవాలపై పశు వైద్యులు చూపే దయ, కరుణ, మిగతా వారిలో ఉంటే, గొడవలు, కోపాలు సమాజంలో వుండేవి కావన్నారు. వ్యవసాయం, సమాజాన్ని ఆదుకునే శాఖకు రైతుల తరఫున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. పశుసంవర్ధక శాఖను ఆదుకునే బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని, గ్రామీణ పశుకేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, కావాల్సిన పరికరాలను అందజేస్తామని కలెక్టర్ అన్నారు. సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో వ్యవసాయం సబ్సిడీలపై ఆధారపడివున్నదని, వ్యవసాయ అనుబంధ రంగాలకు మన దేశంలో ఊతం ఇచ్చి, అభివృద్ధి పరిస్తే, ప్రపంచంలో వ్యవసాయంతో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక



అధికారి డా. కె. వెంకట నారాయణ, జిల్లాలో పశుసంవర్ధక శాఖ పరిస్థితి, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రపంచ పశు వైద్య దినోత్సవం పురస్కరించుకుని పశువైద్యులు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి కి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన రక్తదాన శిబిరంలో పశువైద్యులతో పాటు, జిల్లా కలెక్టర్ కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డాక్టర్ పురంధర్, పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీరమణి, రాష్ట్ర పశువైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు, పశువైద్య అధికారుల సంఘం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస శెట్టి, ఏడి లు డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ రాజా, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ సైదా... ఏపీసిసి చీఫ్ షర్మిల రెడ్డి ప్రశంస

## పార్టీ కార్యక్రమాల నిర్వహణలో రాష్ట్రంలోనే!ద్వితీయ ర్యాంకు సాధించిన షేక్ సైదా



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( ఒంగోలు): విజయవాడ ఏ వన్ కన్వెన్షన్ హాల్ జరిగిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో రాష్ట్రంలోని 26 జిల్లాల పార్టీ అధ్యక్షుల పనితీరుపై సమీక్ష నిర్వహించిన ఏపీసీసీ చీఫ్ వైయస్ షర్మిలారెడ్డి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్నికై గత ఆరు నెలలుగా జిల్లాలో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడంతో పాటు పార్టీలో నీ నాయకులందరినీ సమన్వయ పరుచుకుంటూ పార్టీ పురోగతికి తోడ్పడడంతో పాటు ప్రతినిత్యం టివి డిబేట్స్ లో పాల్గొంటూ పార్టీ వాణి ని బలంగా వినిపిస్తున్నటువంటి షేక్ సైదా కు పదికి 9 మార్కులు ఇచ్చి పార్టీ నాయకు ల కరతాల ధ్వనుల మధ్య అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ పురోగతికి, పూర్వము వైభవానికి అందరూ సమిష్టిగా పని చేయాలి లని వైఎస్ షర్మిల రెడ్డి కోరారు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ సభ్యులు ఏపీ ఇన్చార్జ్ మాణిక్యం ఠాగూర్, సి డబ్ల్యూ సి సభ్యులు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, సిడబ్ల్యుసి సభ్యులు పూర్వ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, తులసి రెడ్డి, జెడి శీలం, మస్తాన్వలి, ఏఐసీసీ కార్యదర్శిలు పాలక్ వర్మ, గణేష్ యాదవ్ వివిధ జిల్లాల అధ్యక్షులు నగర అధ్యక్షులు,పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ సైదా కు అభినందనలు తెలిపారు.

# వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో కోర్ట్ కి బీరువా వితరణ



దమ్మపేట ప్రతి నిది(నేటి శుభోదయ): దమ్మపేట మండల కేంద్రం లో గల జ్యూడిషల్ కోర్ట్ నందు వాసవి క్లబ్ గ్రేటర్ దమ్మపేట ఆధ్వర్యంలో దారా రామ చంద్రయ పద్మావతి ల జ్ఞాపకర్థం వారి కుమారుడు దారా మల్లికార్జున రావు భానుమతి లు దమ్మపేట కోర్ట్ కి బీరువా అందచేశారు ఈ సందర్భంగా కోర్ట్ జడ్జి భవాని మాట్లాడుతూ వాసవి క్లబ్ సేవలు ఎనలేనివి అని రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో చోట్ల వాసవి క్లబ్ సేవలు నిర్వహిస్తుంటారు అని కొనియాడారు ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ దారా మల్లికార్జున రావు, క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, సెక్రటరీ ప్రదీప్,అత్తులూరి పురుషోత్తం, దారా యుగంధర్ జగదీష్ మరియు కోర్ట్ సిబ్బంది లాయర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు గుత్తా చంటి టాంకర్ ని ఇవ్వడం అభినందనీయం




గుడివాడ ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచినీటి టాంకర్ ను అందించడం అభినందనీయమని శాసన సభ్యుడు వెనిగండ్ల రాము అన్నారు.శనివారం మంచినీటి ట్యాంకర్ ను ఎమ్మెల్యే రాము చేతుల మీదగా ప్రారంభించారు. గుత్తా చంటిగారి వాటర్ ట్యాంక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ప్రజలు ట్యాంకర్ మీ వార్డులోకి, గ్రామాల్లోకి వచ్చినప్పుడు నీటిని వృధాచేయకుండా పట్టుకోవాలని కోరారు.గుత్తా చంటి మాట్లాడుతూ ప్రజలకోసం పనిచేసే వ్యక్తి ఎమ్మెల్యే రాము అని అటువంటి వ్యక్తికి తన వంతు సహకారంగా ప్రజలకు తాగునీటిని అందించే విధంగా ఉండే ట్యాంకర్ ను అందించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి జగన్, సమ్మెట బ్రహ్మాజీ, యార్లగడ్డ రవి, గద్దంప్రకాష్ దాస్, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇస్తాను ఉగ్ర మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

## సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి డిమాండ్.



శంషాబాద్ ప్రతినిధి.ఆఫ్రిల్26(నేటి శుభోదయ): భారత్ జవాన్లపై దాడి చేసి మట్టుపెట్టిన పాకిస్తాన్ టెర్రరిస్టులకు ప్రతీకార చర్యగా కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తగిన గుణపాఠం చెప్పాలని ప్రతి కార్య చర్య కింద పాకిస్తాన్ టెర్రరిస్టులను మట్టి పెట్టాలని డిమాండ్ చేస్తూ శంషాబాద్ మండల సిపిఐ కార్యదర్శి నర్రగిరి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ.... పాకిస్తాన్ జమ్మూ కాశ్మీర్ ను టార్గెట్ చేసుకొని ఎన్నోసార్లు ప్రతీకార దాడులకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం మాత్రం శాంతి శాంతి అంటూ కాలయాపన గడుపుతున్నారు. తప్ప టెర్రరిస్టులను అంతమొందించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన మండిపడ్డారు. జమ్మూ కాశ్మీర్ పహాలం ఘటనలో పాకిస్తాన్ టెర్రరిస్టులు దాడులు చేసి పుట్టని పెట్టుకున్న భారత జవాన్ల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని ఆయన హితు పలికారు. ఈ దారుణానికి ఒడిగట్టిన పాకిస్తాన్ టెర్రరిస్టులను ఎక్కడ దాగి ఉన్న బయటకు లాగి ప్రభుత్వం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అహల్గం ఘటనలో అమాయకమైన భారత జవాన్లు నేలకొరిగారని వారి ఆత్మకు శాంతి జరగాలని తాను కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. అవసరమైతే దేశవ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీలు శాంతి ర్యాలీలు నిర్వహించాలని ఆయన పార్టీలకతీతంగా పిలుపునిచ్చారు. చెందిన జవాన్ల కుటుంబాలకు నష్టపరిహారంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఆర్థికంగా ఆ కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. వృక్షం దిన భారత జవాన్లకు నివాళులు అర్పించేందుకు ప్రజలంతా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎంతో మందిని డాక్టర్లను చేయడం గర్వకారణంగా ఉంది

## - మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం, (నేటి శుభోదయ): మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే శనివారం మమత క్యాంపస్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, కాళోజి నారాయణరావు వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ పీవీ నందకుమార్ రెడ్డి, పువ్వాడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మమత వైద్య



సంస్థలు స్థాపించి ఎంతో మందిని డాక్టర్లను చేయడం గర్వకారణంగా ఉందని అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సులర్ పీవీ నంద కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంలో మమత సంస్థలు నెలకొల్పి ఎంతో మంది వైద్య విద్యార్థులను అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పువ్వాడ ఉదయ్ కుమార్,జయశ్రీ దంపతుల



కుమారుడు నరేన్ రాజ్ ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే లో 360 మంది వైద్య విద్యార్థులు, 190 మంది దంత విద్యార్థులు, 100 మంది నర్సింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్లు పువ్వాడ నయన్ రాజ్,నరేన్ రాజ్, ప్రిన్సిపాల్స్ అనురాధ, వెంకటేశ్వర రావు,కృష్ణ వైష్ణవి పాల్గొన్నారు.



## గుడివాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సస్పెన్షన్

### విధులకు రాకుండా హాజరైనట్టు సంతకాలు చేసినందుకే



గుడివాడ ఏప్రిల్ 26 (అజయ్ నారగాని నేటి శుభోదయ): గుడివాడ ఏరియా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవిని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సస్పెండ్ చేశారు. విధులకు హాజరు కాకుండానే హాజరైనట్టుగా. రిజిస్టర్లో సంతకాలు చేసినట్టు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ప్రాథమిక విచారణలో తేలడంతో ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. ఇందిరాదేవి విదులకు హాజరుకాకుండానే రిజిస్టర్లో సంతకం చేస్తున్నారని ఓ వ్యక్తి ఇచ్చిన పిర్యాదు ఆధారంగా డీఎస్ఏచ్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. గత ఏడాది జనవరి, మార్చిలో పలు విడతల్లో 22 రోజుల పాటు ఆమె విధులకు హాజరు కాలేదని తేలింది. ఆయా రోజుల్లో ఇందిరాదేవి సంతకాలతో పాటు ముఖ ఆధారిత విధానం (ఎస్ఆర్ఎస్) ద్వారా కూడా హాజరు నమోదు చేసినట్లు గుర్తించారు. ఎస్ఆర్ఎస్ ద్వారా ఆయా రోజుల్లో సూపరింటెండెంట్ మచిలీపట్నంలో ఒకరోజు, %శ్రీ%విశాఖపట్నంలో 10 రోజులున్నట్లు నిర్ధారణ అయ్యింది. దీనిపై ఇందిరాదేవి రాష్ట్ర వైద్యశాఖ అధికారులకు ఇచ్చిన రాతపూర్వక వివరణ సమంజసంగా లేకపోవడంతో ఆమెను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ఆదేశాలిచ్చారు. హాజరు పర్యవేక్షణలో అలసత్వం వహించిన అప్పటి డీసీహెచ్ఎస్, నామమాత్రంగా విచారణ చేపట్టిన అప్పటి జిల్లా డీఎం అండ్ హెచ్ వోపై కూడా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు..

## భారతీయ రాష్ట్ర సమితి పూర్వ వైభవం రానుంది

## మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏఫ్రిల్26(నేటి శుభోదయ): భారతీయ రాష్ట్ర సమితికి పూర్వ వైభవం రావడం తథ్యమని మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ ఓల్డ్ కర్నూల్ రోడ్ శ్రీ రామ్ నగర్ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకుడు కొంపల్లి జగదీష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ పార్టీ జెండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకం. మైలర్ దేవ్ పల్లి డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న బలాన్ని మరింత పెంచే విధంగా పనిచేస్తాం. ప్రజల అభివృద్ధే మా లక్ష్యం అని తెలిపారు. అలాగే, పార్టీ కార్యకర్తల ఐక్యత, నిబద్ధతపై ప్రశంసలు కురిపించారు. ఇటీవల రేపు రజతోత్సవ సభను జయప్రదం చేయాలనే లక్ష్యంతో,



నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎస్. వెంకటేష్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యకర్తల్లో జోష్ మరియు ఉత్సాహం కనిపించింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రమేష్ ముదిరాజ్ , సోమ శ్రీనివాస్ గుప్తా , రఘు యాదవ్, సూర్యం, రాజు, అనిల్, అరుణ, భూదేవి, దుర్గేష్, భాస్కర్, సలీం, వెంకట్ రామ్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన కోటపాటి జనార్దన్ రావు, యారవ



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): మే 10 వ తేదీ విజయవాడలో జరగనున్న తన కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి అందజేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, గల్లా చెన్నయ్య, కోటపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా న్యాయమూర్తి శాంతిలత కు వీడ్కోలు



ఖమ్మం లీగల్,**(నేటి శుభోదయ):** ఖమ్మం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బార్ అసోసియేషన్ హల్ లో సన్మానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ పాల్గొని, ప్రసంగించారు. గవర్మెంట్ ఉద్యోగికి బదిలీ సహజం





అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ న్యాయమూర్తి సేవలను కొనియాడారు. అనంతరం న్యాయమూర్తి కి బార్ సభ్యులు ఘనంగా ఆమేను సన్మానించారు. కొత్తగా రెండవ అధనపు సీనియర్ సివిల్ జడ్జి మురళి మోహన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో న్యాయాధికారులు కె. ఉమాదేవి, శీనయ్య, అపర్ణ, ఎం.కల్పన, కాసరగడ్డ దీప, బిందు ప్రియా బి. రజని, నాగలక్ష్మి, బార్ అసోసియేషన్ కార్యదర్శి గద్దల దిలిప్ కుమార్, వివిద న్యాయవాద సంఘాలు ఐలు, ఐఏఎల్ , టిడిపి, బిఆర్ఎస్, కాంగ్రెస్, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత మజ్జిగ పంపిణి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం





గుడివాడ ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): వేసవిలో పాదచారుల దాహర్తిని తీర్చేందుకు ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమం చేపట్టడం అభినంద నీయమని గుడివాడ అంబేద్కర్ భవనం అధ్యక్షులు పోగులేటి జయరాజ్ అన్నారు. శనివారం ఏలూరు రోడ్డులోని బరోడా బ్యాంక్ పక్కన ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఉచిత మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని సుబ్రహ్మణ్యం చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు. వేసవిలో దాతలు ముందుకు వచ్చి మంచినీటి, మజ్జిగ ఉచిత పంపిణి కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

# మే 20న దేశవ్యాప్త సమ్మె జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్ల పిలుపుమేరకు సదస్సు

రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏఫ్రిల్26 (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా సదస్సు రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతం స్వప్న థియేటర్ చౌరస్తా కేంద్రంలో సిఐటియు రంగారెడ్డి జిల్లాలి లిఉపాధ్యక్షుడు జాజాల రుద్రకుమార్,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు,రామస్వామి ఇరువురి,అధ్యక్షతన. ఏఐటియుసి సిఐటియు . బి ఆర్ టి యు.. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సాఐటియూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి, జయలక్ష్మి హాజరై ఆమె సభను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద



చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నది కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చింది వీటికి వ్యతిరేకంగా ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని జాతీయ కార్మిక సంఘాలు కలిసి పెద్ద ఎత్తున మే 20





నా సమ్మె చ విజయవంతం చెయ్యాలి అన్నారు. అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి అని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం మిమ్మకు నీరు ఎత్తినట్టుగా వివరిస్తూ కార్మికులకు కేవలం 1 78 రూపాయలు రోజువారి వేతనం ఉంటే సరిపోతుందని బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా చెప్పడం దారుణం పెరిగిన ధరల కనుగుణంగా కార్మిక చట్టాలను మార్చి కార్మికులకు ఉపయోగపడే విధంగా పాత చట్టాలను అమలు చేయాలని అన్నారు . ఐదు శాతం గా ఉన్న పెట్టుబడిదారుల వద్ద 70% ఆదాయం పోగు చేసుకున్నారు 50% ప్రజల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే ఉంది ఆదాయం ఇలా కార్మికుల శ్రమను దోచుకొని కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్న పెట్టుబడి ధరలకు వత్తాసు పలుకుతున్న బిజెపి ప్రభుత్వం తమ విధానాన్ని మార్చుకోవాలి. కాబట్టి పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప ఉన్నట్టుగా ఈ దేశవ్యాప్త సారథిక సమ్మెను అన్ని రంగాల్లో అన్ని కార్మిక సంఘాలు ఏకమై కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చే విధంగా ఈ సమ్మెను విజయవంతం చేయాలి అని ఆమె డిమాండ్ చేశారు ఈ సమ్మె కు ఈ దేశవ్యాప్త సారథిక సమ్మె లో జాతీయ కార్మిక సంఘాల ఏ ఐటి యు సి ఎచ్ ఎం ఎస్,సిఐటి యు, టిఏన్టి యూ సి,ఐ ఎఫ్ టి యూ,బిఆర్ టి యూ, ఏ ఐ యూ టి యూ సి జిల్లా నాయకత్వంతో పాటు అన్ని రంగాల కార్మిక నాయకులు పాల్గొంటారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు. పి ఐ శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి నర్ర గిరి, ఏఐటియుసి జిల్లా నాయకులు జైపాల్ రెడ్డి. చందు యాదవ్. టీ లి ఆనంద్.సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం, చంద్రమోహన్. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి, జగదీష్. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి. రామ్మోహన్ . అల్లి జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ జి కవిత. బి ఆర్ టి యు జిల్లా నాయకులు చెన్నయ్య.సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ . పెంటయ్య .చందు నాయక్. ప్రవీణ్ కుమార్. ఎల్లయ్య. ఎల్లేష్..సిఐటియు రాజేంద్రనగర్ మండల నాయకుడు జె సామిల్ . పిసికే భాస్కర్ .బచ్చలకూర స్వామి. ఎస్ మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసీపీ గ్రీవెన్స్ సెల్ సెక్రెటరీ గా గట్లా నియామకం







నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): పామూరు మండల వైసిపి సీనియర్ నాయకులు గట్లా విజయభాస్కర్ రెడ్డిని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రెటరీ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు గట్లా ను అభినందించారు. ఈ సందర్భంగా గట్లా మాట్లాడుతూ భవిష్యత్ మొత్తం వైసిపి దే అని ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. సంక్షేమం అభివృద్ధి సమపాళ్లలో అందించగలిగిన శక్తి ఒక్క జగన్మోహన్ రెడ్డికే ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడుస్తున్నా ఒక్క సంక్షేమ పథకం కూడా అమలు చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తామని అన్నారు

## వెంకటేశ్వరుడిని సన్నిధిలో స్వామివారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏఫ్రిల్26(నేటి శుభోదయ): కలియుగ దైవమైన తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. విఐపి దర్శనంలో స్వామివారిని దర్శకుడు దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్వామి వారు చల్లని దీవెనలు ప్రజలందరిపై రెండు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని కోరుకున్నట్లు ఆయన వెల్లడించారు. దర్శన అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే కి వేద ఆశీర్వచనాలు ఇచ్చారు.

## ప్రజల సమస్యలు పరిష్కటించడమే తన ధ్యేయం

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### కాలినడకన వార్డులో పర్యటిస్తూ. ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాము



గుడివాడ ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) : మీలో ఒకడిగా...సామాన్యుడిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణంలోని 28వ వార్డులో శనివారం ఎమ్మెల్యే రాము మీకోసం మీ వెనిగండ్ల ఉదయపు పర్యటన నిర్వహించారు. ద్విచక్ర వాహనంపై వార్డుకు చేరుకున్న ఎమ్మెల్యే రాము మునిసిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, మున్సిపల్ అధికారులు, స్థానిక కూటమినేతలతో కలిసి కాలినడకన వార్డులోని ఇందిరా నగర్ కాలనీ ,న్యూ ఇందిరా నగర్ కాలనీ, వాంబే కాలనీ, విజయవాడ రోడ్డు ప్రాంతాల్లో తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను స్థానిక ప్రజలు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. 28వ వార్డులో రోడ్ల నిర్మాణానికి అనుమతులు వచ్చాయని అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ప్రజలకు ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రజలు తెలిపిన సమస్యలను



క్షేత్రస్థాయిలో పరిశీలించి త్రాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము విలేకరులతో మాట్లాడుతూ గుడివాడలో సమస్యల పరిష్కారానికి నాంది పలికామన్నారు. ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టే దిశగా కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో రోడ్ల సమస్యను పరిష్కరించామని, రానున్న రోజుల్లో మరిన్ని చోట్ల రోడ్ల పనులు ప్రారంభమవు రు.తాయన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ, సామాన్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానన్నారు.ప్రజా సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పునరుద్ఘాటించారు. ఎమ్మెల్యే పర్యటనలో మున్సిపల్ ఏఈ షేక్ రఫీ, 28వ వార్డు టిడిపి నాయకులు పులవర్తి దేవిడ్, రెడ్డి అప్పారావు,కొడాలి రాజా, లంకపల్లి ప్రియ నాధుడు రంగారావు, రఫీ , మున్సిపల్ మరియు సచివాలయ ఉద్యోగులు, స్థానిక యువత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## తహశిల్దార్ ను కలిసిన యాదవ సంఘం నాయకులు



మంథని, ఏప్రిల్ -26 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని మండలానికి తహసీల్దార్ గా ఇటీవల బదిలి పై విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన గిరివేన కుమారస్వామిని శనివారం యాదవ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం తహసీల్దార్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో యాదవ సంఘం నాయకులు పెరవేన లింగయ్య యాదవ్, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, బోగొండ రవి యాదవ్,కనవేన రమేష్ యాదవ్, అప్పల కుమార్ యాదవ్, కనవేన ఓదెలు యాదవ్,మొగిలి శ్రీనివాస్ యాదవ్ తో పాటు మంథని శ్రీనివాస్, కన్నూరి బాపు లు పాల్గొన్నారు.

## అంకాలమ్మ తల్లీ విగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి కాకర్ల ను ఆహ్వానించిన టిడిపి నాయకులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి): ఈనెల 30వ తేదీ నుంచి మే 4 వరకు జరుగు వరికుంటపాడు మండలం పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ అంకాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ కు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించిన వరికుంటపాడు మండల టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో అడుసుమల్లి వెంకటనారాయణ,చంద్ర మధుసూదన్ రావు,అడుసు మల్లి రజీ బాబు, ముజ్జే లక్ష్మీనారాయణ, ఆరికొండ వెంకటరత్నం, నాదెండ్ల రాజా, తదితరులు పాల్గొన్నారు

## కాశ్మీర్ పాల్గాం ఘటన నిరసనగా రాజేంద్రనగర్ లో క్యాండిల్ ర్యాలీ



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏఫ్రిల్26(నేటి శుభోదయ): గత రెండు రోజుల క్రితం జరిగిన కాశ్మీర్ పాల్గాం దాడికి నిరసనగా శనివారం సాయంత్రం 5గంటల 30నిముషాలకు రాజేంద్రనగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షుడిగా పత్య ర నరసింహ దళిత రత్న అవార్డు గ్రహీత వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమం అన్ని రాజకీయ పార్టీలు, మరియు వివిధ కుల సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వచ్చి అమరులైన భారతీయ పౌరుల కోసం నివాళులు అర్పించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి పౌరుడు పాల్గొన్నారు. నిర్వహించడం జరిగింది.వర్రీ లలిత్. గౌడుగు సంజీవ. పంబల రాజు. ముడుమాల శ్రీకాంత్. ఏర్పుల కుమార్. ఉమామహేశ్వరి. పచ్చ అనిత. నవ జ్యోతిక అధ్యక్షులు వెంకటేష్, డాక్టర్ అమరేందర్, జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్ల కాడ సూర్యం, దాసరి రమేష్, మంగళారం శ్రీనివాస్, ఆల్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## మురిసిన గులాబీ జెండా



ఆమనగల్లు(నేటి శుభోదయ): భారత రాష్ట్ర సమితి 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు అమనగల్లు మున్సిపాలిటీ లోని 11వ వార్డులో ఘనంగా గులాబీ జెండా పండుగ.ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి స్వీట్లు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ డా.పత్య నాయక్,జహంగీర్,సయ్యద్ ఖలీల్,మాజీ ఎంపీటీసి కుమార్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్,మాజీ సర్పంచ్ శ్రీను నాయక్,మున్సిపాలిటీ బిఆర్ఎస్ కార్యదర్శి వడ్డేమోని శివకుమార్,సైదులు,రంజిత్, ఏనుమల్ల రమేష్,కొమ్ము ప్రసాద్,దేరంగుల వెంకటేష్,వరికుప్పల గణేష్,వీరయ్య,లండం యాదయ్య,మహేష్ నేత,బాబా తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ నివాసితులారా మల సమస్యలపై
# దండయాత్ర చేద్దాం బొడ్డు శ్రీధర్

మణికొండ ప్రతినిధి.ఏప్రిల్26(నేటి శుభోదయ)మన మణికొండను చాలా కాలంగా ప్రభావితం చేస్తున్న మిగిలిపోయిన దోమల బెడదను పరిష్కరించడానికి ఘర్వ (నా స్నేహితుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి నాయకత్వంలో) శాంతియుత నిరసన ర్యాలీని నిర్వహించేందుకు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నీటి హయాసింత్ శుభ్రపరచడాన్ని వేగవంతం చేయాలని మరియు పెరుగుతున్న దోమల సమస్యను అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం ఈ చొరవ లక్ష్యం.ఈ శాంతియుత ర్యాలీలో మాతో చేరాలని మరియు మా సమిష్టి బలాన్ని ప్రదర్శించాలని మణికొండ నివాసితులందరినీ మేము హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని మన పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ముఖ్యంగా వేసవికాలంలో దోమల బెడదను తప్పించుకుంటేనే రోగాల బారిన పడకుండా ఆరోగ్యవంతమైన జీవితం జీవించగలమని వారు పేర్కొన్నారు. మీ భాగస్వామ్యం ఈ సమస్య యొక్క తీవ్రతను హైలైట్ చేయడానికి మరియు అత్యవసర చర్య కోసం ముందుకు రావడానికి సహాయపడుతుంది.

ఆయా సమాసలపై నిర్వహించనున్న ర్యాలీ వివరాలు....

తేదీ సమయం: ఏప్రిల్ 26 సాయంత్రం 5 గంటలకు

మార్గం: రోడ్ నంబర్ 13 గణేష్ చౌక్ నుండి నెక్నాంపూర్ సరస్సు వరకు

ఉద్దేశ్యం: దోమల బెడద మరియు నీటి హయాసింత్ తొలగింపుపై వేగవంతమైన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.మనం కలిసి వచ్చి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పరిసరాల కోసం మన గొంతులను వినిపించేలా చేద్దాం పిలుపునిచ్చారు .మీ మద్దతు మరియు ఉనికి కోసం ఎదురు చూస్తున్నామని ప్రకటించారు.

## జవహర్ లాల్ స్టేడియం లో
# 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ ప్రాక్టిస్

### శాంతిభద్రతలను పరిరక్షించటమే మాబ్ ఆపరేషన్ డ్రిల్ ముఖ్య లక్ష్యం

### పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్ (చేరాలరవీందర్, మంథని ఆర్సీ ఇంచార్జ్)



మంథని/ రామగుండం, ఏప్రిల్ -26 (నేటిశుభోదయ దినపత్రిక): అక్రమంగా గుమ్మిగుడిన జన సమూహాలను కంట్రోల్ చేయుటకు, అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, (144) 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో ప్రజల శాంతి భద్రతల నేపథ్యంలో పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే వ్యూహంలో భాగంగా శనివారం రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం గోదావరిఖని లోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియం గ్రౌండ్ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ గోదావరిఖని 1 టౌన్, రామగుండం సర్కిల్ సివిల్ పోలీసులకు మాబ్ ఆపరేషన్-మాక్ డ్రిల్ ప్రాక్టీస్ నిర్వహించారు.ఈ



కార్యక్రమం కు పెద్దపల్లి డిసిపి కర్ణాకర్ ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బంది తో మాట్లాడారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ....ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ విధ్వంసానికి పాల్పడుతున్న సందర్భాల్లో సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ, జన సమూహాలను నియంత్రించి శాంతిభద్రతలను ఎలా నియంత్రించాలన్న



వాటిపై మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ప్రాక్టీస్ ముఖ్య ఉద్దేశాన్ని సిబ్బందికి డీసీపీ వివరించారు.మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్ ముఖ్య ఉద్దేశం శాంతి భద్రతలకు విఘాతం కలిగినప్పుడు, ఘర్షణలు తలెత్తినప్పుడు శాంతి భద్రతలను పరిరక్షించడానికి పోలీస్ శాఖ ఎలా వ్యవహరిస్తుంది. ఘర్షణలకు పాల్పడిన వారిపై ఏవిధంగా చర్యలు తీసుకుంటారు. అనే దాని గురించి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్ నిర్వహించినట్లు డీసీపీ చెప్పారు.మాబ్ ఆపరేషన్ డ్రిల్ లో ఓ వైపు ప్లకార్డులు చేతపట్టిన ఆందోళనకారులు, అల్లరి మూకలు మరోవైపు వారిని ఎదుర్కొనేందుకు సిద్ధమైన పోలీసులు జన సమూహాలను కంట్రోల్ చేసేందుకు మొదటగా హెచ్చరికలు వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతి, ఉన్నతాధికారుల అనుమతితో భాష్పవాయువు ప్రయోగించడం, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ వారిపై ప్రయోగించడం, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ ఛార్జీ చేపట్టడం, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్ చేయడం అప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోతే ఫైరింగ్ చేయడం వంటివి ఆర్ ఎస్ఐ శివ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రఫీ లు సివిల్ సిబ్బందితో ప్రాక్టిస్ చేపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రవీందర్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, గోదావరిఖని సబ్ గోదావరిఖని ఎస్ఐ రమేష్, భూమేష్, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్, ఆర్ఎస్ఐ శివ కుమార్, సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పాకిస్తాన్ దిష్టి బొమ్మ దగ్ధం



ఆమనగల్లు(నేటి శుభోదయ): జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద ఘటనను ఖండిస్తూ ఉగ్రవాద దాడిలో మరణించిన భారత పౌరులకు నివాళులర్పిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేసి పాకిస్తాన్ దిష్టి బొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.మృతుల కుటుంబాలకు సంఘీభావం ప్రకటించి మరణించిన వారికి శాంతి చేకూరాలని కోరారు.ఈ దాడి పాకిస్తాన్ మద్దతుతో పన్నిన కుట్రని వెంటనే ఉగ్రవాదులను మరియు ఉగ్రవాద సంస్థలను ఏరిపారేయాలన్నారు.పహల్గాం దాడిని కశ్మీర్‌లో భద్రతా వైఫల్యం వల్లే ఈ ఉగ్రవాద ఘటన జరిగిందన్నారు.దీని వెనుక ఎవరు ఉన్న విడిచి పెట్టే ప్రసక్తే ఉండదని హెచ్చరించారు.కశ్మీర్‌లో భద్రతా చర్యలను బలోపేతం చేయాలని,ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఉగ్రదాడిలో పర్యాటకులను కాపాడే ప్రయత్నంలో భాగంగా ప్రాణత్యాగం చేసిన స్థానికుల పోరాటాన్ని గుర్తు చేశారు.పహల్గాం ఉగ్రవాద బాధితులందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎస్సీ సెల్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్ అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యవర్గ సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్,డీసీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,ఆమనగల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్గమల్ల జగన్,పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య,అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,డీసీసీ ప్రధాన కార్యదర్శి బిఖ్యా నాయక్,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా,రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం,కృష్ణ నాయక్,దేవర మహేష్,పులికంటి మైసయ్య,కొప్పు విజయ్,జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్.ఓ.ఆర్. – భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

### – జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
### డిజిపిఎస్ సర్వేతో నూతన భూ కొలతలు
### భూ హక్కుల రికార్డుపై అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే వ్యవస్థ ఏర్పాటు
### కొణిజర్ల మండల కేంద్రంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం- 2025 అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం, కొణిజర్ల, (నేటి శుభోదయ): ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కొనిజర్ల మండల కేంద్రంలోని శ్రీరామ కళ్యాణ



మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ భూమి స్వభావం, కొలతలు, ఎక్కడ ఉంది తేలితేనే భూ సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. 1910 నుంచి 1930



వరకు నైజాం కాలంలో భూ సర్వే జరిగిందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యం అవుతుందని, భూ సర్వేను భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని అన్నారు. జి.పి.ఎస్. సాంకేతికతతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి సర్వేయర్లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని అన్నారు. భూమి కొలతలు, ఎక్కడ ఉందో తెలిసిన తర్వాత యాజమాన్య హక్కు తేల్చాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు లక్ష పైగా సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీరికి పట్టాలు అందించేందుకు భూ భారతి చట్టంలో సౌలభ్యం కల్పించామని అన్నారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ చేయాలని, తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులను ప్రవేశ పెట్టిందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం



జరిగిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యుటేషన్ దరఖాస్తులను 30 రోజుల లోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతుందని అన్నారు. నూతన భూ భారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, చట్టం ప్రకారం మనం దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం త్వరగా సాధ్యం అవుతుందని అన్నారు. గతంలో ఏమైనా సవరణలు చేయాలంటే సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని అన్నారు. చట్టంలో తహసీల్దార్, ఆర్డీవో, జేసీ, కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ కోర్టులు వుంటాయని, సమస్యలు రెవెన్యూ కోర్టులో త్వరితగతిన పరిష్కారం అవుతాయని అన్నారు. తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన సాదా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారంపై ధరణిలో అవకాశం లేనందున హైకోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డీఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. రైతులు ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు, రూ. 500 బోనస్ అందజేస్తున్నదని తెలిపారు. 2 లక్షల వరకు ఋణాలున్న



రైతులకు ఋణమాఫి చేశామన్నారు. నియోజకకర్గంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చిన వారికి వ్యవసాయం కొరకు 5 వేలకు పైగా బోర్లు వేయించినట్లు అన్నారు. ఇంకనూ పోడు భూములకు దరఖాస్తులు మిగిలివుంటే, పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రైతుపక్షపాతి అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు



అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. భూ భారతి చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ ప్రక్రియ, వారసత్వ భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమగ్రంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మండల తహసీల్దార్ రాము, ఎంపిడివో రోజారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుపరచాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 26, ( నేటి శుభోదయ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టం లను సమర్థవంతంగా అమలు పరచాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు మరియు పాము పౌండ్స్ నిర్మాణం మరియు త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామ పంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామ పంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం లో




భాగంగా వచ్చిన దరఖాస్తులన్నీ త్వరితగతిన పరిశీలన చేపట్టి అర్హుల జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కార్పొరేషన్ల వారీగా క్షేత్రస్థాయి లో బ్యాంకర్లతో కలిసి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసాని కి దరఖాస్తు చేసుకున్న వారికి వ్యవసాయ ఆధారిత యూనిట్లు స్థాపన చేసేలా అవగాహన కల్పించాలన్నారు. భూమి ఉన్నవారికి ఆయిల్ పంపు, పందుల పెంపకం, పాడి పరిశ్రమ, పవర్ లోడర్ వంటివి భూమి లేని వారికి చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పిండి మిల్లు వంటి యూనిట్లు స్థాపించడం ద్వారా వారికి లాభదాయకంగా ఉంటుందని తెలియచెప్పాలన్నారు. జల్ సెంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమం లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి జిల్లాలో అమలులో భాగంగా రెవెన్యూ రికార్డులను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాన్ డిఎస్ కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ భూ సమస్యల దరఖాస్తులను నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి రేషన్ కార్డ్ దరఖాస్తులు పరిశీలన మరియు ఎన్నికల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా త్రాగునీటి సమస్య ల పరిష్కారానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ లో లీకేజీ మరియు పంపుల మరమ్మత్తులు ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్లు తో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలనే ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తిన వెంటనే మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకురావాలని వాటిని తక్షణమే వారు పరిష్కరించాలని ఆదేశించారు.

# మత్స్యకారులకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

### -మచిలీపట్నం ఎంపి వల్లభనేని బాలశౌరి

మచిలీపట్నం ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భ్రుతి 10 వేల నుండి 20 వేలకు పెంచుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం ముదావహమని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 15 నుండి జూన్ 14 వరకు అంటే 61 రోజులపాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ఇంటికే పరిమితం కావలసి ఉంటుందని, ఆ సమయంలో మత్స్యకారుల జీవనం కోసం, వారి కుటుంబాలకు ఇచ్చే భ్రుతి ని రెట్టింపు చేస్తామని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు లబ్ది చేకురుస్తున్నారని అయన అన్నారు. కృష్ణా జిల్లాలో మొత్తం 13077 మంది మత్స్యకార కుటుంబాలకు 26.15 కోట్లు ఈరోజున జమచేయడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా, మత్యాకరులకు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో 20 వేల చొప్పున రాష్ట్ర వ్యాప్తం గా మొత్తం 258 కోట్లు జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి



శ్రీకాకుళం జిల్లలో చేపట్టడం సంతోషంగా ఉందని అన్నారు. అలాగే 2014-19 మధ్య కాలంలో మత్స్యకారులకు వలలు, పడవలు ఐస్ బాక్సులు రాయితీలపై ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సి ఎస్ ఆర్ నిధులతో నాగాయలంక మండలం గుల్లల మొదలో 6 కోట్ల రూపాయల వ్యయంతో జెట్టిల నిర్మాణం, ఫిష్ డ్రై ప్లాట్ ఫారంలు . ఆరోగ్య కేంద్రం, రెండు పెద్ద మర పడవలు, చేపల రవాణా నిమిత్తం ఒక వాహనం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఇప్పటికే ఓఎన్‌జిసి వంటి సంస్థల సహకారంతో మత్స్యకారులకు ఐస్ బాక్సులు అందచేశామని తెలిపారు. చేపల వేట సమయంలో మత్స్యకారులు మరణిస్తే 10 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తున్నారని, వేటకు వెళ్ళే మర పడవలకు 3 వేల లీటర్లు,( మోటార్ బోట్లకు 300 లీటర్ల చొప్పున ) లీటర్ కు 9 రూపాయల చొప్పున డీజల్ రాయితీ ఇస్తున్నారని అన్నారు. మత్స్యకారులు ఎక్కువగా ఉండే మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో అవనిగడ్డ నియోజక వర్గంలో నాగాయలంక, కోడూరు మండలాలు, పెడన నియోజక వర్గంలో పెడన, బంటుమిల్లి, కృతివెన్ను మండలాల లోని మత్స్యకారులు ఇలాంటి ప్రభుత్వ చర్యల వలన ఆర్ధికంగా నిలదొక్కు కుంటారని ఎంపి బాలశౌరి వివరించారు.

## లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

### ఆడ శిశువును కాపాడదాం సృష్టిని రక్షిద్దాం




నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష్ఠంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సృజన అన్నారు.శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిసి-పిఎన్డిటి యాక్ట్ సబ్ డివిజనల్ లెవిల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ ఆధ్వర్యంలో ఎ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలకు గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ భ్రూణ హత్యలు అరికట్టడానికి ప్రభుత్వం 1994లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టం ( పిసి పి ఎన్ డిటి యాక్ట్ 94) తీసుకొచ్చిందన్నారు. దీనిని పటిష్ఠంగా అమలు చేయడంలో ఎ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు పాత్ర కీలకమైందని ఈ చట్టాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆమె పేర్కొన్నారు.ఇప్పటికైన కలిసి కట్టుగా గర్భస్థ లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని అమలు చేద్దామని ఆమె విజ్ఞప్తి చేశారు.చట్టం యొక్క ప్రధాన అంశాలైన లింగ నిర్ధారణ నిషేధం, భ్రూణ హత్య నిరోధం,నిబంధనలనపై అలాగే బంగారు బాల్యం, బాల్య వివాహల నిషేధ చట్టం పై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా పి సి పి ఎన్ డి టి యాక్ట్ కమిటి సభ్యులు,మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని సూచించారు.ఈ చట్టం ప్రకారం గర్భాధారణ పూర్వ,గర్భస్థ పిండ ప్రక్రియ లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారికి చట్టరీత్యా 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ.50,000/- జరిమానా విధించబడుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ కమిటీ సభ్యులు,బంగారు బాల్యం కమిటి సభ్యులు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు,ఎ ఎన్ ఎం లు,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

### గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### దోసపాడు ఛానల్ లో నీటి సరఫరా పరిశీలించిన ఎమ్మెల్యే

### నీటి సంఘాలు,అధికారుల పనితీరును అభినందించిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే రాము కృషికి ధన్యవాదాలు తెలిపిన ప్రజలు



గుడివాడ ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ) వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా నందివాడ మండలంలోని గ్రామాల్లో ఎక్కడ కూడా ప్రజలకు తాగు నీటి సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. నందివాడ మండలంలో శనివారం ఎమ్మెల్యే రాము పర్యటించారు. దోసపాడు ఛానల్ ద్వారా త్రాగునీటి అవసరాలకు విడుదల చేసిన నీటి సరఫరాను పరిశీలించారు. జొన్నపాడు రెగ్యులేటర్ నుండి లక్ష్మీనరసింహపురం వరకు అధికారులతో కలిసి దోసపాడు చానల్ వెంబడి పర్యటించారు. ఈ సందర్భంగా దోసపాడు ఛానల్ వెంబడి గ్రామాల్లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో నీటి నిల్వలను అధికారులు వివరించారు. ప్రతి గ్రామంలోనీ సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో పూర్తిస్థాయిలో నీటిని నింపడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని చెప్పిన ఎమ్మెల్యే రాము అధికారులకు పలు సూచనలు చేశారు.పర్యటనలో భాగంగా తుమ్మలపల్లి గ్రామంలో పశువుల కోసం ఏర్పాటుచేసిన నీటి తొట్టెను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విలేకరులతో మాట్లాడుతూ....వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రధానంగా త్రాగునీటి అవసరాల కోసం కాలువల ద్వారా ప్రభుత్వ విడుదల చేసిన నీరు....ప్రతి గ్రామంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులకు చేరుకునేలా ఖచ్చితమైన చర్యలు తీసుకున్నామన్నారు. సీఎం చంద్రబాబు ముందుచూపుతో ఏర్పాటు చేసిన నీటి సంఘాలు పనితీరు సత్ఫలితాలను ఇస్తుందన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో నీటిని నింపేందుకు అధికారులు మరియు నీటి సంఘాలు సమన్వయంతో చేసిన కృషిని ఎమ్మెల్యే రాము అభినందించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేస్తున్న కృషికి మండల ప్రజలు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ భరత్, ఏ.ఈ పవన్ కుమార్, ఎంపీడీవో మల్లీశ్వరి,ఈఓపిఆర్డీ భాష,మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి,డీసీ చైర్మన్లు ఏసుబాబు , యార్లగడ్డ రవిబాబు,డీసీ వైస్ చైర్మన్ వైస్ నంబూరి రాకేష్, అధ్యక్షుడు పెంటయ్య, తుమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, పలువురు రైతులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ప్రారంభం



కేశంపేట (నేటి శుభోదయ): కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను గ్రామం మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు వేసవికాలంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ ను సద్వినియోగం చేసుకొని చదువుల్లో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు నిర్వహించిన అన్ని రోజులు హాజరైన విద్యార్థులకు స్నాక్స్ ను అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్సన్న గారి రవీందర్, మల్లేష్ తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ అధ్యాపకుడు శ్రీశైలం పాల్గొన్నారు.

## డి. ఎస్. సి.పరీక్షలకు వయోపరిమితి 47ఏళ్లకు పెంచాలి

### మాజీ ఎమ్మెల్సీ కే. ఎస్. లక్ష్మణరావు డిమాండ్




విజయవాడ ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నెయ్యి శుభోదయ ): డి. ఎస్. సి. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని మాజీ ఎమ్మెల్సీ కే. ఎస్. లక్ష్మణరావు డిమాండ్ చేశారు. శనివారం విజయవాడ లో డి. వై. ఎఫ్. ఐ.యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిఐ. ఎస్. సి. పరీక్షకు సంబంధించి వయోపరిమితిని 47 ఏళ్లకు పెంచాలని, 90రోజుల పాటు సమయం ఇవ్వాలని, డిగ్రీలో ఓసిలకు 50 శాతం, బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు 45శాతం వుండాలనే నిబంధన తొలగించాలని, జిల్లాకు ఒక ప్రశ్నపత్రం ఉండాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమావేశంలో డి. వై. ఎఫ్. ఐ.ప్రధాన కార్యదర్శి రామన్న, అధ్యక్షులు రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ లక్ష్యం

### టీపిసిసి సభ్యులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ




ఆమనగల్లు(నేటి శుభోదయ):రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవటానికి రాహుల్ గాంధీ జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్,మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శనివారం ఉదయం కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మండలంలోని చింతలపల్లి గ్రామంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,ముఖ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని,గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూల దండ వేసి నివాళులు అర్పించారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి,గ్రామంలోని ప్రతి ఇంటి,ఇంటికి పాదయాత్రగా నాయకులతో కలిసి బయలుదేరారు.ప్రజలతో ముఖా -ముఖి కలిసి వారి బాగోగులు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించటమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిందని గుర్తు చేశారు.ఈ పాదయాత్ర సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నాయకులు మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యంగా విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.నేడు పేద,బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని,ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పరిరక్షణకు దేశం మొత్తం ఏకం కావాలని కోరారు.రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు కాపాడుకుందాం అంటూ,అహింస,శాంతి సిద్ధాంతాలను అలవర్చిన మహాత్మాగాంధీనీ స్మరించుకుందాం అంటూ,దేశ ప్రధానికి దేశ పేద ప్రజలకంటే బడబాబులే ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని,అంబేద్కర్,గాంధీ,పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన పవిత్ర గ్రంథమన్నారు.పార్లమెంటు సాక్షిగా బీజేపీ పార్టీ రాజ్యాంగాన్ని అణగదొక్కాలని చూస్తుందని,అమిత్ షా పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమాన పరిచారని,అందుకే గ్రామ,మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ నాయకుడు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్,ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్,మాజి జడ్పీటిసి శ్రీపతి శ్రీనివాస్ రెడ్డి,ఎస్సీ సెల్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు మల్లేపల్లి జగన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తేల్గమల్ల జగన్,మండల మర్కెట్ డైరక్టర్ వస్పుల శ్రీశైలం,ఎస్సీ సెల్ తాలుక అధ్యక్షులు శంకర్,టౌన్ అధ్యక్షులు మానయ్య,యువజన సంఘం తాలూకా ఉపాధ్యక్షులు శబ్బుదిన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్,నాయకులు పెరుమండ్ల వెంకట్ రెడ్డి,ధనంజయ,కృష్ణ,ఖాదర్,మాజీ సర్పంచ్ జంగయ్య,మండల నాయకులు ద్యసాని బాల్ రెడ్డి,కొప్పు సుదర్శన్,కొప్పు యాదయ్య,కొప్పు చంద్రయ్య,గ్రామ అధ్యక్షులు కొప్పు సాయిలు,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పు శ్రీశైలం,ఎండపల్లి కృష్ణా రెడ్డి,శేఖర్ రెడ్డి,రంగారెడ్డి, కొప్పు రిచర్డ్,కొప్పు రాజు,కొప్పు శ్రీశైలం,గండికోట నర్సింహ,మహేష్,కొప్పు విజేందర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్,తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ఎస్ఎఫ్ఐ

### సైద్ధాంతిక భావజాలాన్ని పెంపొందించాలి

### తరగతి గదిని, సమాజాన్ని అనుసంధానించాలి

### ఆచరణ కోసం అధ్యయనం చేయాలి

### సంపదకు బదులు మోడీ దారిద్ర్యం పెంపు

### వర్గ చైతన్యం ఇచ్చే సంఘం ఎస్ఎఫ్ఐ

### ఎస్ఎఫ్ఐ 5వ రాష్ట్ర మహాసభల్లో ప్రొఫెసర్ నాగేశ్వర్ ప్రారంభోపన్యాసం




**ఖమ్మం,(నేటి శుభోదయ):** ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యల పరిష్కారానికే పరిమితం కాలేదని కాకూడదని ప్రముఖ విశ్లేషకులు, ప్రొఫెసర్ నాగేశ్వర్ అన్నారు. వర్గ చైతన్యం ఇచ్చే సంఘం ఎస్ఎఫ్ఐ అని పేర్కొన్నారు. విద్యాపరమైన అసమానతలే ఆదాయ పరమైన అసమానతలకు దారి తీస్తాయని ధనిక, పేద అంతరాలను దాటి విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఏ సిద్ధాంతమైనా ఆచరణ నుంచి రావాలని ఆచరణ కోసం అధ్యయనం చేయాలని సూచించారు. ఆలోచనల పోరాటంలో ఎస్ఎఫ్ఐ ముందుండాలని అన్నారు. విద్యార్థుల దైనందిన సమస్యలను ప్రాపంచిక దృక్పథంతో అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో కొనసాగుతున్న ఐదవ రాష్ట్ర మహాసభల్లో నాగేశ్వర్ రెండో రోజు శనివారం ప్రారంభోపన్యాసం చేశారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి సమస్యలకే పరిష్కారం కాలేదని కాకూడదూ అన్నారు. ప్రజా ఉద్యమాలకు కీలక నాయకులను ఇచ్చింది ఎస్ఎఫ్ఐ అన్నారు. అనేక సంస్థలకు నిష్ణాతులను ఇచ్చిందీ ఇదేనన్నారు. దేశ ఐక్యతకు వేలాదిమంది ప్రాణాలను పణంగా పెట్టింది ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. వర్గ చైతన్యం ఇచ్చే సంఘం ఇదీ అన్నారు. ప్రభుత్వ విద్యా రంగం నాడు బలంగా ఉండేదని నాటి భిన్నత్వమే సామాజిక చైతన్యానికి కారణమై ఉండొచ్చని విశ్లేషించారు.

#### ధనిక, పేద అంతరాలను దాటి విద్యార్థి ఉద్యమాలు

ధనిక, పేద అంతరాలను దాటి విద్యార్థి ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ల లాభాలు 400 శాతం పెరిగితే ఉద్యోగుల జీతాలు ఐదు శాతం మాత్రమే పెరుగుతున్నాయని తెలిపారు. భారతప్రభుత్వం 10 శాతంగా ఉన్న కార్పొరేట్లకు రూ.1.45 లక్షల కోట్ల రాయితీలు ఇస్తోందన్నారు. తద్వారా విద్యా, ఆరోగ్యం లాంటి సామాజిక రంగాల్లో ఖర్చు పెట్టలేకపోతోందని తెలిపారు. రూ. 2.2 లక్షల కోట్లు మాత్రమే సామాజిక రంగాలపై ఖర్చు చేస్తుందన్నారు. కార్పొరేట్ల నుంచి వచ్చే ఆదాయం నానాటికీ తరుగుతుందని ఒకప్పుడు 32 శాతంగా కార్పొరేట్ల నుంచి ఆదాయం వస్తే ప్రస్తుతం 26 శాతం మాత్రమే లభిస్తోందని తెలిపారు. దేశంలో 22 కోట్ల మంది ప్రజల రోజువారీ ఆదాయం రూ.300 కన్నా తక్కువగా ఉంటే గౌతమ్ అదానికి రోజుకు రూ.1600 కోట్ల ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. స్వాన్ పెట్రోడ ప్రతిపాదన ప్రకారం సంపదపై పన్ను, వారసత్వ పన్ను ఎందుకు విధించకూడదు అన్నారు. ప్రధాని మోడీ సంపదను కాకుండా దారిద్ర్యాన్ని పంచుతానంటున్నారని ఎద్దేవా చేశారు. దేశంలో 40 శాతం సంపద ఒక శాతం మంది చేతిలో ఉంటే 50 శాతం జనాభాకు మూడు శాతం ఆదాయం మాత్రమే లభిస్తుంది అన్నారు. ఇలాంటి స్థితిలో ప్రజల కొనుగోలు శక్తి ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు. ఎస్ఎఫ్ఐ సైతాంతిక భావాజాలాన్ని పెంపొందించాలని సూచించారు. దేశంలో రాజ్యాంగం మాత్రమే సుప్రీమని తెలిపారు. పార్లమెంటుకు కూడా రాజ్యాంగాన్ని మార్చే అర్హత లేదన్నారు. లౌకికత్వత్వం, సామ్యవాదం అనే పదాలను రాజ్యాంగం నుంచి తొలగించాలని హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతుండటం విడ్డూరంగా ఉందన్నారు. రాజ్యానికి మాత్రమే మతం లేదని లౌకికతత్వం చెబుతుందన్నారు. పహల్గాం ఉగ్ర దాడిని బీజేపీ సోషల్ మీడియా ముస్లిం దాడులుగా చిత్రీకరిస్తోందన్నారు. హార్స్ రైడర్ సయ్యద్ హుస్సేన్ షా పర్యాటకులను కాపాడిన విషయాన్ని గమనించాలని కోరారు.




#### నూతన విద్యా విధానం పేరుతో 300 స్కూళ్లకు మూత : మాజీ ఎంపీ మిడియం సౌహార్ధ సందేశం

సమాజంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఆదివాసీలు తెలంగాణ రాష్ట్రంలో 11 జిల్లాలో ఉన్నారని మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబూరావు తెలిపారు. ఈ ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడిచే విద్యా సంస్థలను మూసి వేస్తున్నారని చెప్పారు. నూతన విద్యా విధానం పేరుతో దాదాపుగా గత సంవత్సర కాలంలో 300 స్కూళ్లను మూత వేశారని చెప్పారు. 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఉండగా అందులో ఒక్కరంటే ఒక్కరు కూడా తెలుగు వచ్చిన ఉపాధ్యాయులు లేరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న పాఠశాల కాబట్టి హిందీ వచ్చిన వారిని ఉపాధ్యాయులుగా నియమించింది అన్నారు. ఏకలవ్య స్కూల్ నిర్వహణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం చూస్తుంటే ఆదివాసీల విద్య పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఎట్లాంటి వివక్ష చూపుతుందో అర్థమవుతుందన్నారు. ములుగు గిరిజన విశ్వవిద్యాలయం బోర్డులకే పరిమితమైందని అన్నారు. భద్రాచలం ప్రభుత్వ బీఈడి కాలేజీలో సరైన స్టాఫ్ లేరని డిప్యూటేషన్ నియామకాలతో కాలేజీని నెట్టుకు వస్తున్నారని తెలిపారు. 50 సంవత్సరాల క్రితం ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో ద్వారానే ప్రజాతంత్ర ఉద్యమంలోకి తాను వచ్చానని తెలిపారు. విద్యార్థులను ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. శాస్త్రీయ విద్య, సమాజ మార్పుకు ఎస్ఎఫ్ఐ ఎనలేని కృషి చేస్తుందని అన్నారు. రాబోయే కాలంలో విద్యా వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పాలకవర్గ విధానాలపై ఐక్యంగా ఉద్యమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.





#### సవాళ్ల మధ్య విద్యారంగం : సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు

ప్రస్తుతం విద్యార్థి ఉద్యమం అనేక సవాళ్లను ఎదుర్కొంటోందని అన్నారు. కొత్త సవాళ్లు, అనేక ఆటుపోట్లు ఎదురైనా సమాజ మార్పుకు నికరంగా నిలిచిన సంఘం ఎస్ఎఫ్ఐ అని పేర్కొన్నారు. మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా దేశాన్ని కాపాడేందుకు నిజమైన దేశభక్తులైన మనం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభ విజయవంతమై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని ఆకాంక్షించారు.

#### ఎస్ఎఫ్ఐ దృక్పథాన్ని ఇచ్చింది: ముప్పా శ్రీనివాసరావు

ఎస్ఎఫ్ఐ తనకు దృక్పథాన్ని ఇచ్చిందని ఆహ్వాన సంఘం చైర్మన్ ముప్పా( క్రాంతి) శ్రీనివాసరావు అన్నారు. స్వావలంబన ఇవ్వని విద్య వ్యర్థమని వివేకానందుడు అన్న మాటలను గుర్తు చేశారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యా కాషాయీకరణ చేస్తూ చరిత్రను మార్చి వేస్తున్నారని ఆరోపించారు. చదువుకునే దాంట్లో ఏది కరెక్ట్ ఏది తప్పో తెలుసుకోవాల్సిన స్థితి దాపురించిందన్నారు. ఎస్ఎఫ్ఐ పేరు వినగానే కుర్రవాణ్ని అవుతానని, ఈ సభలో మాట్లాడుతుంటే 45 ఏళ్ల క్రితం 'నా ముఖం నేను చూసుకున్నట్టు' ఉందన్నారు. ఖమ్మం జిల్లా ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి నాయకులు రూ.3.25 లక్షల చెక్కును అందజేశారు. ఈ సభలో సీఐటీయూ జాతీయ నాయకులు ఎస్ వీరయ్య, ఏఐఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఏఐడీఎస్ వో రాష్ట్ర నాయకులు మల్లేష్ సౌహార్ధ సందేశం ఇచ్చారు. సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను, ఉపాధ్యక్షులు ఆధిత్య నారాయణ్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి, టి. నాగరాజు, రిసెప్షన్ కమిటీ చైర్మన్ రవిమారుత్, ఆహ్వాన సంఘం ఉపాధ్యక్షులు ఐవీ రమణారావు, కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొప్పిశెట్టి సురేష్, ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, ప్రవీణ్, ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థి సంఘ నాయకులు ఎం. సుబ్బారావు, కోట రమేష్, భూక్యా వీరభద్రం, మూఢ్ శోభన్ నాయక్, కళ్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

## ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి.: ఎస్పీ రోహిత్ రాజు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఏప్రిల్ 26, (నేటి శుభోదయ): వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

# ఆరుట్ల గ్రామంలో.సిఎం.రిలిప్. పండ్ చెక్కులు పంపిణీ

## పెద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

## కిసాన్ సెల్ మండలంఅధ్యక్షుడు కావాలి బుగ్గ రాములు.ముదిరాజ్ – మాజీ ఎంపీటీసీ కావాలి. శ్రీనివాస్ ముదిరాజ్



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 26( నేటి శుభోదయ): మంచాల మండలంఆరుట్ల గ్రామంలో.అనారోగ్యానికి గురైఆసుపత్రిలో.వైద్యం.చేయించుకున్న.పెద. పజలకు.మన.ప్రియతమా.ఇబ్రహీంపట్నం. ఎమ్మెల్యే. మల్. రెడ్డి.రంగారెడ్డి.గారి.కృషితో.మంజూరైన.సిఎం.రిలిప్.పండ్. చెక్కులను.కాంగ్రెస్ పార్టీ.ఆరుట్ల గ్రామశాఖ అధ్యక్షుడు.రావుల. బాషా.కార్యదర్శి. దాసరమోని. రమేష్.ముదిరాజ్.ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశాలమేరకు.ఆరుట్ల.గ్రామంలో ని.నూకం.హేమంత్. ముదిరాజ్ కు.ఇరవై.ఐదు. వేల.రూపాయలు పిడుగు.జ్యోతి.కి.లక్ష.రూపాయలు.కొత్తపల్లి.శంకరయ్య.గౌడ్.కు అరవై.వేల రూపాయల. చెక్కులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో.కలిసి లబ్ధి దారులకు చెక్కులు.పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి. ముఖ్య అదితులుగా.హాజరు.అయిన.కిసాన్.సెల్.మండలంఅధ్యక్షుడు. కావలి బుగ్గ రాములు ముదిరాజ్ ఆరుట్ల మాజీ ఎంపీటీసీ. కావాలి శ్రీనివాస్.ముదిరాజ్.కలిసి.మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర. ప్రభుత్వం.పెద.ప్రజలకు. కోసం.ఎల్లప్పుడూ.అండగా. ఉంటుంది.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.పెద.ప్రజలకు. నిజమైన.న్యాయం.చేయాలి.అనే.దృఢ.సంకల్పంతో.ఆరు.గ్యారంటీల.సంక్షేమ పథకాలుప్రవేశపెట్టారు. పెట్టారు. అన్నారు.కాస్తఆలస్యం అయినా కాంగ్రెస్ పార్టీ.తెలంగాణ. రాష్ట్ర ప్రజలకు.ఇచ్చిన.మాట. నిలాబెట్టుకుంటుంది.అర్హులైన.ప్రతి.కుటుంబానికి.సంక్షేమ.పథకాలు.మంజూరు.చేసి.న్యాయం.చేస్తుంది.అన్నా రు.ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ.యస్సీసెల్ అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు ,కంబాల పల్లి.బుగ్గ రాములు , ఇందిరమ్మ కమిటీ. సభ్యుడు ,బుట్టి కృష్ణ ముదిరాజ్. ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబాల.బుగ్గ రాములు మాధగోని.జంగయ్య గౌడ్ కావలి.రమేష్.ముదిరాజ్ ,బుట్టి.జంగయ్య ముదిరాజ్ ,మంచాలమండలం యూత్ ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,రావులరాఘవ ,రుట్ల యూత్ కాంగ్రెస్ , గ్రామశాఖ. అధ్యక్షుడు , దాసరమోని.అశోక్.ముదిరాజ్ ,నాయకులు ,,గుడ్డిమల్ల.చంద్రయ్య.ముదిరాజ్, వెదిరె. రమణరెడ్డి , మార సురేష్ , తవిటి.యాదయ్య.ముదిరాజ్ మంకు.ప్రవీణ్ రైన ముదిరాజ్ యండి.అష్ను బుస్సు వంశి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# శాంతి భద్రతల పరిరక్షణ కు చిత్త శుద్ధి తో పనిచేయాలి

## – పోలీసు కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం,(నేటి శుభోదయ): సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు ఎప్పుడు, ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధిపథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న భూమి వివాదాలు సైతం పెద్ద సమస్యగా తలెత్తే ఆవకాశం వుంటుంది కాబట్టి స్ధానిక అంశాలపై పూర్తి అవగాహన వుండాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్ధానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు. విజబుల్ పోలీసింగ్,పోలీస్ పెట్రోలింగ్ మరింత పకడ్బందిగా అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. సున్నిత అంశాలపై తగు జాగ్రత్తలుతీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రాత్రివేళలో నిర్మానుష్య ప్రాంతాలలో గస్తీ పంచాలని, పలు ప్రాంతాలలో ఆసాంఘీక కార్యాకాలపాలపై క్షేత్రస్ధాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ఏటిఎం సెంటర్లు, బ్యాంకులనుసందర్శించాలని, బస్‌స్టాండు, రైల్వే స్టేషన్ల పరిసరాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ రవీందర్ రెడ్డి,సిఐ స్వామి పాల్గొన్నారు.

# కూంబింగ్ వెంటనే నిలిపివేయాలి : సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని



హైదరాబాద్,(నేటి శుభోదయ): శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు పదేపదే ప్రతిపాదిస్తున్నప్పటికీ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలో కూంబింగ్ నిర్వహించడం సమంజసం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తక్షణమే కర్రెగుట్ట అడవుల్లో కూంబింగ్ నిలిపివేయాలని, మావోయిస్టులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలకు అంగీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వేలాది మంది సాయుధ బలగాలు చుట్టుముట్టి మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా మారణహోమం చేయడం సరైన చర్య కాదన్నారు. అణచివేత ఒక్కటే మార్గం కాదని వాటిని చర్చల ద్వారా పరిష్కరించాలని కోరారు. తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు మరోసారి చేసిన ప్రతిపాదనను పెడచెవిన పెట్టడం శ్రేయస్కరం కాదని సూచించారు. ఇప్పటికే మావో యిస్టులు పదుల సంఖ్యలో హతమైనట్లు వార్తలు వస్తున్నాయని, అలాగే పదుల సంఖ్యలో సాయుధ బలగాలు వడదెబ్బకు గురైనట్లు సమాచారం వస్తున్నదని, వీటన్నింటిని పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు.

# భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన

## – వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్

## సింగరేణి మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్స్ లో భూ భారతి చట్టం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే




ఖమ్మం,(నేటి శుభోదయ): భూ హక్కులపై రైతులకు భద్రత కల్పించేలా భూ భారతి చట్టం రూపకల్పన చేశామని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శనివారం సింగరేణి మండల కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్స్ లో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం– 2025 పై అవగాహన కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, ఆర్డీఓ నరసింహా రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల



పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహా రావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పిల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీఓ సురేందర్, వ్యవసాయ శాఖ అధికారి అశోక్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

## - ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం

## నేలకొండపల్లి మండలం శంకరగిరి తండా గ్రామంలో రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన నోడల్ అధికారిణి



ఖమ్మం, నేలకొండపల్లి,(నేటి శుభోదయ): భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి, పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. గురువారం నేలకొండపల్లి మండలం శంకరగిరి తండా గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సును నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా





భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ, నిర్వహిస్తున్న రిజిస్టర్లు, దరఖాస్తు దారులకు ఇస్తున్న రశీదు, ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక అయిన నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ సదస్సులో భాగంగా అధికారులు మోటాపురం, పైనంపల్లి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతుల నుండి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా శంకరగిరి తాండ గ్రామంలో చేపట్టిన రెవెన్యూ



సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 63, మోటాపురం గ్రామంలో 103, పైనంపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 200 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్, ఆర్ఐలు రవి, మధు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అగ్రి-బిజినెస్ మేనేజ్‌మెంట్ 5వ స్నాతకోత్సవం వేడుకలు

రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏఫ్రిల్26 (నేటి శుభోదయ): రాజేంద్రనగర్ లోని జాతీయ వ్యవసాయ పరిశోధనా నిర్వహణ సంస్థ పీజీడీఎం–అగ్రి–బిజినెస్ మేనేజ్‌మెంట్ విద్యార్థుల 5వ పట్టభద్రుల దీక్షోత్సవం ఏప్రిల్ 26, 2025న అకాడమీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది.




### అతిథుల ప్రసంగాల ముఖ్యాంశాలు:

ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన డా. ఆర్.ఎస్. పరోడా (పద్మభూషణ అవార్డు గ్రహీత, మాజీ కార్యదర్శి, డేర్ మరియు డైరెక్టర్ జనరల్, ఐసీఆర్ ), వ్యవసాయ రంగ పురోగతికి బలమైన సంస్థలు మరియు నైపుణ్యాలతో కూడిన మానవ వనరులు అత్యంత




కీలకమని అన్నారు. పట్టభద్రులు ఉద్యోగాల కోసం మాత్రమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం వేసే వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. గ్రామీణ అభివృద్ధికి రైతుల ఆదాయాన్ని పెంచడం మరియు వర్టికల్ ప్రొడక్షన్‌కి ప్రోత్సాహం ఇవ్వడం కీలకమని చెప్పారు. యువత కేవలం ఉద్యోగ అవకాశాలకే పరిమితం కాకుండా, ఆహార భద్రత, పోషణ, మరియు పర్యావరణ స్థిరత్వంపై దృష్టి పెట్టాలని సూచించారు. "గ్లోబల్‌గా ఆలోచించండి, లోకల్‌గా పనిచేయండి" అనే నినాదాన్ని జీవన మార్గంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. డా. మంగీ లాల్ జాట్, సెక్రటరీ (డేర్ ) మరియు డైరెక్టర్ జనరల్ (ఐసీఆర్ ), యువత, మహిళలు, పేదలు మరియు రైతులు అనే నాలుగు ప్రధాన స్తంభాల ఆధారంగా వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని సాధించవచ్చని తెలిపారు. నైపుణ్యాభివృద్ధిలో ICAR-NAARM పాత్రను ఆయన ప్రశంసించారు. రైతులను నేరుగా మార్కెట్‌లకు అనుసంధానించడం, వ్యాపార దృష్టితో రైతులను శక్తివంతం చేయడం అవసరమని అన్నారు. డా. ఆర్.సి. అగర్వాల్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (ఎడ్యుకేషన్) మరియు డైరెక్టర్ , ఐసీఆర్ – నార్మ భారత వ్యవసాయ రంగానికి మార్గదర్శకులా నిలిచిందని వివరించారు. "3జి" సూత్రం ు జ్ఞానం సంపాదించటం, వృత్తి పరమైన అభివృద్ధి సాధించటం, సమాజానికి తిరిగి ఇవ్వడం ు అనే మార్గదర్శకాన్ని అభివృద్ధి చేశారని తెలిపారు. నార్మ పూర్వ విద్యార్థులు పారిశ్రామికవేత్తలుగా, మహిళా నాయకులుగా ఎదగాలని సూచించారు. గౌరవ అతిథి శ్రీ ఎన్.కె.





రాజవేలు, సీఈఓ -క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్, గోద్రేజ్ అగ్రోవెట్ లిమిటెడ్, ముంబయి, విద్యార్థులు గ్రామీణ భారత వాస్తవాలను గుర్తించి, రైతుల నమ్మకాన్ని పొందేలా పనిచేయాలని సూచించారు. విజయం సాధించడానికి మూడు ముఖ్యమైన ఆచరణీయ సూత్రాలను వివరించారు: నిరంతర విద్యపై ఆసక్తి ఉండటం, విలువలపై నిలకడగా ఉండటం మరియు సమాజంతో అనుబంధాన్ని కొనసాగించడం, అలాగే దీర్ఘకాల దృష్టితో పని చేయడం. విద్యార్థులు తమ జీవితాల్లో జ్ఞానం, ధైర్యం, సానుభూతిని నాటాలని ఆయన ఆకాంక్షించారు. డా. ఎ. జనయ్య, వైస్ చాన్సలర్, పీజేటావు , హైదరాబాద్, వ్యవసాయ ఉత్పత్తుల్లో సుమారు ఒక నాల్గవ వంతు వృథా అవుతోందని, దీనికి కారణం బలమైన అగ్రి–బిజినెస్ విలువ శ్రేణి లేకపోవడమేనని తెలిపారు. ఇలాంటి లోపాలను పూరించేందుకు అగ్రి–బిజినెస్ మేనేజ్‌మెంట్ పట్టభద్రుల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. భారత వ్యవసాయం ప్రపంచ స్థాయిలో ఉన్నదనేదాన్ని చాటిచెప్పే బాధ్యత నేటి యువతపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 2021, 2022, 2023 బ్యాచ్‌లకు చెందిన 176 మంది విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేయబడింది. ఇందులో 144 మంది విద్యార్థులు ప్రత్యక్షంగా మరియు 32 మంది విద్యార్థులు హాజరుకాకుండా పట్టాలు




స్వీకరించారు. స్వాగతభాషణం డా. గోపాల్ లాల్, జాయింట్ డైరెక్టర్ అందించగా, డా. తవ్వ శ్రీనివాస్ గారు కృతజ్ఞతలు తెలిపారు. అకడమీలోని అకడమిక్ కోఆర్డినేటర్లు డా. శివరామనే, డా. సంజీవ్ కుమార్, డా. ఫిరోజ్ ఎస్.ఎం, మరియు ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. గణేశ్ కుమార్ గార్లు కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 400 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, అకాడమీ సిబ్బంది మరియు ప్రాజెక్ట్ ఉద్యోగులు ఈ వేడుకలో హాజరయ్యారు.

వివిధ బ్యాచ్‌లకు చెందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు డైరెక్టర్ మెడల్స్ అందజేయబడ్డాయి

బ్యాచ్ గోల్డ్ మెడల్ విజేతడైరెక్టర్ మెడల్ విజేత పీజీడమ్ ఎబిఎం 2021–23 మిస్ అలానా రఫీ (PGDM-ABM–2103)మిస్టర్ ఉమంగ్ కుమార్ శ్యామ్ (PGDM-ABM–2157) PGDM-ABM 2022–24మిస్ సమ్విత పద్ది (PGDM-ABM–22140) మిస్టర్ వినయ్ కుమార్ (PGDM-ABM–22157) PGDM-ABM 2023–25మిస్ సీరమ్ సుప్రియా (PGDM-ABM–23143)మిస్టర్ మోనిష్ గౌడా టీ పి (PGDM-ABM–23129)

## రజతోత్సవ సభకు భారీగా తరలి రావాలి -భాస్కర్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 26(**నేటి శుభోదయ**): ఈనెల 27వ తేదీన వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామంలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పార్టీ సీనియర్ నాయకుడు యాదగిరి భాస్కర్ కోరారు. శనివారం మార్కండేయ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ...ఈ నెల 27న ఉదయం పార్టీ జెండాలు ఎగురవేసి వరంగల్ బహిరంగ సభకు తరలిరావాలని కోరారు.రాష్ట్రంలో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలు అన్ని రకాలుగా విసిగిపోయారని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.సభ కు ఊరూ.. వాడా తరలిరావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి అంతా కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిందేనని గుర్తు చేశారు.

## తలసేమియా రహిత సమాజం కోసం కలిసికట్టుగా పని చేద్దాం

### ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఎస్‌బీ సీఐలు రాజిరెడ్డి, హనోక్



ఖమ్మం,(**నేటి శుభోదయ**): తలసేమియా రహిత సమాజం కోసం కలిసికట్టుగా పనిచెద్దామని ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఎస్బీ సీఐలు రాజిరెడ్డి, హనోక్ పిలుపునిచ్చారు. మే 8 ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం నగరంలోని రితన్య ఆసుపత్రిలో గల సంకల్ప తలసేమియా డేకర్‌సెంటర్‌లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి, చిన్నారులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 8 నుండి మే 8 వరలకు సంకల్పం సంస్థ పలు కార్యక్రమాల ద్వారా తలసేమియాపై ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. చిన్నారుల పాలిట శాపంగా మారుతున్న తలసేమియా వ్యాదిని అరికట్టేందుకు సమాజాలను ఏకం చేయడం సంస్థ గొప్పదనమని అన్నారు. సంకల్పకు ప్రతి వర్గం నుండి సహకారం అందించాలని కోరారు. తమ శాఖ ద్వారా చిన్నారులకు అవసరమైన సమయాల్లో రక్తదానం చేస్తామని తెలిపారు. చిన్నారులు క్రమం తప్పకుండా మందులు వేసుకుంటూ వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, సంస్థ బాధ్యులు పి.రవిచంద్ర, పి.పావని, పి.అనిత తదితరులు పాల్గొన్నారు.



## మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం లో అక్షయ తృతీయ పండగ సందర్భంగా ఆఫర్లను పోస్టర్ లాంచ్



కొండాపూర్(**నేటి శుభోదయ**): కొండాపూర్ మలబార్ గోల్డ్ - డైమండ్స్ షో రూమ్ లో అలాగే మలబార్ గోల్డ్ షోరూం స్థాపించి 2015 ఏప్రిల్ బాధ్యతాయుతమైన అభరణాలు వ్యాపార సంస్థగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ - డైమండ్స్, అక్షయ తృతీయ పర్వదిన పండగ సందర్భంగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న బంగారుఆభరణాల కు ఆఫర్లుకు ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ ఈ ఆఫర్లు ఏప్రిల్ 26- నుండి మే 04-2025 వరకు మీకుఅందుబాటులోఉంటాయి అని తెలియజేసిన మల్బార్ గ్రూప్ చైర్మన్ ఏం. పి అహ్మద్ కొండాపూర్ మలబాలబార్ గోల్డ్ షోరూం మేనేజర్ అజిత్ తెలియజేశారు అలాగే ఈ ఆఫర్లు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజే చేస్తున్నాము అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొడ్యూసర్ విజయశాంతి దీప్తి ప్రీతి స్వాతి శాంతి ఫర్హా మలబార్ గోల్డ్ డైమండ్స్ షోరూం స్టాప్ తదితరులు పాల్గొన్నారు



## సాగునీటి, మురుగునీటి కాలువల్లో పూడికలు తీయించాలి

### రాష్ట్ర వెర్ హౌస్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు



మచిలీపట్నం ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): సాగునీటి కాలువలు మురుగునీటి కాలువలో పూడికతీతను, పేరుకుపోయిన వ్యర్థాలను సకాలంలో తొలగించి ఖరీఫ్ నాటికి రైతులకు ఇబ్బంది లేకుండా నీళ్లు అందే విధంగాచుడాలని రాష్ట్ర స్టేట్ వెర్ హౌస్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు కోరారు. మచిలీపట్నం జిల్లాపరిషత్ సమావేశపు మందిరంలో జరిగిన డి. డి. ఆర్. సి. సమావేశంలో మాట్లాడారు. పూడికతీత, పేరుకు పోయిన వ్యర్థాలను తొలగించేందుకు ప్రణాళికలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న గోదాముల్లో సరుకు నింపేలా చర్యలు తీసుకోవాలని అధికారుల రావి కోరారు. బుడమేరు ఆధునికరంలో కాలువ గట్లను పటిష్ట పరచకుండా మట్టిని బయటకు తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

## ప్రభుత్వానికి సమ్మె నోటీసులు ఇచ్చిన ఆయుష్మాన్ హెల్త్ అధికారులు

### తమ డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించాలని వినతి.



విజయవాడ ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కమ్యూనిటీ హెల్త్ అధికారులు గా గ్రామీణ, పట్టణ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య శాఖలో ఉద్యోగ విధులు నిర్వర్తిస్తూ, చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళబుచుతున్నామన్నారు. ప్రభుత్వాలు మారిన తమ జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతంలో ఆరోగ్యశాఖ లో కమ్యూనిటీ హెల్త్ అధికారులు గా విధులు నిర్వహిస్తున్నామని, కొన్ని సంవత్సరాలుగా వీరు అతి తక్కువ జీతానికి పనిచేస్తూ ఆర్థిక సమస్యలతో ఇబ్బందిగా ఉంటుందని తెలియజేశారు. ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ నిబంధన ప్రకారం తమకు ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరుతున్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, ఈపీఎఫ్ లను పునరుద్ధరించాలని కమిటీ హెల్త్ అధికారులు కోరుతున్నారు.

## కె.ఎస్.ఎన్ డిగ్రీ విద్యార్థులపై ఎలుకలు దాడి ఘటన మీద చర్యలు తీసుకోవాలి

### అనంతపురం కెఎస్ఎన్ డిగ్రీ కాలేజ్ హాస్టల్లో దారుణం

### ఎలుకలు కరవడంతో పదిమంది విద్యార్థులకు గాయాలు

### కూటమి ప్రభుత్వం విద్యార్థుల మీద కపట ప్రేమ

### కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

### కళాశాల హాస్టల్ చుట్టూ అపరిశు భ్ర వాతావరణమే కారణం



అనంతపురం ఏప్రిల్ 26 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ) స్థానిక ఆర్టీవో కార్యాలయం పక్కన ఉన్నటువంటి కె.ఎస్.న్ ప్రభుత్వ బాలికల కళాశాలలో గల వసతిగృహంలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలపై ఎలుకలు వచ్చి కరచిన ఘటనపైన వైయస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవితో పాటు కళాశాలలోకి వెళ్లి విద్యార్థులతో యాజమాన్యంతో మాట్లాడారు. ఘటన గురించి విచారించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యార్థుల మీద కపట ప్రేమ చూపిస్తుందని కనీస స్పందన లేకుండా విద్యార్థుల మీద కక్ష సాధిస్తుందని ప్రభుత్వ విద్య మీద నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని గతంలో కూడా ఇదే కళాశాలలో ఆహార నాణ్యత సరిగా లేదని విద్యార్థినీలు,విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన మాట మరవకముందే మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నిద్రపోతున్న సమయంలో పదిమందికి ఎలుకలు కరవడం ఏంటి అని పారిశుద్యం కూడా సరిగా చూసుకోలేని పరిస్థితులలో కూటమి ప్రభుత్వం ఉన్నదని కనీస స్పందన కూడా లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కలెక్టర్ ఉండడం దేనికి సంకేతమని కళాశాల వసతిగృహం సంఘటన మీద ఒక కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థులకి మరొక్కసారి పాములు, ఎలుకల దాడి లేకుండా భారోసా ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను సర్వనాశనం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు, చదువుతున్న విద్యార్థినిలకు, చిన్న పిల్లలకి రాష్ట్రంలో రక్షణ కరువైందని విద్యాశాఖ మంత్రిగా ఉన్నటువంటి నారా లోకేష్ సంస్కరణలు తెస్తానంటుంటే గత ప్రభుత్వం చేసిన విద్యాభివృద్ధితో పోటీ పడుతుందనుకున్నాము గాని ప్రభుత్వ విద్యను పేదలకు దూరం చేసే కుట్ర చేస్తున్నారు అని



ఇప్పుడు అర్థమవుతుందని కొన్ని రోజుల్లో డిగ్రీ పరీక్షలు మొదలవుతున్న తరుణంలో ఈ విధంగా విద్యార్థులను ఎలుకలు కొరకడం ఏంటని వారు పరీక్షలు ఎలా రాయాలని వసతిదీవెన లేక విద్యార్థులు వారి తల్లితండ్రులు ఆర్థిక భారం మోస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గత ప్రభుత్వంలో విద్యార్థులకి శానిటరీ పాడ్స్,మధ్యాహ్న భోజనం నుంచి వారి యొక్క ఆరోగ్య విషయం వరకు ఖచ్చితమైన పర్యవేక్షణ ఉంటూ విద్య దీవెన మరియు వసతిదీవెన లాంటి పథకాలతో విద్యార్థులకు అండగా నిలిచిన సందర్భం ఉండేదని మరి ఈ ప్రభుత్వంలో ఆలా లేదు అని విద్యా ఉన్నవాడికి అందె ద్రాక్షలా మార్చే సంకల్పం మంత్రి నారా లోకేష్ కి ఉన్నదని ఆరోపించారు ఇలాంటి ఘటనలు జరుగుతున్న కళాశాల వారి బాధ్యతారహితమైన నిర్లక్ష్యం ఉందని వారి మీద కమీషనర్ లేదా ఆర్ జె డి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థి



విభాగం,మహిళావిభాగం నగర అధ్యక్షులు కైలాస్, చంద్రలేఖ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని ముఖ్యంగా విద్యార్థినిల మాన ప్రాణాలకి రక్షణ లేకుండా పోయింది అని అనంతపురం విద్యార్థులపై ఎలుకల దాడి జరిగింది అంటే కూటమి ప్రభుత్వం విద్యార్థుల మీద నిర్లక్ష్య వైఖరి అర్థం అవుతుందని నారా లోకేష్ విద్య వ్యవస్థ మీద పూర్తిగా పట్టు తప్పారని వ్యాఖ్యానించారు కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి నాయకులు వెంకట్, రాహుల్ రెడ్డి, నవాజ్, బాలు, రాంభూపాల్ రెడ్డి, సూర్య,గంగ శివుడు,రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## సమాజాన్ని విస్మరించి పాలన చేస్తుండ్లు

### జేఎన్‌టీయూపై మంథని ఎమ్మెల్యే ఆలోచన చేయాలే

### అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### పిల్లలు భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచించాలి

### మానీఫెస్టోను నమ్మే ప్రజలు అవకాశం ఇచ్చిండ్లు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని/పెద్దపల్లి, ఏప్రిల్-26 (నేటి శుభోదయ దినపత్రిక): అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సమాజాన్ని విస్మరించి ప్రజాపాలన పేరుతో మోసం చేస్తూనే ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గత వారం రోజులుగా రామగిరి మండలం సెంటనరీకాలనీలోని మంథని జేఎన్టీయూ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమ హక్కుల కోసం చేస్తున్న దీక్షకు ఆయన మద్దతు తెలుపుతూ శనివారం దీక్షశిభిరాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్‌టీయూ కళాశాలలో అనేక ఏండ్లుగా పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల న్యాయబద్దమైన కోరికలు నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జేఎన్‌టీయూలో పని చేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నత విద్యను అభ్యసించి నిబంధనల ప్రకారమే పరీక్షలు రాసి వచ్చారే కానీ అనామకంగా రాలేదన్నారు. వివిధ కళాశాలలో 1100 మంది ఉన్నారని వారిని నిబంధనల పేరుతో ఇబ్బందులు పెట్టకూడదన్నారు. వివిధ కళాశాలల్లో సుమారు మూడువేలకు పైగా ఉన్న ఖాళీలను నిబంధనల ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మానీఫెస్టోను నమ్మి ఉద్యోగులు, ప్రజలు అవకాశం ఇచ్చారనే విషయాన్ని




గుర్తించాలన్నారు. అయితే ఇప్పటి వరకు మానీఫెస్టోలో ఒక్కటి కూడా అమలుచేయలేదని, కనీసం ఉన్నతంగా చదువుకున్న వారి భవిష్యత్ గురించైనా ఆలోచన చేయాలన్నారు. ఈనాడు తమ హక్కుల కోసం అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చేస్తుంటే కళాశాలలో విద్యార్థులు ఖాళీగా ఉంటున్నారని, వారి భవిష్యత్ గురించి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి పక్కనే ఉంటున్న మంథని ఎమ్మెల్యే ఒక విద్యావంతుడిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ల సమస్యలపై స్పందించాలని అన్నారు. మానీఫెస్టో కమిటి చైర్మన్‌గా మంథని ఎమ్మెల్యేను నమ్మారని, అయితే మానీఫెస్టో ప్రజల ఆకాంక్ష, నమ్మకం నెరవేర్చేలా లేదన్నారు. ప్రజలను విస్మరించి మోసం చేసే మానీఫెస్టోగా గుర్తింపు పొందే అవకాశం ఉందని, అలా జరుగకుండా ప్రభుత్వం, పాలకులు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన హితవు పలికారు. జేఎన్‌టీయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ల దీక్షకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సమస్యలు తీరే వరకు మద్దతుగా నిలుస్తామని ఆయన స్పష్టం చేశారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చదువుల తల్లికి చేయూత





రాథోడ్ (నేటి శుభోదయ) బోనకల్ , ఏప్రిల్ 26 :- మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు గౌతమి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470 కి గానూ 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన విషయం తెలుసుకున్న బోనకల్లు మండలం రాపల్లి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, అతని సోదరుడు హర్షిక ఆగ్రోస్ ఏజెన్సీ ప్రోప్రైటర్ తోట నాగకృష్ణ లు గౌతమిని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోనకల్ మాజీ జడ్పిటిసి బానోతు కొండ ఇచ్చిన పిలుపుమేరకు గౌతమి కి ఆర్థిక సహాయంగా 10 వేల రూపాయలను అందించినట్లు తెలిపారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి తల్లిదండ్రులు మరణించిన పట్టు విడవకుండా చదివి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంక్ సాధించడం అంటే ఆషామాషీ విషయం కాదన్నారు. కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని గౌతమి నిరూపించిందన్నారు. ప్రస్తుత యువత గౌతమిని ఆదర్శంగా తీసుకొని ఉన్నద శిఖరాలకు ఎదగాలని వారు సూచించారు. రాబోయే రోజుల్లో కూడా గౌతమీకి సహాయ సహకారాలు అందిస్తామని వారు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గౌతమిని సన్మానించిన వారిలో సాయి, తరుణ్ , ఉన్నారు.

## జె.సి.ఫ్యామిలీ అభిమానుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభోత్సవం



యాడికి ఏప్రిల్ 26 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రమైన యాడికి లోని గాంధీ విగ్రహం వద్ద జె.సి. ఫ్యామిలీ అభిమానుల ఆధ్వర్యం లో చల్లని త్రాగునీరు (ఫిల్టర్ వాటర్) ప్రయాణికుల సౌకర్యార్థం, పాదచారుల కోసం చల్లని ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డబ్ల్యూఎస్ డీ.ఈ. రాంగోపాల్ రెడ్డి , క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో తె.దే.పా. టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తీరం పురం నీలకంఠ, లియో క్లబ్ విశ్వనాథ్, సుభహాన్, మధురాజ్, బద్దల రాముడు, రామచంద్ర, నరసింహ చౌదరి, గుండా నారాయణస్వామి, బద్దల రాముడు, కూన వెంకటస్వామి ,సెల్ పాయింట్ చాంద్ బాషా, కరెంట్ రహమతుల్లా, కూన వెంకటస్వామి, వంకం నాగరాజు, ఫైబర్ చందు, ఫిరోజ్ భాషా, లియో బాబు,లియో కుమారస్వామి, లియో యువరాజ్, లియో నరేష్, వాల్మీకి రవి, వాల్మీకి పాండు, నీలకంఠారెడ్డి, హాజీ పిరా,సఫారే కుమార్, పల్లా శివ, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జె.సి. అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...






## హైదరాబాద్‌లో లజీజ్ అఫేర్ తొలి ఔట్ లెట్ ప్రారంభం



హైదరాబాద్, ఏప్రిల్ 26, 2025(నేటి శుభోదయ): నార్త్ ఇండియన్ ఫుడ్ కి ప్రసిద్ధి చెందిన లజీజ్ అఫేర్ ఇప్పుడు హైదరాబాద్ లో ఎంట్రీ ఇచ్చింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఈ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఓపెనింగ్ సెర్మెనీలో ఇన్నాల్లో హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ యశ్ త్రివేదీ, లజీజ్ అఫేర్ ........ తదితరులు పాల్గొన్నారు. 1999లో ప్రియాంక్ సుఖిజా ఈ బ్రాండ్ ను ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఫుడ్ లవర్స్ ను లజీజ్ అఫేర్ ఆకట్టుకుంటోంది. ట్రెడిషనల్ కర్రీస్, తందూరీ కబాబ్, లేటెస్ట్ వంటకాలతో కూడిన ప్రత్యేకమైన మెను ఇందులో స్పెషాలిటీగా చెప్పొచ్చు. ఇవన్నీ హైదరాబాదీల మనసు దోచేస్తాయి. వారికి నార్త్ ఇండియన్ అనుభూతిని అందిస్తాయి. మటన్ షికంపురి, పత్తర్ కా ఘోష్, షాదీ కా లాల్ చికెన్, దాల్ లజీజ్ వంటి ప్రత్యేక వంటకాలు నోరూరిస్తాయి. ఇన్నాల్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ యశ్ త్రివేదీ మాట్లాడుతూ లజీజ్ అఫేర్ ను హైదరాబాద్ కు తీసుకురావడం సంతోషకరమని చెప్పారు. ఇది నగరవాసులకు అద్భుతమైన డైనింగ్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని తెలిపారు. సంప్రదాయం, ఆధునికతల మేళవింపును భోజన ప్రియులకు పరిచయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కాగా, లజీజ్ అఫేర్ లో ఏప్రిల్ 26 నుంచి లంచ్, డిన్నర్ చేయొచ్చు. రుచికరమైన భోజనాన్ని ఆస్వాదిస్తూ.. ఒక మధురానుభూతిని ఇందులో పొందవచ్చు.

## మాల్ రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి...

### కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి రమేష్ ఆదేశాల మేరకు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు..



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 26 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పేదల పెన్నిధి మన ఎమ్మెల్యే శ్రీ మల్రెడ్డి రంగారెడ్డి (రంగన్న) మంత్రిపదవి ఇవ్వాలని ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ గారి ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మండల్ స్థాయి నాయకులు బొడ విజయ్, బొడ ధర్మతేజ గార్లు కలిసి రాష్ట్రం లోని వివిధ ఆలయాలు (యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి,కొర్రవెల్లి మల్లన్న స్వామి,కొండ పోచమ్మ తల్లి, నాగులావల్లి వనదేవతలు సమ్మక్క సారక్క అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం సెక్రటరీ బొడ విజయ్ మాట్లాడుతూ మల్రెడ్డి రంగారెడ్డి గారు కొన్ని దశాబ్దాలుగా ఎన్ని పోరాటాలు ఎదురైనా కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ ఈ రోజు ప్రస్తుత హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా నుండి అత్యధిక మెజారిటీతో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే మాల్ మల్రెడ్డి రంగారెడ్డి గారు రంగారెడ్డి జిల్లా మరియు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి లో ముందుకు వెళ్ళాలి అంటే మల్రెడ్డి రంగారెడ్డి కి మంత్రిపదవి రావడం అత్యంత అవసరం దయచేసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలోచన చేసి మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ గా డిమాండ్ చేస్తున్నాము ఒక వేళ ఇవ్వక పోతే రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజల ఆశలు నిరాశకు గురిచేసినట్లే అని అభిప్రాయం తెలియజేయడం జరిగింది అదే విధంగా జమ్ము కాశ్మీర్, పహల్గాం లో భారత పర్యాటకుల పైన జరిగిన ఉగ్రవాదులు చేసిన కాల్పుల వలన మరణించిన 26 మంది అమరులకు నివాళులు అర్పించి వారి కుటుంబాలకు దేవుని దీవెనలు ఉండాలని వాళ్ళ కుటుంబాలకు మానసిక ధృఢత్వం కలిగి ఉండాలని కోరడమైనది ఈ దాడికి పూర్తి బాధ్యత సెంట్రల్ బిజెపి గవర్నమెంట్ వహించాలి అని పూర్తి స్థాయిలో సెంట్రల్ ఇంటలిజెన్స్ వ్యవస్థ పూర్తి విఫలం అయ్యింది అని గత మూడు సంవత్సరాలనుండి ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ లేదని మరియు ప్రతి ఎన్నికల ముందు మాత్రమే ఇలాంటి ఉగ్రవాదుల దాడులు జరగడం అనుమాస్పదంగా ఉన్నాయని విమర్శించడం జరిగింది ఈ దేశం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే ఈ దేశం శాంతి భద్రతలలో ప్రజలు సంతోషంగా జీవిస్తారు అని తెలియజేశారు.

## విద్య హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి

### మండల విద్యాశాఖ అధికారి టి.రవికుమార్



(నేటి శుభోదయ): 26 ఏప్రిల్ పల్నాడు జిల్లా కారంపూడి : విద్య హక్కు చట్టం 2009 పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాఖ అధికారి టి. రవికుమార్ సూచించారు. విద్య హక్కు చట్టం సెక్షన్ 12(1) సి పై అవగాహన కల్పించారు. కారంపూడి పట్టణంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో ఐదు సంవత్సరముల వయసు నిండిన పిల్లలకు ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలని వారు తెలియజేశారు. దరఖాస్తు తేదీలు ఏప్రిల్ 28 నుండి మే 15వ తేదీ వరకు ఆన్లైన్లో లేదా మీసేవ కేంద్రాలలో లేదా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు. మొదటి లాటరీ ఫలితాలు 24 మే మరియు రెండవ లాటరీ ఫలితాలు జూన్ ఆరవ తేదీన నిర్ధారించబడును. ఈ సెక్షన్ ను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాల పిల్లలకు బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ప్రవేశానికి ఈ సెక్షన్ ఉపయోగపడుతుందన్నారు. అర్హులైన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చే నెల 15వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసుకోవాలన్నారు ఈ సెక్షన్ ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో లక్ష ఇరవై వేలు, పట్టణ ప్రాంతంలో 1,44000లోపు ఆదాయం ఉన్నవారు అర్హులని చెప్పారు. చిరునామా ధ్రువీకరణకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితరు గుర్తింపు కార్డులు జత చేయాల్సి ఉంటుంది. పూర్తి వివరాల కొరకు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించవలసిన తెలియజేసి ఉన్నారు.

## సర్జరీ విజయవంతం చేసిన వైద్య బృందానికి అభినందనలు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,ఏప్రిల్ -26 (నేటి శుభోదయ దినపత్రిక): క్లిష్టమైన సర్జరీని విజయవంతంగా జిల్లా ఆసుపత్రిలో నిర్వహించినందుకు గాను వైద్య బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందిస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన ఒక మహిళకు ఆరు నెలల క్రితం సీజరియన్ జరిగిందని, అప్పటి నుండి ఆమె అప్పెండిక్స్ తో బాధ పడుతుందని, నిన్న ప్రైవేట్ ఆసుపత్రిలో ఫిజిషియన్ ను సంప్రదించగా ఇది అప్పెండిక్స్ అని చెప్పడము జరిగింది. ఈ క్రిటికల్ కండిషన్ లో ఆ మహిళ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ 25న రావడం జరిగిందని, వెంటనే



మహిళను చూసి అడ్మిట్ చేసుకొని , ఏప్రిల్ 26న డా. సాయి ప్రసాద్, జనరల్ సర్జన్, డా. అమరసింహ రెడ్డి లాప్రోస్కోప్ సర్జన్ డా. కె.శ్రీధర్,సూపరింటెండెంట్, డా. స్వాతి, డా. భవాని కలిసి ఆ మహిళకు లాప్రోస్కోప్ సర్జరీ విజయవంతంగా చేశారని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను విజయవంతగా నిర్వహించిన డాక్టర్ల బృందాన్ని, ఆసుపత్రి సిబ్బందిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రకాల స్పెషలిస్ట్ సేవలు, శస్త్ర చికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని, అవసరమైన ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# తండ్రి కొడుకుల హాయాంలో ఒక్క బ్రిడ్జి కట్టలే

### పీవీ బ్రిడ్జికి రిపేరు చేయించలేని దుస్థితి ఎమ్మెల్యేది
### 16నెలలైనా ఓడేడ్ వంతెనకు తట్టెడు మట్టి తీయలే
### అవసరం లేని చోట రూ.300కోట్లతో బ్రిడ్జి మంజూరు
### ఐదేండ్లలో మంథని అభివృద్ధి ప్రణాళిక చెప్పని మంత్రి
### అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి రిపేర్లు పూర్తి చేయాలి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని/పెద్దపల్లి,ఏప్రిల్-26 (నేటి శుభోదయ దినపత్రిక): 40ఏండ్లు నియోజకవర్గాన్ని పరిపాలన చేసిన తండ్రి కొడుకుల హాయాంలో ఒక్క బ్రిడ్జి నిర్మాణం చేయలేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని మండలం అడవిసోమన్‌పల్లి




సమీపంలోని మానేరు బ్రిడ్జి మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. ఆనాడు స్వర్గీయ పీవీ నర్సింహరావు మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అడవిసోమన్‌పల్లి మానేరుపై వంతెన నిర్మించారని అన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన తండ్రి కొడుకులు ఒక్క వంతెనను తీసుకురాలేదన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో తాను ఎమ్మెల్యేగా రెండు బ్రిడ్జిలుమంజూరు చేయించామని, ఒక్కటి ఖమ్మంపల్లి వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాగా మరొకటి ఓడేడ్ వద్ద నిర్మాణంలో ఉందన్నారు. తాను అనేక మార్లు తండ్రి కొడుకుల పాలనలో ఒక్క బ్రిడ్జి కట్టలేదంటే పేరుకోసం తన సామాజికవర్గానికి చెందిన వ్యక్తి రియల్ ఎస్టేట్ కోసం రూ.300కోట్లతో అవసరం లేనిచోట బ్రిడ్జిని తీసుకువచ్చారని అన్నారు. ఆ రూ.300కోట్ల నిధులతో మంథని మండలం ఆరెంద మానేరు లేకపోతే అడవిసోమన్‌పల్లి వద్ద మరో బ్రిడ్జి నిర్మిస్తే అద్భుతంగా ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి 16నెలలు గడుస్తున్న సోమన్‌పల్లి బ్రిడ్జి దయనీయ స్థితిలో ఉండటం విడ్డూరమని, కనీసం మరమ్మత్తులు చేయించలేని దుస్థితిలో మంత్రి ఉన్నాడని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజల అవసరాలు తీర్చకుండా ఇంత పెద్ద పదవిలో ఉండి ఏ ప్రయోజనమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రాన్ని సింగపూర్, జర్మనీ తరహాలో అభివృద్ధి చేస్తామని, ఏఐ ద్వారా అనేక మార్పులు వస్తాయని ముఖ్యమంత్రి, మంత్రి ప్రగల్భాలు చెబుతున్నారని, మార్పు, అభివృద్ధి ఏమో కానీ ఈ బ్రిడ్జి మాత్రం రిపేరుకు నోచుకోవడం లేదన్నారు. గత 25రోజుల క్రితం మరమ్మత్తు పనులు ప్రారంభించి మధ్యలోనే అపివేయడంతో వాహనదారులు, రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, నిత్యం ఎమ్మెల్యే, ఆయన సోదరులు ఈ బ్రిడ్జిపై నుంచే రాకపోకలు సాగిస్తుంటారని, కనీసం ప్రజల ఇబ్బందులను కూడా పట్టించుకోరా అని ఆయన అన్నారు. మంత్రి పదవి వస్తే ఎంతో అబివృద్ధి జరుగుతుందని, అనేక ప్రయోజనాలు ఉంటాయనుకుంటే చీకట్లోకే నెట్టివేస్తున్నారని ఆయన అన్నారు. సోమన్‌పల్లి బ్రిడ్జికి రిపేరు చేయకపోగా ఓడేడు బ్రిడ్జి వద్దకు వెళ్లి పనుల్లో నాణ్యతపై విచారణ చేయిస్తామని, బాధ్యులతపై చర్యలు తీసుకుంటామని మాట్లాడిన మంత్రి 16 నెలలు గడుస్తున్న తట్టెడు మట్టి తీయలేదని ఆయన విమర్శించారు. ఇక్కడ మరమ్మత్తులు పూర్తి చేయకపోగా ఓడేడుబ్రిడ్జి పనులు మొదలు పెట్టకుండా అవసరం లేనిచోట రూ.300కోట్ల నిధులు వృధా చేస్తున్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో మానేరు, గోదావరి, ఆలయాలు, అడవులు, భూములు ఉన్న ఈ నియోజకవర్గ అభివృద్ధిపై ఇప్పటి వరకు ప్రణాళిక చెప్పలేదని, ఐదేండ్లలో అభివృద్ధి గురించి చెప్పకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఎక్కడ ఏం అవసరం ఉంటుందనే విషయంపై మంత్రికి అవగాహణ లేదని అర్థం అవుతోందని, కేవలం ప్రజలను గొర్రెల్లా ఓటు బ్యాంకుగా చూస్తున్నారని, నోట్ల కట్టలతో ఓట్లు వేయించుకోవచ్చనే ఆలోచన ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా మంథని ఎమ్మెల్యే అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి మరమ్మత్తు పనులను పూర్తిచేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్ లాల్, రచ్చపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్,రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం అందచేత

### కృష్ణాజిల్లా కలెక్టర్. డి. కే. బాలాజీ



మచిలీపట్నం ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ ): చేపల వేట నిషేధం కాలంలో మత్స్యకారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు శ్రీకాకుళం జిల్లాలోని ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెం గ్రామంలో మత్స్యకారుల సేవలో పథకాన్ని ప్రారంభించి గంగపుత్రులకు ఒక్కొక్కరికి 20వేల రూపాయలు చొప్పున మెగా బ్యాంకు చెక్కును అందజేశారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో నగరంలోని కలెక్టరేట్ విసీ హాల్లో జిల్లా కలెక్టర్, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి 13,077 మంది మత్స్యకారులకు సంబంధించి 26,15,40,000 రూపాయల మెగా బ్యాంకు చెక్కును పంపిణీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి మత్స్య సంపద సంరక్షణకు సముద్ర తీరంగల ప్రాంతాల్లో ప్రతి సంవత్సరము ఏప్రిల్ 15 నుండి జూన్ 14వ తేదీ వరకు చేపల వేట నిషేధం విధించబడిందన్నారు జిల్లాలో మచిలీపట్నం, కోడూరు,నాగాయలంక, కృత్తివెన్ను మండలాలు తీర ప్రాంత మండలాలుగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అర్హత గల మత్స్యకారుల గణన చేపట్టడం జరిగిందని, 2,263 బోట్లు ఉన్నాయని 13,331 మంది మత్స్యకారుల పేర్లను అప్లోడ్ చేయగా అందులో 13,077 మందిని ఈ సంవత్సరానికి వేట నిషేధ భృతికి అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. వారికి ఒక్కొక్కరికి 20 వేల రూపాయల చొప్పున వారి బ్యాంకు ఖాతాలోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. ఆ ప్రకారం జిల్లాలో 26 కోట్ల 15 లక్షల 40 వేల రూపాయలను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్య సంపద యోజన పథకాన్ని మరో సంవత్సరం పొడిగించిందని ఆ పథకాన్ని మత్స్యకారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్నమెంటల్ ఫిషింగ్ అధ్యయనం కోసం తమిళనాడుకు కొందరు మత్స్య శాఖ అధికారులను, మత్స్యకారులను పంపామని వారి నుండి నివేదిక అందాక మత్స్యకారులందరూ వారి బంగారు భవిష్యత్తు కోసం ఆ దిశగా ముందుకు రావాలన్నారు. అంతేకాకుండా మత్స్యకారులు దళారుల బారిన పడకుండా ఉండేందుకు ఎఫ్ పి ఓ లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తోందన్నారు. గతంలో తమ ప్రభుత్వం చేపల వేట నిషేధ కాలంలో 4 వేల రూపాయలు మత్స్యకారులకు అందజేసిందన్నారు. ప్రతి ఏటా 2 నెలల పాటు ఉండే చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాల జీవనం కోసం ఇచ్చే భృతిని రెట్టింపు చేస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటిచ్చారని, ఆ మాటను నిలబెట్టుకుంటూ ఒక్కో కుటుంబానికి 20వేలకు పెంచిన నిషేధకాల భృతిని ముఖ్యమంత్రి నేడు శ్రీకాకుళం జిల్లాలో పంపిణీ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 258.356 కోట్ల రూపాయలను నిషేధకాల భృతి కింద ముందుగానే ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. దీంతో మొత్తం 1,29,178 మంది మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. మత్స్యకారులకు సంబంధించిన ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సులు నిర్వహించి మత్స్యకారులు సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలని కోరారు. సైకం ఆంజనేయులు గిలకలదిండి మచిలీపట్నం మాట్లాడుతూ ఈరోజు తమకు పండుగ దినమన్నారు. చేపల వేట తమ జీవన ఆధారమని వేట నిషేధ కాలంలో ఇబ్బంది పడకుండా పదివేల గతంలో ఇస్తున్న నిషేధభృతి 10 వేల రూపాయలను నూతన ప్రభుత్వం 20వేల రూపాయలకు పెంచి అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అందులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులుకొల్లు రవీంద్ర కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. వాడపల్లి రమేష్ గిలకలదిండి , మచిలీపట్నం మాట్లాడుతూ 2014లో అప్పటి ప్రభుత్వం మత్స్యకారుల కష్టాలను గుర్తించి 50 సంవత్సరాలు నిండిన వారికి 2000 రూపాయలు పింఛను మంజూరు చేసిందని మరల ఆ ప్రభుత్వమే పింఛను 4వేల రూపాయలకు పెంచిందన్నారు. మత్స్యకారులు కోస్తా తీరంలో పడుతున్న ఇబ్బందులను గుర్తించి అప్పట్లో బియ్యం మాత్రమే ఇచ్చేవారని, తర్వాత 4000 రూపాయలు ఆర్థిక సహాయం ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 20 వేల రూపాయలకు పెంచి వేట నిషేధ భృతిని ఇవ్వడం ఎంతో ఆనందదాయకమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉపముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రి కొలు రవీంద్రకు మత్స్యకారులు అందరి తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు ఐ నాగరాజు డిడి సిహెచ్ ప్రసాదు ఏడి రమేష్ ఎఫ్డిఓ లు ప్రతిభ, సత్యనారాయణ ,మాజీ జెడ్పిటిసి లంకే నారాయణ ప్రసాదు పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం కూల్చివేయడం తలతోక లేని అలోచన

### తినే కుడులో మట్టి పోస్తున్నారు
### చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కుల్చాదన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం
### చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని వెంటనే పున: ప్రారంభించాలి.
### టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా,



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 26 (నేటి శుభోదయ): తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా జిల్లా కమిటీ అధ్వర్యంలో ఈరోజు ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్టకింద ఉన్న చాప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, మంచాల మండల అధ్యక్షులు చింతకింది జంగయ్య, గార్లతో కలిసి చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలన చేసారు అనంతరం టిఎంకెఎంకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం పెద్ద చెరువు కట్ట క్రింద ఉన్న చేప పిల్లలను ఉత్పత్తి చేసే 9 ట్యాంకులను ఎట్లా కుల్చేస్తారని ప్రశ్నించారు మత్స్యకార సంఘాలతో చర్చించకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా ఎలా కుల్చివేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాలో మెయిన్ పేట్,మేడ్చల్, రాజేంద్రనగర్,ఇబ్రహీంపట్నంలో 4 ఉత్పత్తి కేంద్రాలు ఉండేవని ఇప్పుడు జిల్లాలో విభజించిన తర్వాత ఇబ్రహీంపట్నం ఒక్కటి మాత్రమే ఉన్నదని ఇక్కడ నుండి ఇబ్రహీంపట్నం మహేశ్వరం నియోజకవర్గాలకు చేప పిల్లలు ఇచ్చేదని 85 మత్స్యకార సోసైటిలు ఉన్నాయని వాటికి సీడ్ ఇవ్వాల్సిన భాద్యత ఉందన్నారు. చెట్లను మొత్తం కూల్చి వేయడం జరిగిందని చేపలు పెంచడానికి అనువైన వాతావరణం పెద్ద పెద్ద యాప చెట్లు ఉంటే వాటిని కొట్టించరని వాఫోయరు ఒకపక్క మ సంఘం చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు పెంచి ప్రభుత్వమే చేపల ఉత్పత్తి చేసి ఇవ్వాలని కొత్త ఉత్పత్తి కేంద్రాలను నిర్మించి మత్స్యకారుల అభివృద్ధికి తోడ్పడాలని మేము కోరుతుంటే ఉన్న ట్యాంకులన్నీ కూల్చేసి కొంతమంది కాంట్రాక్టర్లు కమిషన్ల ఏజెంట్లు బ్రోకర్లు బ్రతకడానికి ప్రజలకు అందుబాటులో లేని స్థలంలో చేపల మార్కెట్ కట్టడం సరైంది కాదని విమర్శించారు. అదే విధంగా పక్కనే ఉన్న కోహెడ లో 47 కోట్లతో భారత దేశంలోని ఎక్కడ లేని విదంగా కొత్త టెక్నాలజీ లతో 10 ఎకరాల విస్తీర్ణంలో కడుతుంటే మళ్ళీ ఇక్కడ సీడ్ పామ్ కుల్చేయడం ఎందుకన్నారు. ఇది మత్స్య శాఖ అధికారుల అవగాహన లేమి తనమని ఈ చర్యలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాంటి అధికారుల వల్ల జిల్లాలో ఉన్న మత్స్య సొసైటీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. యధావిధిగా చెప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్న వెంటనే ఎర్పాటు చేయాలని చేపల మార్కెట్ ఇబ్రహీంపట్నంలో జన సాంద్రత ఉండే చోట నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే రాబోయే రోజుల్లో మత్స్యకారులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్ మాట్లాడుతూ ఉత్పత్తి కేంద్ర కుల్చుడం మంచిది కాదని ఇక్కడ ఉన్న భూమి సర్వే చెయించి అద్దురాళ్లు ఎర్పాటు చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చనమోని శంకర్, మంచాల మండల అధ్యక్షులు చింతకింది జంగయ్య,విరేష్,బి. యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ మండలం మదమంచిపాడు శ్రీ వీరాంజనేయ స్వామి తిరుణాల సందర్భంగా జరిగిన



(నేటి శుభోదయ): 26 ఏప్రిల్ ల్ పల్నాడు జిల్లా : ఒంగోలు జాతి ఎడ్ల పందాలు శుక్రవారంతో ముగిశాయి చివరి రోజు జరిగిన పోటీలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఈ పందాల్లో గెలుపొందిన విజేతలకు మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీజీవి ఆంజనేయులు , మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావ గారు మరియు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ బహుమతులు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు మంత్రి రవి , కుమార్, జీవి, ఆంజనేయులు , జూలకంటి బ్రహ్మానంద రెడ్డి , మక్కెన మల్లికార్జున్, మరియు ముఖ్య నాయకులు కొంజేటి నాగశ్రీను రాయల్ ని శాలువాతో ఘనంగా సత్కరించి షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## తలారి రవి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ఫిరంగి భాస్కర్



చేవేళ్ల నియోజకవర్గం ఏప్రిల్ 26 **(నేటి శుభోదయ):** మొయినాబాద్ మండలం పరిధిలో గల మోత్కుపల్లి గ్రామ నివాసి తలారి రవి సతీమణి తలారి సంతోష ఈరోజు మరణించడం జరిగింది.. ఈ విషయం తెలుసుకున్న ఫిరంగి భాస్కర్ సంతోష భౌతిక దేహానికి నివాళులర్పిస్తూ.. శోకసంద్రంలో నిండి ఉన్న కుటుంబానికి మానవత్వంతో సానుభూతి ప్రకటించి అనంతరం 5500 రూపాయలు ఆర్థిక సాయం చేయడం చేశారు మానవత్వంతో ఆర్థిక సాయం చేసిన ఫిరంగి భాస్కర్ ను గ్రామస్తులు అభ్యర్థిస్తున్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## హెూటల్స్, లాడ్జిల లో తనిఖీలు నిర్వహించిన ఎస్ ఐ కిషోర్ బాబు

### హెూటల్స్,లాడ్జి యజమానులకు తగు జాగ్రత్తలు, హెచ్చరికలు సూచించిన ఎస్సై కిషోర్ బాబు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ పామూరు): పామూరు పట్టణంలోని పలు హెూటల్స్, లాడ్జిలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూటల్స్, లాడ్జిలకు వచ్చే వారి వివరాలు, ఫోన్ నెంబర్, ఆధార్ నంబర్ నమోదు చేయాలని స్థానిక హెూటల్ యజమానులకు ఆయన సూచించారు. ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు, గంజాయి స్మగ్లర్లు రకరకాల పేర్లు ఉదహరిస్తూ లాడ్జిలలో ఉంటున్నట్లు తనకు సమాచారం వచ్చిందని అన్నారు. అటువంటి వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా అనుమానం వస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. దొంగలు కూడా రకరకాల వాహనాలను వినియోగిస్తూ సంచరిస్తున్నారని అన్నారు. పట్టణ శివారులను టార్గెట్ చేసుకొని మహిళలు, వృద్ధులు లక్ష్యంగా దోపిడీలకు పాల్పడుతున్నారని తెలిపారు. పట్టణంలోని అన్ని వీధులలో సిసి కెమెరాలు, ముఖ్యంగా గృహ యజమానులు గృహానికి నాలుగు వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానం అనేది ప్రతి ఒక్కరు గుర్తించాలని కోరారు. 24ని7 మా పోలీసులు అందుబాటులో ఉంటారని అన్నారు.

## రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం

### రైతులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష(చేరాలరవీందర్, మంథని ఆర్సీ ఇంచార్జ్)




మంథని /పెద్దపల్లి, ఏప్రిల్ -26 (నేటిశుభోదయ దినపత్రిక): రాగల 3 రోజులలో అధిక ఉష్ణోగ్రతల నమోదుకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి



జిల్లాలో రాగల మూడు రోజుల వరకు (ఏప్రిల్ 27 నుంచి ఏప్రిల్ 30) వాతావరణ విశ్లేషణ వాతావరణ శాఖ అందించిందని, ఏప్రిల్ 27న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని, ఉష్ణోగ్రతలు 36 నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్య అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ఏప్రిల్ 28 నుంచి ఏప్రిల్ 30 వరకు పెద్దపల్లి జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుండి మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని, వాతావరణ శాఖ అంచనా ప్రకారం 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ అవకాశాలు ఉన్నాయని, అదే సమయంలో వడ గాల్పులు వీచే అవకాశం , రాత్రిపూట వేడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని , ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పంచాయతీలలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలి

### కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్



గుడివాడ ఏప్రిల్ 26 ( అజయ్ నారగాని నేటి శుభోదయ): గ్రామపంచాయతీలలో త్రాగునీరు సమస్యలు లేకుండా చూడాలని, చెరువులు నింపే బాధ్యత సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు, నీటి సంఘం నాయకులు తీసుకోవాలని కైకలూరు శాసన సభ్యుడు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచించారు. శనివారం కైకలూరు ఎండివో కార్యాలయంలో ఎం. పి. పి. అడవి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. రెండున్నర కోట్లతో పుల్లవ కాలువ వంతెనపై గోపవరం గ్రామంలో నూతన వంతెన నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి గాని అధికార యంత్రాంగ దృష్టికి గాని తీసుకువస్తే తక్షణం పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం ఇటీవల వైస్ ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన మంగినేని రామకృష్ణని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠలరావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, జడ్పిటిసి సభ్యులు, పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి

### దద్దాల నారాయణ యాదవ్ (కనిగిరి వైసీపీ ఇంచార్జ్)



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): పొగాకు గిట్టుబాటు ధర లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పంట పండించిన రైతుల పరిస్థితి చాలా దారుణంగా ఉందని తక్షణమే అధికారులు స్పందించి పొగాకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని కనిగిరి వైయస్ఆర్ సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం కనిగిరి లోని పొగాకు వేలం కేంద్రాన్ని వైసీపీ నాయకులతో కలిసి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి రైతులతో మరియు కొనుగోలుదారులతో మాట్లాడారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పొగాకు రైతులను నిర్లక్ష్యం చేస్తుందని దద్దాల నారాయణ విమర్శించారు..గతంలో జగనన్న వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం (2019- 2024) లో రైతులకు కనీవినీ ఎరుగని రీతిలో లాభాలు



పొందారని గుర్తు చేశారు.. గత మా వైసీపీ ప్రభుత్వం హయాంలో కేజీ పొగాకు ధర గరిష్టంగా కేజీ రూ. 360,కనీష్టంగా కేజీ రూ. 230 పలకగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో గరిష్ట ధర రూ. 280 మరియు కనిష్ట ధర రూ. 220 మించడం లేదని రైతులకు గిట్టుబాటు ధర కలిపించే విషయంలో ప్రభుత్వం చేతులెత్తశారన్నారు..లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి వ్యయ ప్రయాసలు పడి పొగాకు పండిస్తే, కనీసం పెట్టుబడి సోమ్ము కూడా చేతికొచ్చేలా లేదని వేలం కేంద్రం వద్ద రైతులు ఇంచార్జి దద్దాలతో వాపోయారు..వేలానికి తెచ్చిన బేళ్లకు గిట్టుబాటు ధర ఇవ్వకపోతుండటంతో కొందరు ఇళ్లకు తరిలిస్తున్నామని,మరి కొందరు కోల్డ్ స్టోరేజ్ లో భద్ర పరుస్తున్నామని, పదే పదే బేళ్లను వేలానికి తీసుకురావడం ఇబ్బందిగా ఉంటుందని తమ బాధను వివరించారు.. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ కష్టపడి పండించిన పంటకు కనీసం గిట్టుబాటు ధర కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వమని,అన్నదాత అయిన రైతుల పట్ల కనీస బాధ్యత లేని ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వమని, రైతులకు ఏడాదికి ముందస్తు గా పెట్టుబడి సాయం కింద రూ.20,000 ఇస్తామని హామీ ఇచ్చి ఇంతవరకూ ఇవ్వలేని చేతకాని ప్రభుత్వం అని ధ్వజమెత్తారు.కష్టపడి అందరికీ అన్నం పెట్టే రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా పొట్టకొట్టి కంపెని సంస్థలకు ఆదాయం పెంచుతున్నారని అన్నారు..వైసీపీ అధినేత మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి సూచనల మేరకు పొగాకు రైతులకు మద్దతు ధర లభించేంత వరకు వారికి అండగా పోరాటాన్ని ఉధృతం చేసి రైతుల పక్షాన నిలబడతామని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమంలో అబ్దుల్ గఫార్, మడతల కస్తూరి రెడ్డి,చింతగుంట్ల సాల్మన్ రాజ్,గాయం బలరామిరెడ్డి,ఆవుల భాస్కర్ రెడ్డి,కటికల వెంకటరత్నం,గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,తమ్మినేని సుజాత రెడ్డి,అయిమోల్ల నాగమణి,షేక్ నాయబ్ రసూల్,పోలక సిద్ధారెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,ఆవుల కృష్ణారెడ్డి,కస్తాల బాలాజీ, తూము కృష్ణారెడ్డి,పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, యర్రబల్లి దేవరాజు,గజ్జల వెంకటరెడ్డి,గోపవరపు బొర్రారెడ్డి,గూడూరి అనిల్ బాబు,ఆవుల తిరుపతి రెడ్డి, షేక్ రహీం, నాగేంద్రరెడ్డి,మూలే రాజశేఖర్ రెడ్డి,ఓబులేసు, బత్తుల మాలి,ప్రసాద్ రెడ్డి, రమేష్ రెడ్డి,పరిమి వెంకట్రావు చౌదరి,హనుమారెడ్డి, షంషూర్ భాష,తమ్మినేని ఉమా శంకర్ రెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,చింతగుంట్ల కిషోర్ బాబు,శ్యామల సాంబిరెడ్డి, రైతు చంద్రశేఖర్ రెడ్డి,దాసరి మాల్యాద్రి,నాగూర్ వలి,గోనా దానయ్య, పలుకూరి భాస్కర్,మిట్టా రమేష్ రెడ్డి,తమ్మినేని శివరామిరెడ్డి, కేసరి నారాయణ రెడ్డి,గంజి రవీంద్ర రెడ్డి,ఎస్ వెంకటేశ్వర చౌదరి,షకీలా, భారతి, కంటూ కేశవ,ఈర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టం ద్వార

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం.

### .జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** భూములకు ఆధార్ మాదిరి భూదార్ నంబర్ కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి (ఆర్.ఓ.ఆర్-2025) చట్టాన్ని తీసుకొచ్చిందని, భూ వివాదాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. ఆర్మూర్ నియోజక వర్గం లోని నందిపేట, మాక్లూర్, ఆర్మూర్ మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించరు. గతంలో అమలైన ధరణి పోర్టల్ లో భూ సమస్యలు పరిష్కరించుకోవడం కష్టమైందని, భూభారతి చట్టం ద్వారా పొరపాట్లు సవరించుకోవడానికి అవకాశం కల్పించారని తెలిపారు. మే, జూన్ నెలల్లో గ్రామాలలో రెవెన్యూ సదస్సులు



నిర్వహించి, రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు చెప్పారు. ఈ చట్టం ప్రకారం దరఖాస్తులు చేసుకున్న రైతుల ఫిర్యాదులను 60 రోజుల్లో పరిష్కరిస్తారు. సంతృప్తి లేకపోతే రెవెన్యూ స్థాయిలో అప్పీల్ చేసుకునే అవకాశం, చివరికి కలెక్టర్ వద్ద మరోసారి అప్పీల్ చేసే అవకాశం కూడా ఉంది. అలాగే చిన్న, పేద రైతులకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని చెప్పారు. భూదార్ నెంబర్ కేటాయింపుతో భూమిపై పూర్తి హక్కులు కల్పించి భవిష్యత్తులో భూ ఆక్రమణలు, వివాదాలు తక్కువయ్యేలా చట్టం రూపొందించారని వివరించారు. రిజిస్ట్రేషన్ సమయంలో హద్దులతో కూడిన మ్యాప్ ఉంటుందని తెలిపారు. ప్రతీ ఏడాది డిసెంబర్ 31న భూ రికార్డులు నవీకరిస్తారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సుమారు 9 లక్షల సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు కూడా ఇది అవకాశమని పేర్కొన్నారు. హైకోర్టు స్టే తొలగిన తరువాత వీటికి ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తామని చెప్పారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ, 17 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి చట్టం రూపొందించారని, తహసీల్దార్ల స్థాయిలోనే చాలా భూ సమస్యలు పరిష్కరించేలా అధికార వికేంద్రీకరణ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు స్రవంతి, రాజా గౌడ్, తహసీల్దార్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పిఠాపురం నియోజకవర్గంలోని మల్లం గ్రామంలోని దళితులందరినీ గ్రామ బహిష్కరించిన వారిపై ప్రభుత్వం వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలి

### ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం

### తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్

### రాష్ట్ర కార్యదర్శి అప్పరాజు



చేవేళ్ల నియోజకవర్గం ఏప్రిల్ 26 **(నేటి శుభోదయ):** పిఠాపురం నియోజకవర్గం కూటమి ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి అయినటువంటి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్నటువంటి నియోజకవర్గంలో దళితులు గ్రామ బహిష్కరణ చేసిన ఇంతవరకు ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్ అక్కడ ఉన్న డి.ఎస్.పి కానీ వీళ్ళందరూ ఆ నియోజకవర్గానికి వెళ్లి అక్కడ ఉన్న దళితులను పరామర్శించకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రభుత్వం వారు వెంటనే స్పందించి అక్కడ ఉన్న దళితులను ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి వెంటనే వాళ్లను పరామర్శించి ఎవరైతే వీళ్లను గ్రామ బహిష్కరణ చేసినారు వారిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వారిపై వెంటనే చర్య తీసుకోవాలి మరియు జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ వారు వెంటనే ఈ యొక్క పిఠాపురం నియోజకవర్గంలో మల్లాపూర్ గ్రామం విచ్చేసి దళితులను గ్రామ బహిష్కరణ చేయించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితులకు న్యాయం చేయవలసిందిగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి దాసరి ప్రభు రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షుడు సాతిరి వినయ్ కుమార్ కుమార్ డిమాండ్ చేస్తున్న



## పామూరులో వాహనాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై కిషోర్ బాబు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర ) (కనిగిరి /పామూరు): ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఐపీఎస్. ఆదేశాల మేరకు కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనల మేరకు పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్ సూచనలతో ఎస్.ఐ. టీ కిషోర్ బాబు తన సిబ్బందితో శనివారం పట్టణంలోని పలు సెంటర్లలో గంజాయి, దొంగల కదలికలపై పూర్తిగా దృష్టి సారించి ప్రతి వాహనాన్ని, వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సబ్ ఇన్స్పెక్టర్ టి. కిషోర్ బాబు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు, అనుమానిత వాహనాలు పట్టణంలో ఎక్కడైనా సంచరిస్తుంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గట్లా ను అభినందించిన షేక్ నాయబ్ రసూల్ (ఎం 80)



నేటి శుభోదయ ) ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శిగా ఎన్నికైన పామూరు మండల సీనియర్ వైసీపీ నాయకులు గట్లా విజయభాస్కర్ రెడ్డిని అభినందించి శాలువ పూలదండలతో ఘనంగా సన్మానించిన పామూరు పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ (ఎం 80). ఈ సందర్భంగా నాయబ్ రసూల్ మాట్లాడుతూ కష్ట సమయంలో పార్టీకి అండగా నిలిచి, పార్టీ అభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్న గట్లా ను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గుర్తించి రాష్ట్రస్థాయిలో పదవినిచ్చి గౌరవించడం శుభ సూచకం అని అన్నారు

## ఉచిత మజ్జిగ పంపిణీ ని ప్రారంభించిన ఆర్యవైశ్యులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర ) (కనిగిరి /పామూరు/గుడ్లూరు): ఉమ్మడి ప్రకాశం జిల్లా గుడ్లూరు మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నేత్రపురి శ్రీరామ సేవక్ అధ్యక్షతన ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం జరిగింది. గుడ్లూరు వాస్తవ్యులు గొల్ల రమేష్ బాబు భాగ్యలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి గొల్ల రమేష్ బాబు ఆర్థికంగా చేయూతనిచ్చారు. బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు, బస్సులలో,ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులకు మరియు గ్రామస్తులకు చల్లనిమజ్జిగను రమేష్ వారి మిత్రులు కొత్తూరి. శ్రీనివాసులు వారే స్వయంగా అందించారు. ఈ సందర్భంగా నేత్రపురి శ్రీరామ సేవక్ కార్యనిర్వాహకులు మాట్లాడుతూ ముందుగా దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని అన్నారు. దాతల సహకారంతో మేముచేసే ఈమంచి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని, ఇలాంటి మంచి కార్యక్రమాలకు సహకరించే దాతలు అందరిని ఆ సీతారామాంజనేయ స్వామి చల్లగా చూడాలని ప్రార్థిస్తున్నామని తెలియజేశారు. అలాగే ప్రతిరోజు ఉచిత కూలింగ్ మంచినీటి చలివేంద్రాన్ని కూడా బస్టాండ్ సెంటర్లో ప్రారంభించామని ఈ మంచినీటి సౌకర్యం ప్రతిరోజు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేత్రపురి శ్రీరామసేవక్ కార్యనిర్వాహకులు ఇన్నమూరి. ప్రమీల సుధాకర్, ఎయిర్టెల్ చిన్న, గారు,అలాగే ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్తూరి. శ్రీనివాసులు, గొల్ల నాగరాజు, పాదర్తి సుబ్బారావు, ఆర్యవైశ్య యూత్ అచ్యుతమణి, పాజెర్ల బ్రహ్మయ్య, వాయుగండ్ల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు..

# సినిమా చిత్రం

## 'గ్రౌండ్ జీరో' మూవీ.. పబ్లిక్ టాక్ ఇలా..




గ్రౌండ్ జీరో మూవీ.. పబ్లిక్ టాక్ ఇలా.. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఎప్పటికప్పుడు సినిమాలు వస్తూనే ఉంటాయి. బాలీవుడ్ లో ఆ ట్రెండ్ ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఇప్పటికే ఈ ఏడాదిలో ఆ జోనర్ లో పలు సినిమాలు తెరకెక్కగా.. తాజాగా బాలీవుడ్ స్టార్ యాక్టర్ ఇమ్రాన్ హష్మీ నటించిన గ్రౌండ్ జీరో మూవీ థియేటర్లలో విడుదలైంది. బీఎస్ ఎఫ్ అధికారి నరేంద్ర నాథ్ ధర్ దూబే నేతృత్వంలో.. ఉగ్రవాది రాణా తాహిర్ నదీమ్ అకా ఘాజీ బాబా హత్యకు గురైన ఆపరేషన్ ఆధారంగా సినిమాను తేజస్ ప్రభ డియోస్కర్ తెరకెక్కించారు. మరి యాక్షన్ థ్రిల్లర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చిన గ్రౌండ్ జీరో మూవీ సంగతేంటి? కథేంటి? సినిమా పబ్లిక్ టాక్ ఎలా ఉంది? కశ్మీర్ లోయలో బీఎస్ ఎఫ్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న నరేంద్ర నాథ్ ధర్ దూబే (ఇమ్రాన్ హష్మి), స్థానిక కళాశాలలో చదువుతున్న విద్యార్థి హుస్సేన్ (మీర్ మెహ్రూజ్) సహాయంతో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది ఘాజీ బాబాను కనుగొనడంలో ఆధారాన్ని దక్కించుకుంటారు. ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులతో కలిసి ఆపరేషన్ చేపడతారు. కానీ అది ఫెయిల్ అవుతుంది. మరి చివరికి ఏం జరిగిందనేది సినిమా. అయితే నరేంద్ర నాథ్ ధర్ దూబే పాత్రలో ఇమ్రాన్ హష్మీ బాగా నటించారని అంతా కొనియాడుతున్నారు. ముఖ్యంగా భావోద్వేగ సన్నివేశాల్లో మెప్పించారని చెబుతున్నారు. జయ దూబే పాత్రలో సాయి తమంహంకర్ షో అద్భుతంగా యాక్ట్ చేసిందని, మీర్ మెహ్రూజ్ నటన బాగుందని అంటున్నారు. ముఖేష్ తివారీస, రాహుల్ వోహ్రా రోల్స్ అక్కడక్కడ సెట్ అయినట్లు అనిపించలేదని చెబుతున్నారు. క్లైమాక్స్ అద్భుతంగా ఉందని, కమల్జీత్ నేగి సినిమాటోగ్రఫీ బాగుందని కామెంట్లు పెడుతున్నారు. కాశ్మీర్ బ్యాక్ డ్రాప్ తో సినిమా కాగా.. ఆయన తన కెమెరాతో అందమైన ప్రాంతాలు చాలా బాగా బంధించారని అంటున్నారు. సంచిత్ గుప్తా, ప్రియదర్శి శ్రీవాస్తవ రాసిన సంభాషణలు ప్రత్యేకంగా ఉన్నాయని చెబుతున్నారు. ఆకట్టుకున్నాయని అంటున్నారు. మెయిన్ గా సినిమాలో క్లైమాక్స్, ఆలోచనలను రేకెత్తించే సంభాషణలతోపాటు సున్నితమైన అంశాన్ని డీల్ చేయడంలో డైరెక్టర్ చూపించిన సమతుల్య విధానం.. సూపర్ అని సినీ ప్రియులు చెబుతున్నారు. అయితే మూవీ కాస్త స్లోగా ఉందని, డాక్యుమెంటరీ తీసినట్లు అనిపించిందని అంటున్నారు. కానీ దేశభక్తి భావన కల్పించే సినిమాగా గ్రౌండ్ జీరోను కొనియాడుతున్నారు.

## వైష్ణవి చైతన్య న్యూ ట్రెండ్.. స్లిమ్ అండ్ స్టైలిష్!





యూట్యూబ్ వెబ్ సిరీస్‌ల నుంచి సినీ ఇండస్ట్రీ వరకు వైష్ణవి చైతన్య తనదైన గుర్తింపు సంపాదించుకుంది. తొలి దశలో చిన్న పాత్రలతో ప్రయాణం మొదలుపెట్టిన ఈ బ్యూటీ, "బేబి" సినిమా సక్సెస్‌తో యువతలో క్రేజ్ ను సంపాదించుకుంది. చిన్న వయసులోనే మంచి నటనతో పాటు స్టైలిష్ ప్రెజెన్స్ చూపిస్తూ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. ఇటీవల వైష్ణవి తన కొత్త ఫోటోషూట్ ను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసింది. బ్రౌన్ కలర్ ఫిటెడ్ గౌన్ ధరించిన ఆమె లుక్ ఫ్యాన్స్ ను కట్టిపడేసింది. సింపుల్ అయినా కూడా క్లాస్ టచ్ ఉన్న ఈ డ్రెస్‌తో వైష్ణవి అందాన్ని మరింత హైలైట్ చేసింది. పొడవైన జుట్టుతో స్టైలిష్ హేయర్ డిజైన్, మేకప్ లుక్ ఈ ఫోటోలకు స్పెషల్ టచ్ ఇచ్చాయి. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ ఫోటోల్లో వైష్ణవి క్యాజువల్ పోస్టులే కాకుండా తనలో ఉన్న కాన్ఫిడెన్స్ ను కూడా చూపించింది. సాధారణమైన స్టూడియో బ్యాక్‌డ్రాప్ లో షూట్ చేసినా, లైట్ మరియు షేడో ప్లే వలన ఫోటోలకు కొత్త లుక్ వచ్చింది. ఆమె పోజింగ్ స్టైల్ చూసి ఫ్యాన్స్ "నెక్స్ట్ లెవెల్ స్టార్" అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వైష్ణవి కెరీర్ పరంగా కూడా నెక్స్ట్ స్టేజ్ కి వెళ్లే ప్రయత్నాలు చేస్తోంది. కొత్త సినిమాలు, వెబ్ సిరీస్ అవకాశాలు వరుసగా వస్తున్నాయి. ఆమె కెరీర్ లో "బేబి" తర్వాత భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. గ్లామర్ మిక్స్ చేసిన క్యారెక్టర్‌లకు కూడా సిద్ధమవుతూ, ఓల్డ్ స్కూల్ నుండి మోడర్న్ స్టైల్ లోకి మారుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. ఇక ఈ తాజా ఫోటోషూట్ చూస్తే, వైష్ణవి నటన మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనదైన స్టైల్ సెట్ చేసుకుంటోంది అనిపిస్తోంది.

## చార్మింగ్ స్టార్ ప్రేమ కథలో అనుపమ!

శర్వానంద్ ప్రస్తుతం సినిమాల ఎంపికలో చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నట్లు అనిపిస్తోంది. రెగ్యులర్ ఫార్మాట్ కు దూరంగా యాక్షన్, ఫ్యామిలీ, లవ్ జోనర్ల మిక్స్‌తో బలమైన కంటెంట్ ఉన్న ప్రాజెక్టులను ఎంచుకుంటూ ఆడియన్స్‌లో అంచనాలు పెంచుతున్నారు. ఇప్పుడు ఆయన 'చార్మింగ్ స్టార్ 38' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న సినిమాలో నటించనున్నారు. ఈ సినిమాకు ప్రముఖ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. కథను ఓ వినూత్న పీరియడ్ డ్రామాగా తెరకెక్కించేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ ఇచ్చారు. హీరోయిన్‌గా




అనుపమ పరమేశ్వరన్‌ను ఎంపిక చేశారు. ఆమె లుక్‌ను బ్లాక్ అండ్ వైట్ లో సగం మాత్రమే రివీల్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. లుక్ చూస్తుంటే గ్రామీణ వాతావరణంలో సాగే కథే అని సంకేతాలు ఇచ్చారు. అనుపమ పాత్ర సినిమాకు ఓ ప్రధాన బలంగా నిలవనుందన్న అంచనాలు మొదలయ్యాయి. ఇక సినిమాకు సంబంధించి హీరో శర్వానంద్ కొత్త లుక్ కోసం ప్రత్యేకంగా ముంబయికి వెళ్లారు. ఆయన క్యారెక్టర్‌కు ఫిట్ అయ్యేలా కొత్త స్టైలింగ్‌తో రెడీ అవుతున్నట్టు సమాచారం. సినిమా 1960ల తెలంగాణా-మహారాష్ట్ర బోర్డర్ ప్రాంతం నేపథ్యంగా సాగనుంది. సంపత్ నంది ఈ నేపథ్యంలో ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా రూపొందిస్తున్నారని సమాచారం. మాస్ అంశాలతో పాటు భావోద్వేగాలు కలగలిపిన కంటెంట్‌తో సినిమాను తెరకెక్కించేందుకు ఆయన కసరత్తులు మొదలుపెట్టారు. ఈ సినిమాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ బడ్జెట్‌తో



నిర్మిస్తున్నారు. ఇటీవలే ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తయిన నేపథ్యంలో షూటింగ్ కూడా త్వరలో ప్రారంభం కానుంది. సినిమాలో విజువల్స్, నేటివిటీ ప్రధానంగా ఉండేలా ఆర్ట్ డిపార్ట్మెంట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. బీమ్స్ సిసిరోలియో సంగీతం అందించనున్న ఈ సినిమాకు టెక్నికల్ టీమ్ కూడా చాలా పవర్ఫుల్ గా ఉండనుంది. శర్వానంద్, అనుపమ ఇద్దరూ గతంలో 'శతమానం భవతి' వంటి ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్న చిత్రంలో కలిసి పనిచేసారు. ఆ సినిమా కూడా ప్రేక్షకుల్ని అలరించడంతో పాటు, మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. ఇప్పుడు వీరి కాంబినేషన్ మళ్లీ స్క్రీన్‌పై కనిపించనుండటంతో అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. గ్రామీణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ జంట మరోసారి మ్యాజిక్ చేయగలదా అనే చర్చ నడుస్తోంది. ఇక షూటింగ్ మొదలైన తర్వాత మిగతా క్యాస్ట్, సాంకేతిక వివరాలు వెల్లడించనున్నారు.

## ఎనర్జిటిక్ స్టార్ కోసం ఉపేంద్రని దించేస్తున్నారా?

ఎనర్జిటిక్ స్టార్ కోసం ఉపేంద్రని దించేస్తున్నారా? ఇస్మార్ట్ శంకర్ తో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకున్న ఎనర్జిటిక్ హీరో రామ్ ఆ తరువాత నుంచి హిట్టు మాట విని ఏళ్లు గడుస్తున్నాయి. గత నాలుగేళ్లుగా వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొంటూ కెరీర్ పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రామ్ ఈ సారి ఎలాగైనా సక్సెస్‌ని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. ప్రస్తుతం %-%మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి%-% ఫేమ్ మహేష్ బాబు డైరెక్షన్‌లో రామ్ ఓ మూవీ చేస్తున్నాడు. సాగర్ అనే క్యారెక్టర్‌లో రామ్ నటిస్తున్న ఈ మూవీలో రాజశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ వారు నిర్మిస్తున్న ఈ మూవీపై రామ్ భారీ అంచనాలు పెట్టుకున్నాడు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. గత చిత్రాలకు పూర్తి భిన్నమైన మేకోవర్‌తో, భిన్నమైన క్యారెక్టరైజేషన్‌తో రామ్ నటిస్తున్నాడు. వరుస ఫ్లాపులతో బెంబేలెత్తిపోయిన రామ్ ఎలాగైనా ఈ సినిమాతో మళ్లీ ట్రాక్‌లోకి రావాలనుకుంటున్నాడు. ఆ కారణంగానే చాలా జాగ్రత్తగా ఈ మూవీని ప్లాన్ చేసుకున్నట్టుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ మూవీకి %-%ఆంధ్రా కింగ్ తాలూకా %-% అనే టైటిల్‌ని మేకర్స్ అనుకుంటున్నట్టుగా ఇన్ సైడ్‌టాక్. మే 15న రామ్ పుట్టిన రోజు సందర్భంగా ఈ మూవీ టీజర్‌తో పాటు సినిమా టైటిల్‌ని కూడా రివీల్ చేయబోతున్నారట. స్క్రిప్ట్ డిమాండ్ మేరకు ఇందులో ఓ కీలక పాత్ర కోసం సీనియర్ హీరోని అను కుంటు న్నారట. ముందు ఈ క్యారెక్టర్ కోసం మలయాళ స్టార్ మోహన్‌లాల్‌ని అనుకున్నారని, ఆయన కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం జరిగింది. కానీ ఆ తరువాత ఆ స్థానంలో ఇప్పుడు ఉపేంద్రని ఫైనల్ చేయాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారని తాజాగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మధ్య ఉపేంద్ర సోలో హీరోగా కంటే అతిథి పాత్రలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టున్నారు. ఇటీవల వరుణ్‌తేజ్ %-%గతున్న ని - లోని కీలక పాత్రలో కనిపించారు. త్వరలో రజనీ హీరోగా విడుదలకు రెడీ అవు%-%కూలీ%-%లోనూ ఉపేంద్ర ఓ కీలక పాత్రలో నటిం తెలిసించడందే.

దీనితో పాటు శివరాజ్‌కుమార్‌తో కలిసి %-%45 అనే మూవీలోనూ ఊనటించడం తెలిసిందే. ఇప్పుడు రామ్‌తో కలిసి నటించనున్నారని వార్తలు వస్తుండటంతో ఈ మూవీకి ఉపేంద్ర మరింత ప్లస్ అవుతారని రామ్ ఫ్యాన్స్ భావిస్తున్నారట.

సినిమాలో కథ ప్రకారం ఉపేంద్ర కోసం అనుకుంటున్న క్యారెక్టర్ సినిమా హీరో అని తెలిసింది.

మరి సినిమా హీరోకు, సాగర్‌గా నటిస్తున్న రామ్‌కు ఉన్న సంబంధం ఏంటీ? అనేది ఇందులో ఆసక్తికరం. అన్నీ కరెక్ట్‌గా కుదిరి ఈ ప్రాజెక్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఈ ప్రాజెక్ట్ వార్తల్లో నిలవడం ఖాయం.



## కింగ్ తో క్రైమ్ థ్రిల్లర్ సంచలనం!



కింగ్ నాగార్జున సోలో సినిమా విషయంలో సస్పెన్స్ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే చాలా కథలు విన్నారు. కానీ ఏవీ ఒకే అవ్వలేదు. రకరకాల డైరెక్టర్లు స్టోరీలు నేరేట్ చేసారు. వాళ్లలో కొందర్ని హోల్డ్ లో పెట్టారు. కానీ ఇంత వరకూ ఎవ్వర్నీ ఫైనల్ చేయలేదు. మరి ఇప్పుడు ఆ సస్పెన్స్ వీడిందా? కింగ్ సోలో ప్రాజెక్ట్ ఫిక్సైపోయిందా? అంటే తాజాగా అవుననే సమాధానం వస్తోంది. ఎవ్వరూ ఊహించని విధంగా కింగ్ క్రైమ్ థ్రిల్లర్ సంచలనం శైలేష్ కొలనును తెరపైకి తెచ్చినట్లు వార్తలొస్తున్నాయి. కింగ్ నాగార్జునకు స్టోరీలు చెప్పిన వాళ్లలో శైలేష్ కూడా ఉన్నాడని ఈ సందర్భంగా వెలుగులోకి వస్తోంది. కొన్ని నెలల క్రితమే నాగ్ కి స్టోరీ చెప్పారుట. నచ్చడంతో నాగ్ కూడా చేద్దామని మాట ఇచ్చారుట. కానీ అప్పటికీ ఇద్దరు బిజీగా ఉండటంతో? సాధ్యపడలేదని తాజాగా మరోసారి శేలేష్ నాగ్ ని కలిసి పాత స్టోరీకి ఇంకాస్త మెరుగులు దిద్ది వినిపించి లాక్ చేసినట్లు సన్నిహితుల నుంచి తెలిసింది. ఇదీ శైలేష్ మార్క్ క్రైమ్ థ్రిల్లర్ అని అంటున్నారు. బిహార్ లో జరిగిన ఓ హత్య ఘటన ఆధారంగా ఈ కథను అల్లుకున్నట్లు లీకులందుతున్నాయి. ఇందు లో నాగ్ శక్తివంతైన పాత్రలో కనిపించనున్నారుట. శైలైష్ గత హీరోలకు భిన్నంగా నాగ్ రోల్ డిజైన్ చేసినట్లు వినిపిస్తుంది. మరి ఈ ప్రచారంలో నిజమెంతో మేకర్స్ కన్ఫమ్ చేయాలి. ప్రస్తుతం శైలేష్ కొలను %-%హిట్ 3%-% రిలీజ్ పనుల్లో బిజీగా ఉన్నాడు. నాని హీరోగా తెరకెక్కించిన సినిమా మేలో రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో టీమ్ అంతా ప్రచారం పనుల్లో బిజీగా ఉంది. ఈ సినిమా పై భారీ అంచనాలున్నాయి. హిట్ ఫ్రాంచైజీ నుంచి రిలీజ్ అవుతోన్న మూడవ చిత్రమిది. దీనికంటే ముందు విక్టరీ వెంకటేష్ తో మెడికల్ క్రైమ్ థ్రిల్లర్ సైంధవ్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు.

## జాతిరత్నాలు, మ్యాడ్.. ఇప్పుడు జింఖానా!




యూత్‌ను మెప్పించే కామెడీ ఎంటర్టైనర్‌లు ఎప్పుడు వచ్చినా కూడా ఆ బజ్ వేరేలా ఉంటుంది. జాతి రత్నాలు, మ్యాడ్ ఏ స్థాయిలో హిట్టయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక మలయాళంలో ఘన విజయం సాధించిన అలప్పుఝ జింఖానా ఇప్పుడు తెలుగులో జింఖానాగా విడుదలై, ప్రేక్షకులను థియేటర్‌లో ఆకట్టుకుంటోంది. 'ప్రేమలు' ఫేం నస్లేన్ కె. గఫూర్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా మలయాళంలోనే హిట్ టాక్ అందుకోగా, ఇప్పుడు తెలుగులోనూ అదే బజ్ ను రిపీట్ చేస్తోంది. ఇటీవలే రిలీజైన ఈ సినిమా మొదటి రోజే సూపర్ రెస్పాన్స్ అందుకుంది. ముఖ్యంగా యూత్ ఆడియన్స్ ఈ సినిమాను తమతో అనుసంధానించుకున్నారు. కథలోని సింప్లిసిటీ, పాత్రలలోని అమాయకత్వం, మరియు బాక్సింగ్ అకాడమీ నేపథ్యంలో నడిచే సంఘటనలు వారిలో నిజంగా జరిగేవిగా అనిపించడంతో మంచి కనెక్షన్ ఏర్పడింది. దర్శకుడు ఖలీద్ రెహమాన్ కథను ఎక్కువ మలుపులు లేకుండా, స్ట్రైట్ ఫార్వర్డ్ గా చూపించి నవ్విస్తూ, ఏదో మెసేజ్ పాస్ చేసే ప్రయత్నం చేశారు. ఒకరకంగా చూస్తే ఇది ఓ యూత్ గ్యాంగ్ తన అసలైన టాలెంట్‌ను గుర్తించుకుంటూ ఎదిగే జర్నీ. జాతిరత్నాలు, మ్యాడ్ తరహాలో తెలుగు ఆడియన్స్‌ను టార్గెట్ చేసే సినిమాల్లో ఇది మరో హిట్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ఒకే రోజులో ఫస్ట్ షో తర్వాతే మూవీపై బజ్ క్రియేట్ కావడం, సెకండ్ షోకి హౌస్‌ఫుల్ స్టేటస్ రావడం చూస్తుంటే, థియేటర్ వేదికగా ఈ సినిమా హిట్ ట్రాక్‌లోకి ప్రవేశించినట్టే. రెండవ రోజు ఉదయాన్నే బుకింగ్స్ పెరిగిపోయి, పలు కేంద్రాల్లో వేగంగా అడ్వాన్స్ బుకింగ్స్ నిండి పోతున్నాయి. వేసవిలో వినోదాన్ని కోరే ప్రేక్షకులకు ఇది సరైన ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్ ప్యాకేజీగా మారుతోంది. ఈ సినిమాను తెలుగులో అపర్ణ సినిమాస్ అద్భుతంగా డబ్ చేసింది. మలయాళ టోన్‌ను కోల్పోకుండా, తెలుగు నేటివిటీకి తగ్గట్లుగా ట్రాన్స్లేట్ చేయడంలో వారు బాగా కష్టపడ్డారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సిని మాను తెలుగులో విడుదల చేయడం సినిమాపై అంచనాలు పెంచింది. ముఖ్యంగా ట్రైలర్ లో నస్లేన్ బాల కృష్ణ స్టైల్ లో డైలాగ్ చెప్పడం, థియేటర్ లో సం దడి పెంచుతోంది. ఇక లేటెస్ట్ యూత్ జీవితాన్ని సర దాగా చూపిస్తూ, బాక్సింగ్ లాంటి పవర్ఫుల్ స్పోర్ట్‌కు అర్థవంతమైన కాన్వాస్ ఇచ్చిన జింఖానా.. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఓ మినీ సెన్సేషన్ అవుతోంది. లైట్ హార్ట్ కామెడీతో పాటు, సరైన ఎమోషన్ కూడా అందించగలిగే ఈ సినిమా.. ఈ వేసవి బాక్స్ ఆఫీస్‌కి మంచి బూస్ట్ ఇచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499

నేటి శుభోదయ

# స్పోర్ట్స్ న్యూస్

## కేకేఆర్‌తో మ్యాచ్.. పంజాబ్ కింగ్స్ వ్యూహాత్మక నిర్ణయం




ఐపీఎల్-2025 లో మరో రసవత్తర పోరు.. డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్- పంజాబ్ కింగ్స్ మధ్య మ్యాచ్.. శనివారం నాటి ఈ పోరుకు ఈడెన్ గార్డెన్స్ వేదిక. ఈ సీజన్‌లో ఇప్పటికే ముఖాముఖి ఇరుజట్లు తలపడగా.. అతి స్వల్ప లక్ష్యాన్ని (112) కాపాడుకుని పంజాబ్ కేకేఆర్‌పై జయభేరి మోగించింది. తద్వారా కేకేఆర్ మాజీ కెప్టెన్, పంజాబ్ ప్రస్తుత సారథి శ్రేయస్ అయ్యర్ తన పాత జట్టుపై ప్రతీకారం తీర్చుకున్నాడు.

వ్యూహాత్మక నిర్ణయం

ఇక సొంతగడ్డపై కేకేఆర్‌ను ఓడించాలనే పట్టుదలతో మరోసారి అయ్యర్ బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో కేకేఆర్‌తో మ్యాచ్‌కు ముందు వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. దేశీ స్పిన్నర్ తనూశ్ కొటియాన్‌ను నెట్ బౌలర్‌గా రప్పించింది. అతడి బౌలింగ్‌లో పంజాబ్ బ్యాటర్లు శుక్రవారం ప్రాక్టీస్ చేశారు.

అతడే ఎందుకు?

ఈ సందర్భంగా పంజాబ్ స్పిన్ బౌలింగ్ కోచ్ సునిల్ జోషి.. తనూశ్‌కు సలహాలు, సూచనలు ఇవ్వడం కనిపించింది. కాగా ఇప్పటికే పంజాబ్ జట్టులో యుజువేంద్ర చహల్ రూపంలో మేటి స్పిన్నర్ అందుబాటులో ఉండగా.. హర్‌ప్రీత్‌బ్రార్, ప్రవీణ్ దూబే అతడికి సహకారం అందిస్తున్నారు. అయితే, వీరంతా మణికట్టు స్పిన్నర్లే. అందుకే వైవిధ్యం కోసం ఆఫ్ స్పిన్నర్ అయిన తనూశ్ కొటియాన్‌ను పంజాబ్ నాయకత్వ బృందం బరిలోకి దించింది. కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్లు సునిల్ నరైన్, వరుణ్ చక్రవర్తిలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అతడి బౌలింగ్‌లో ప్రాక్టీస్ చేయించింది.

ముంబైకి ప్రాతినిథ్యం

కాగా 26 ఏళ్ల తనూశ్ కొటియాన్ దేశవాళీ క్రికెట్‌లో ముంబైకి ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. తన అద్భుత స్పిన్ నైపుణ్యాలతో దిగ్గజ ఆల్‌రౌండర్ రవిచంద్రన్ అశ్విన్ వారసుడిగానూ నీరాజనాలు అందుకుంటున్నాడు. అయితే, భారత్-ఎ జట్టుకు ఆడుతున్నా.. ఇంత వరకు ఒక్కసారి కూడా జాతీయ జట్టుకు ఎంపిక కాలేదు. ఇక ఇటీవల దేశీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై గెలవడంలో తనూశ్‌ది కీలక పాత్ర. ఈ ఆర్థోడాక్స్ ఆఫ్ స్పిన్నర్ ఇప్పటి వరకు 33 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి 101 వికెట్లు తీశాడు. ఇందులో మూడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన నమోదు చేశాడు.

వేలంలో అమ్ముడుపోలేదు.. నెట్‌బౌలర్‌గా వచ్చాడు

అంతేకాదు రెండు శతకాలు, 13 ఫిఫ్టీల సాయంతో 1525 పరుగులు సాధించాడు. ఇక లిస్ట్-ఎ క్రికెట్‌లో 19 మ్యాచ్‌లు ఆడి 20 వి?కెట్లు తీయడంతో పాటు.. 90 రన్స్ చేశాడు. అదే విధంగా 25 టీ20 మ్యాచ్‌లలో కలిపి 25 వికెట్లు కూల్చాడు. కాగా తనూశ్ కొటియాన్ గతేడాది రాజస్తాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు.

వేలానికి ముందు ఫ్రాంఛైజీ అతడిని వదిలేయగా.. ఐపీఎల్-2025 మెగా ఆక్షన్‌లోకి రూ. 30 లక్షల కనీస ధరతో అందుబాటులోకి వచ్చాడు. కానీ పది ఫ్రాంఛైజీల్లో ఒక్కటీ తనూశ్‌పై ఆసక్తి చూపలేదు. దీంతో అతడు అమ్ముడు పోకుండా మిగిలిపోయాడు. ఇప్పుడు పంజాబ్ జట్టులోకి నెట్ బౌలర్‌గా ఎంట్రీ ఇచ్చాడు.

## 'ఇదొక అద్భుత విజయం.. ప్లే ఆఫ్స్ చేరతాం'




ఐపీఎల్-2025 లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పెద్దగా ఆకట్టుకోవడం లేదు. ఆరంభ మ్యాచ్‌లో గెలుపొందిన కమిన్స్ బృందం.. ఆ తర్వాత మళ్లీ ఒకే ఒక్కటి గెలిచి.. వరుసగా ఆరు మ్యాచ్‌లు ఓడింది. దీంతో ప్లే ఆఫ్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో చెన్నై సూపర్ కింగ్స్ తో తలపడ్డ సన్‌రైజర్స్.. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో జయభేరి మోగించింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో రాణించి పన్నెండేళ్ల తర్వాత చెపాక్ స్టేడియంలో తొలి విజయం నమోదు చేసింది. అంతేకాదు.. ప్లే ఆఫ్స్ ఆశలను కూడా సజీవం చేసుకుంది.

ఇదొక అద్భుత విజయం

ఈ క్రమంలో విజయానంతరం సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ హర్షం వ్యక్తం చేశాడు. "ఈరోజు మాకు అన్నీ కలిసివచ్చాయి. మా వాళ్లు గొప్పగా ఆడారు. ఇదొక అద్భుత విజయం. కష్టపడినందుకు ఫలితం దక్కింది. సీఎస్‌కేలో ప్రతిభావంతులైన టాపార్డర్ బ్యాటర్లు ఉన్నారు. మ్యాచ్‌ను మలుపు తిప్పగల సత్తా వారికి ఉంది. అయితే, మా బౌలర్లు మొమెంటమ్‌ను మార్చేశారు. పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్ చేసి ఇన్నింగ్స్ దిశను మార్చివేశారు.

ప్లే ఆఫ్స్ చేరేందుకు కృషి చేస్తాం

వారి ప్రదర్శన పట్ల నేను సంతృప్తిగా ఉన్నాను. సీఎస్‌కేపై మాకు మంచి రికార్డు లేదు. కానీ ఈరోజు మేము గత పరాభవాలకు చెక్ పెట్టగలిగాం. ఈ సీజన్‌లో మాకు ఇంకా ఐదు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఎంత కష్టమైనా ప్లే ఆఫ్స్ చేరేందుకు కృషి చేస్తాం. ఇంతకంటే గొప్పగా గెలిచేందుకు ప్రయత్నిస్తాం. అయితే, ఏదేమైనా ఈనాటి విజయం మాకు ప్రత్యేకమైనది" అని కమిన్స్ చెప్పుకొచ్చాడు. ఈసారి కూడా ప్లే ఆఫ్స్ చేరతామనే నమ్మకం ఉందని పరోక్షంగా వెల్లడించాడు.

### వ్యూహంలో భాగమే

అదే విధంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో మార్పుల గురించి చెబుతూ.. "వ్యూహం ప్రకారమే హెన్రిచ్ క్లాసెన్‌ను నాలుగో స్థానంలో పంపించాం. మధ్య ఓవర్లలో వారు స్పిన్ మంత్రంతో ముందుకు వస్తారని తెలుసు. అందుకే క్లాసెన్ ముందుగా బ్యాటింగ్‌కు వచ్చాడు. అదే విధంగా నితీశ్ రెడ్డికి ఫినిషర్ పాత్ర ఇచ్చాము" అని కమిన్స్ తెలిపాడు. కాగా ఐపీఎల్-2024లో సన్‌రైజర్స్ రన్నరప్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే, ఈ సీజన్‌లో ఇప్పటికి ఆడిన తొమ్మిది మ్యాచ్‌లలో కేవలం మూడే గెలిచి పాయింట్ల పట్టికలో ప్రస్తుతం ఎనిమిదో స్థానంలో ఉంది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు లేవు.

ఐపీఎల్-2025:
సీఎస్‌కే వర్సెస్ ఎస్ఆర్‌హెచ్
టాస్: ఎస్ఆర్‌హెచ్.. మొదట బౌలింగ్
సీఎస్‌కే స్కోరు: 154 (19.5)
ఎస్ఆర్‌హెచ్ స్కోరు: 155/5 (18.4)
ఫలితం: సీఎస్‌కేపై ఐదు వికెట్ల తేడాతో ఎస్ఆర్‌హెచ్ విజయం
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: హర్షల్ పటేల్ (4/28).

## జోక్ కాదు.. పాక్ క్రికెట్‌తో సంబంధాలన్నీ తెంచుకోండి



పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. పాకిస్తాన్ క్రికెట్‌తో సంబంధాలన్నీ తెంచుకోవాలని భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%)కి సూచించాడు. కాగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మంగళవారం పాశవిక దాడికి తెగబడిన విషయం తెలిసిందే. ప్రశాంతమైన బైసరన్ లోయలో 26 మంది పర్యాటకులను లష్కర్-ఎ-తొయిబా ఉగ్రవాదులు కాల్చి చంపారు. ఈ క్రమంలో భారత్- పాక్ మధ్య మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిలా ఉంటే.. 2008 తర్వాత టీమిండియా ఒక్కసారి కూడా పాకిస్తాన్ పర్యటనకు వెళ్లలేదన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత పాక్ 2013లో భారత పర్యటనకు వచ్చింది. అనంతరం దాయాది దేశాల పరిస్థితుల్లో ఎలాంటి మార్పులు లేకపోవడంతో ఇరుజట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు నిలిచిపోయాయి. అయితే, ఐసీసీ ఈవెంట్లు, ఆసియా కప్ టోర్నీల్లో మాత్రం భారత్- పాక్ ముఖాముఖి తలపడుతున్నాయి. కానీ తాజాగా పహల్గామ్? ఘటన నేపథ్యంలో సంబంధాలు పూర్తిగా తెగిపోయే పరిస్థితి వచ్చింది.

### సంబంధాలు తెంచుకోవాలి

ఈ నేపథ్యంలో బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ.. "అవును.. వందకు వంద శాతం పాకిస్తాన్‌తో అన్ని సంబంధాలు తెంచుకోవాలి. కఠిన చర్యలు చేపట్టాలి. ప్రతి ఏడాది ఇలాంటి ఘటనలు జరగడాన్ని తేలికగా తీసుకోవద్దు. ఇదేమీ జోక్ కాదు. ఉగ్రవాదాన్ని సహించకూడదు. టెర్రరిజంను తుడిచిపెట్టేయాలి" అని పేర్కొన్నాడు. ఇక బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా ఇప్పటికే పాక్‌తో భవిష్యత్తులోనూ ద్వైపాక్షిక సిరీస్‌లు ఉండబోవని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఐసీసీ నిబంధనలకు అనుగుణంగా ప్రస్తుతం దాయాదితో ఆడుతున్నామని.. అయితే, పరిస్థితులన్నింటినీ ఐసీసీ కూడా గమనిస్తోందని తెలిపారు. భారత ప్రభుత్వం చెప్పినట్లే తాము నడుచుకుంటామని స్పష్టం చేశారు.

ముక్తకంఠంతో ఖండించిన క్రీడా లోకం

కాగా పహల్గామ్ ఉగ్రదాడి ఘటనను భారత క్రీడా లోకం ముక్తకంఠంతో ఖండించిన విషయం తెలిసిందే. "బాధిత కుటుంబాలు ఊహించలేని కష్టాలు ఎదుర్కొంటున్నాయి. ఈ కష్టకాలంలో భారత్‌తో పాటు యావత్ ప్రపంచం వారికి అండగా నిలుస్తోంది. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా. న్యాయం జరగాలని ప్రార్థిస్తున్నా" అని టీమిండియా దిగ్గజం సచిన్ టెండూల్కర్ అన్నాడు. ఇక విరాట్ కోహ్లి సైతం.. "ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు శాంతి, బలం చేకూరాలని ప్రార్థిస్తున్నా. బాధిత కుటుంబాలకు సానుభూతి తెలుపుతున్నా. ఇలాంటి క్రూరమైన చర్యకు న్యాయం జరగాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నాడు. మరోవైపు.. "అమాయకులైన పర్యాటకులపై దాడి హేయమైన చర్య. దీనికి రాబోయే కాలంలో మన ధైర్యవంతమైన సైనికులు గట్టి బదులిస్తారు. జమ్మూకశ్మీర్‌లో శాంతికి భంగం కలగించాలనుకునే వారి ప్రణాళికలు ఎప్పటికీ విజయవంతం కావు" అని బాక్సర్ విజేందర్ సింగ్ తన స్పందన తెలియజేశాడు. భారత బ్యాడ్మింటన్ స్టార్ పూసర్ల వెంకట సింధు స్పందిస్తూ.. "పహల్గామ్ ఉగ్ర దాడి బాధితుల కోసం నా హృదయం తపిస్తోంది. ఎలాంటి కారణమైనా.. ఇంత క్రూరత్వాన్ని సమర్థించదు. బాధితుల దుఃఖం మాటల్లో చెప్పలేనిది. కానీ వారు ఒంటరి వారు కాదు. వారి వెంట యావత్ దేశం ఉంది. క్లిష్ట సమయంలో ఒకరికొకరు అండగా నిలుద్దాం. శాంతి పునరుద్ధరణ తప్పక జరుగుతుంది" అని పేర్కొంది.

## పాకిస్తాన్‌కు భారీ షాక్!.. ఈసారి ఆహ్వానం లేదు!



కరాచీ: సుప్రసిద్ధ హాకీ టోర్నమెంట్ 'అజ్లాన్ షా కప్'లో పాకిస్తాన్ జట్టు ఈసారి పోటీపడే అవకాశాన్ని కోల్పోయింది. టోర్నీ నిర్వాహకులకు పాకిస్తాన్ హాకీ సమాఖ్య (పీహెచ్ఎఫ్) బకాయి పడటంతో.. మలేసియా హాకీ సమాఖ్య (ఎమ్‌హెచ్ఎఫ్) ఆహ్వానాన్ని నిలిపివేసింది. రెండేళ్ల క్రితం 2023లో జరిగిన టోర్నీకి సంబంధించిన రూ. 8, 83, 582 (10,349 అమెరికా డాలర్లు) బకాయిల్ని జోహర్ హాకీ సంఘం (జేహెచ్ఏ)కు ఇంకా చెల్లించలేదు. అందుకే ఈసారి పాకిస్తాన్‌కు ఆహ్వానాన్ని పంపడంలేదని నిర్వాహకులు తెలిపారు. జేహెచ్ఏ నిబంధనల ప్రకారం ఆ టోర్నీలో పాల్గొనే జట్ల సభ్యులకు మాత్రం ఆతిథ్య ఏర్పాట్లు చేస్తారు. అంతేగాని వారి వెంట వచ్చే కుటుంబసభ్యులు, హాకీ సమాఖ్య ఉన్నతాధికారులు వస్తే బస, స్థానిక రవాణా, ఇతరాత్ర ఖర్చుల్ని వారే భరించాల్సివుంటుంది. 2023 అక్టోబర్‌లో జరిగిన టోర్నీకి సంబంధించి ఆటగాళ్ల కుటుంబసభ్యులు, హాకీ అధికారులకు అయిన ఖర్చుల్ని చెల్లించలేదు. ఇందుకు సంబంధించి ఇదివరకే మలేసియా హాకీ, జేహెచ్ఏ వర్గాలు పాకిస్తాన్ సమాఖ్యకు లేఖ రాసినప్పటికీ చెల్లింపులు మాత్రం చేయలేదు. కుటుంబసభ్యులు, సమాఖ్య అధికారులు ఆటగాళ్లకు బస కల్పించిన లగ్జరీ హోటల్స్‌లోనే గడిపారు. దీనిపై జోహర్ సంఘం మలేసియా సమాఖ్యకు తెలపడంతో బకాయిలు రాబట్టేందుకు పీహెచ్ఎఫ్‌తో సంప్రదింపులు జరుపుతోంది.

ట్యానిస్: వరల్డ్ టేబుల్ టెన్నిస్ (డబ్ల్యూటీటీ) ట్యానిస్ కంటెండర్ టోర్నమెంట్‌లో భారత రెండో ర్యాంకర్, తెలంగాణ క్రీడాకారిణి ఆకుల శ్రీజ పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో తొలి రౌండ్‌లోనే ఓటమి పాలైన శ్రీజ... మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్‌కే చెందిన సత్యన్ జ్ఞానశేఖరన్‌తో కలిసి క్వార్టర్ ఫైనల్లో పరాజయం పాలైంది. సింగిల్స్ తొలి రౌండ్‌లో ప్రపంచ 35వ ర్యాంకర్ శ్రీజ 6%-11, 9-11, 8-%11తో ప్రపంచ 76వ ర్యాంకర్ క్రిస్టినా కాల్‌బెర్గ్ (స్వీడన్) చేతిలో ఓడిపోయింది.

23 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో శ్రీజ తన సర్వీస్‌లో 12 పాయింట్లు, ప్రత్యర్థి సర్వీస్‌లో 11 పాయింట్లు సాధించింది. భారత నంబర్‌వన్, ప్రపంచ 30వ ర్యాంకర్ మనిక బత్రా కూడా అనూహ్యంగా తొలి రౌండ్‌లోనే వెనుదిరిగింది. భారత్‌కే చెందిన దియా చిటాలె 12%-10, 5-11, 9-11, 11-4, 11-%4తో మనిక బత్రాను బోల్తా కొట్టించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. క్వాలిఫయింగ్ ద్వారా మెయిన్ 'డ్రా'లో అడుగు పెట్టిన దియా 38 నిమిషాల్లో మనికను ఓడించింది.

తన సర్వీస్ 29 పాయింట్లు సాధించిన దియా ప్రత్యర్థి సర్వీస్‌లో 19 పాయింట్లు సొంతం చేసుకుంది. భారత్‌కే చెందిన మరో ప్లేయర్ యశస్విని ఘోర్పడే తొలి రౌండ్‌లో 7%-11, 6-11, 9-%11తో అనె యుసెవా (జపాన్) చేతిలో ఓటమి చవిచూసింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ%-%సుతీర్థ ముఖర్జీ (భారత్) ద్వయం 11%-7, 8-11, 8-11, 10-%12తో జు కిహు%-%యాంగ్ హుజి (చైనా) జంట చేతిలో పరాజయం పాలైంది.

మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో శ్రీజ%-%సత్యన్ జ్ఞానశేఖరన్ ద్వయం 11%-6, 11-9, 11-%9తో దిమిత్రి లెవాజెక్%-% ఇజబెలా (సెర్బియా) జోడీపై గెలిచింది. అనంతరం క్వార్టర్ ఫైనల్లో శ్రీజ%-%సత్యన్ 6%-11, 11-2, 18-16, 2-11, 4-%11తో భారత్‌కే చెందిన మనుష్ షా%-%దియా చిటాలె చేతిలో ఓడిపోయారు.

### హర్మీత్ ముందంజ

పురుషుల సింగిల్స్‌లో భారత ప్లేయర్ హర్మీత్ దేశాయ్ ప్రిక్వార్టర్ ఫైనల్ చేరగా... మానవ్ ఠక్కర్, సత్యన్ తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. హర్మీత్ 11%-6, 11-8, 11-%7తో వు యిఫె (చైనా)పై గెలుపొందాడు. మానవ్ 11%-8, 6-11, 7-11, 8-%11తో మటియాస్ ఫాల్క్ (స్వీడన్) చేతిలో, సత్యన్ 6%-11, 5-11, 11-6, 11-9, 9-%11తో నవీద్ షమ్స్ (ఇరాన్) చేతిలో పరాజయం పాలయ్యారు.

## ఆ నలుగురిని వదిలేస్తేనే సీఎస్‌కే బాగుపడుతుంది: సెహ్వాగ్




ఐపీఎల్-2025 లో చెన్నై సూపర్ కింగ్స్ ఆట తీరుపై టీమిండియా మాజీ క్రికెటర్ వీరేందర్ సెహ్వాగ్ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. ఘన చరిత్ర ఉన్న సీఎస్‌కే .. ఈసారి మాత్రం పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానానికే గురిపెట్టిందని పేర్కొన్నాడు. తద్వారా ఆఖరి స్థానంలో ఉండటంలో ఉండే మజాను ఆస్వాదించాలని ఉవ్విళ్లూరుతోందంటూ సెటైర్లు వేశాడు. కాగా ఐపీఎల్‌లో ఐదుసార్లు చాంపియన్‌గా నిలవడంతో పాటు అత్యధిక సార్లు ఫైనల్ చేరిన జట్టుగా చెన్నైకి రికార్డు ఉంది. అయితే, ధోని సారథ్య బాధ్యతల నుంచి నిష్క్రమించిన తర్వాత పరిస్థితి మారిపోయింది. గత సీజన్‌లో కెప్టెన్‌గా వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ ప్లే ఆఫ్స్ చేర్చలేకపోయాడు. ఇక ఈ సీజన్‌లో ఐదు మ్యాచ్‌ల తర్వాత గాయపడి రుతు జట్టుకు దూరం కాగా.. ధోని మరోసారి పగ్గాలు చేపట్టాడు. కానీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో శుక్రవారం నాటి మ్యాచ్‌లోనూ చెన్నై ఓటమి పాలైంది. ఈ ఎడిషన్‌లో సీఎస్‌కేకు తొమ్మిదింట ఇది ఏడో పరాజయం. దీంతో ప్లే ఆఫ్స్ అవకాశాలు దాదాపుగా ముగిసిపోయాయి.

తొలిసారి అట్టడుగున.. ఆ కిక్కే వేరప్పా!

ఈ నేపథ్యంలో కామెంటేటర్ వీరేందర్ సెహ్వాగ్ స్పందిస్తూ.. "చెన్నై పదో స్థానంతో ముగిస్తుందో లేదో నాకు తెలియదు. కానీ వాళ్లు ఆ పని చేశారంటే ఎంతో బాగుంటుంది. ఎందుకంటే.. పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్నపుడు.. ఆ అనుభూతి ఎలా ఉంటుందో వారు అనుభవించగలుగుతారు. ఎన్నో ఫైనల్స్ ఆడిన తర్వాత ఇలాంటి అనుభవం వారికి అవసరమే" అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. అదే విధంగా.. వచ్చే ఏడాది చెన్నై నలుగురు ప్లేయర్లను వదులుకుంటేనే బాగుంటుందంటూ ఇద్దరు దేశీ, ఇద్దరు విదేశీ క్రికెటర్ల పేర్లు చెప్పాడు.

ఆ నలుగురిని వదిలేస్తేనే సీఎస్‌కే బాగుపడుతుంది

"డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, రవిచంద్రన్ అశ్విన్, విజయ్ శంకర్.. వచ్చే ఏడాది సీఎస్‌కేలో వీరి పేర్లు ఉండకపోవచ్చు. ఒకవేళ నేను గనుక మేనేజ్‌మెంట్ స్థానంలో ఉంటే.. ఆ నలుగురి స్థానాలను కొత్త ముఖాలతో భర్తీ చేస్తాను.

జట్టును నిర్మించడం అంటే ఒక్క సీజన్‌కే పరిమితం కాకూడదు. కనీసం పదేళ్ల పాటు ఆ జట్టు బలంగా ఉండాలి. అప్పుడే పరిస్థితిలో మార్పు వస్తుంది" అని సెహ్వాగ్ క్రిక్‌బజ్ షోలో తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

ఐపీఎల్-2025: చెన్నై వర్సెస్ హైదరాబాద్
వేదిక: చెపాక్ స్టేడియం, చెన్నై
టాస్: హైదరాబాద్.. తొలుత బౌలింగ్
చెన్నై స్కోరు: 154 (19.5)
హైదరాబాద్ స్కోరు: 155/5 (18.4)
ఫలితం: చెన్నైపై ఐదు వికెట్ల తేడాతో గెలిచిన హైదరాబాద్.

## ఈసారి వేలం వేస్ట్.. ధోని కేవలం బ్రాండ్ కోసమే ఆడుతున్నాడు: సురేశ్ రైనా విమర్శలు




చెన్నై సూపర్ కింగ్స్ యాజమాన్యం తీరుపై ఆ జట్టు మాజీ ఆటగాడు సురేశ్ రైనా విమర్శలు గుప్పించాడు. ఐపీఎల్-2025 వేలంలో సీఎస్‌కే వ్యూహాలు సరిగ్గా లేవని విమర్శించాడు. ఈసారి సరైన ఆటగాళ్లను ఎంచుకోవడంలో చెన్నై ఫ్రాంఛైజీ విఫలమైందన్నాడు. కాగా ఈ సీజన్‌లో సీఎస్‌కే దారుణంగా విఫలమవుతున్న విషయం తెలిసిందే.

పదో స్థానంలో అట్టడుగున

తాజాగా శుక్రవారం నాటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ చేతిలో ఓడిపోయిన ధోని సేన.. ఈ సీజన్‌లో ఏడో పరాజయం నమోదు చేసింది. తద్వారా ఇప్పటి వరకు ఆడిన తొమ్మిది మ్యాచ్‌లలో కేవలం రెండే గెలిచి పాయింట్ల పట్టికలో పదో స్థానంలో అట్టడుగున ఉంది. ఈ నేపథ్యంలో సీఎస్‌కే తీరుపై విమర్శలు వస్తుండగా.. స్టార్ స్పోర్ట్స్ షోలో టీమిండియా మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తన అభిప్రాయాలు పంచుకున్నాడు. "సీఎస్‌కే వైఫల్యాలకు మేనేజ్‌మెంట్‌ను తప్పుబట్టాలా? లేదంటే.. మహేంద్ర సింగ్ ధోనిని విమర్శించాలా?" అన్న ప్రశ్న ఎదురైంది.

అంతిమ నిర్ణయం వారిదే

ఇందుకు బదులిస్తూ.. "వేలం సమయంలో వాళ్లు కచ్చితంగా ఎంఎస్‌కు కాల్ చేస్తారు. కానీ నేను మాత్రం ఎప్పుడూ వేలంపాటలో భాగం కాలేదు. ఆ చర్చల్లోకే వెళ్లలేదు. అయితే, ఎంఎస్‌తో మాత్రం కచ్చితంగా చర్చిస్తారు. రిటైన్ చేసుకోవాల్సిన ప్లేయర్ల గురించి మాట్లాడతారు. ఆటగాళ్ల కొనుగోలు సమయంలోనూ ఎవరిని తీసుకుంటే బాగుంటుందని అడుగుతారు. కానీ ఎంఎస్ పూర్తిగా ఇందులో భాగంకాడు. తనకు కావాల్సిన నలుగురు, ఐదుగురు ప్లేయర్ల గురించి మాత్రమే చెప్తాడు. ఆటగాళ్ల కొనుగోలు విషయంలో కోర్ గ్రూప్‌దే అంతిమ నిర్ణయం. కాశీ విశ్వనాథన్ సర్, రూపా మా అడ్మినిస్ట్రేషన్‌లో భాగంగా ఉంటారు. వారు కూడా నిర్ణయాలు తీసుకుంటారు. ఒకవేళ ధోని గనుక పూర్తిగా వేలంలో భాగమై ఉంటే.. ఇలాంటి ఆటగాళ్లను కొనేవాడు అంటారా?!" అని రైనా పేర్కొన్నాడు.

ధోని బ్రాండ్ కోసమే ఆడుతున్నాడు

ఇక సీఎస్‌కే పట్ల ధోని అంకితభావం గురించి ప్రస్తావిస్తూ.. "అన్‌క్యాప్డ్ ప్లేయర్‌గా ఈసారి రంగంలోకి దిగిన ఎంఎస్ ధోనిని చూడండి. 43 ఏళ్ల వయసున్న కెప్టెన్. ఇంకా జట్టు కోసం శాయశక్తులా కష్టపడుతున్నాడు. సీఎస్‌కే బ్రాండ్, అభిమానుల కోసం ఆడుతున్నాడు. ఈ వయసులోనూ కీపర్‌గా రాణిస్తున్నాడు. జట్టును ముందుకు నడిపిస్తున్నాడు. జట్టు భారం మొత్తాన్ని ఒక్కడే తన భుజాలపై మోస్తున్నాడు. మరి మిగతా పది మంది ఆటగాళ్లు ఏం చేస్తున్నారు? రూ. 18 కోట్లు, 17 ?కోట్లు.. 12 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన ఆటగాళ్లు కెప్టెన్‌కు ఎలాంటి సహకారం అందిస్తున్నారు?" అంటూ సురేశ్ రైనా సీఎస్‌కే ఆటగాళ్ల తీరుపై మండిపడ్డాడు. కాగా గతేడాది ధోని స్థానంలో పగ్గాలు చేపట్టిన రుతురాజ్ గైక్వాడ్.. ఈ సీజన్‌లో ఐదుమ్యాచ్‌లు ఆడి గాయపడ్డాడు. ఈ క్రమంలో ధోని మరోసారి సీఎస్‌కే సారథిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు.